RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :241 బుధవారం , డిసెంబర్ 24, 2025, పేజీలు -20 వెల :5/-

# తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

- అన్ని శాఖలకు సంబంధించి పాలసీ
- క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు
- ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట ఉద్యోగుల వివరాలు ఇవ్వండి
- అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు తరలించండి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచనలు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రజాప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయింది. ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం. కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయన్నారు. అందుకే ముఖ్యమైన విభాగాలకు ఒక పాలసీని తీసుకున్నాం. రాష్ట్రానికి ఒక పాలసీ ఉండాలని తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేశామన్నారు. రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్‌గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నాం. స్పష్టమైన విధి విధానాలతో మేము ముందుకు వెళ్తున్నాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్ని శాఖల ఉన్నతాధికారులతో మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఆయా శాఖల్లో -మిగతా2లో





# కాంగ్రెస్‌ది పక్కా మాఫియా పాలన

## చెక్‌డ్యామ్‌లను కూల్చేస్తున్న ఇసుక మాఫియా

## ప్రభుత్వ కనుసన్నల్లోనే ఈ వ్యవహారం

## మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణలో నడుస్తోంది ప్రజా పాలన కాదు.. పక్కా మాఫియా పాలన అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నాడు ఎన్నికల కోసం కాళేశ్వరం ప్రాజెక్టు మీద బాంబులు వేశారని.. నేడు ఇసుక మాఫియా కోసం ఏకంగా చెక్ డ్యామ్‌ల మీద జెలటిన్ స్టిక్స్‌తో బాంబులు వేస్తున్నారని మండిపడ్డారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన వాటర్ మ్యాన్ రాజేంద్ర సింగ్ ఇది మానవ నిర్మిత విధ్వంసం అని మొత్తుకుంటున్నా, ఈ 'చిట్టి నాయుడి' ప్రభుత్వానికి చీమ కుట్టినట్లయినా లేదని అన్నారు. డ్రిల్లింగ్ మెషీన్లతో హోల్స్ చేసి, జెలటిన్ స్టిక్స్ పెట్టి పేల్చారని ఆయన సాక్ష్యాలతో సహా నిరూపించారని అన్నారు.ఇసుకను దోచుకోవడానికి అడ్డుగా ఉన్నాయని, కోట్ల రూపాయల ప్రజా ధనంతో కట్టిన చెక్ డ్యామ్‌లను డైనమైట్లు పెట్టి పేల్చేస్తారా అని -మిగతా2లో

# మాజీ ప్రధాని పివికి సిఎం రేవంత్ నివాళి



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆర్థిక సంస్కరణల దార్శనికుడు మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు అని సిఎం అన్నారు.క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపిన అపూర్వ మేధావి, బహుభాషా పండితుడిగా, పరిపాలనలో ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా -మిగతా2లో

# 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

- యాప్ పనితీరు పట్ల రైతులు సంతృప్తి
- రెండురోజుల్లో యాప్ ద్వారా 60,510 బస్తాలు కొనుగోలు
- త్వరలో అన్ని జిల్లాలలో అమలుకు సన్నాహాలు




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వ్యవసాయశాఖ ద్వారా ప్రవేశపెట్టిన యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా గత రెండ్రోజుల నుండి పరిశీలించడం జరిగిందని, 5 జిల్లాలలో దాదాపు లక్ష మందికి పైగా డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని మంత్రి తుమ్మలనాగేశ్వర రావు తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 897, జనగామ జిల్లాలో 5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695 మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియాను తమ సమీప డీలర్ దగ్గర -2లో

# కెసిఆర్ ధోరణి మార్చుకో



## తోలు వలుస్తామంటే ఎవ్వరూ భయపడరు

## అలాంటి వారికి ప్రజలే బుద్ధి చెబుతారు

## ఘాటుగా స్పందించిన డిప్యూటి సిఎం భట్టి

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాజకీయాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. శాసనసభకు వచ్చే ధైర్యం లేని వారు, బయట ఉండి అడ్డగోలుగా మాట్లాడటం తగదని ఆయన హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వంపై భారత రాష్ట్ర సమితి నేతలు విషం కక్కుతున్నారని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు.ఖమ్మం జిల్లా తల్లాడ మండలం పినపాక గ్రామంలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి ఉపముఖ్యమంత్రి భూమి -మిగతా2లో



# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

## పంచాయితీలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆకాంక్ష



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ తన సత్తా చాటింది. ఈ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు.. మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంచి పాలన అందించి, పంచాయతీలను ఆదర్శవంతమైన గ్రామాలుగా -మిగతా2లో

# పంచాయతీ రాజ్ శాఖలో గందరగోళం



**తెలంగాణ పత్రిక బ్యూరో:** పంచాయతీ రాజ్ శాఖ అధికారుల మితిమీరిన నిర్లక్ష్యం మరోసారి బయటపడింది. ఉప సర్పంచ్ చెక్ పవర్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారులు తొలుత మెమో విడుదల చేయడం సంచలనంగా మారింది. ఈ మెమో వెలువడిన క్షణాల్లోనే గ్రామ పంచాయతీల్లో తీవ్ర గందరగోళం నెలకొంది.అయితే, ఈ నిర్ణయం అధికారుల తప్పిదం వల్ల జరిగిందని పంచాయతీ రాజ్ శాఖ వివరణ ఇచ్చింది. సరైన పరిశీలన లేకుండా మెమో జారీ చేసినట్లు అంగీకరించిన అధికారులు, తప్పును సరిదిద్దుకునేందుకు ఆపసోపాలు పడ్డారు. తాజాగా, మొదట విడుదల చేసిన మెమోను సవరించిన అధికారులు, కొత్త మెమోను జారీ చేశారు. ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు -మిగతా2లో

# బంగ్లాదేశ్‌లో అల్లర్లు.. హిందువుల ఊచకోత

## బంగ్లా హైకమిషన్ ముందు విహెచ్‌పి ఆందోళన




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బంగాలో అల్లర్లు, హిందువులుపై ఊచకోతలకు నిరసనగా విహెచ్‌పి ఆందోళనకు దిగింది. దేశ రాజధాని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద మంగళవారంనాడు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బంగ్లాలో హిందువులపై దాడులను ఖండిస్తూ -మిగతా2లో

# గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

## జాతీయ భద్రత కోసమేనని కుంటిసాకులు

## ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీ నియామకంపై డెన్మార్క్ ఆగ్రహం



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** డెన్మార్క్ అధీనంలోని గ్రీన్‌లాండ్ ను కొనుగోలు చేస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో తాజాగా లూసియానా గవర్నర్ జెఫ్ లాండ్రీని గ్రీన్ ల్యాండ్‌కు ప్రత్యేక దూతగా -2లో

# ఉప్పల్ ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

## వెల్డింగ్ చేస్తుండగా చెలరేగిన మంటలు

## కాలిబూడిదైన కర్మాగారం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉప్పల్‌లో మంగళవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. లిమ్రా ఫర్నిచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌లో అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి.వెల్డింగ్ పనులు జరుగుతున్న సమయంలో ఏర్పడిన స్పార్క్ ఫోమ్‌ను తాకడంతో ఒక్కసారిగా మంటలు వచ్చాయి.వర్క్‌షాప్‌లో ఫర్నిచర్ తయారీకి -మిగతా2లో



# కాంగ్రెస్‌ది పక్కా మాఫియా పాలన

**-మొదటిపేజీ తరువాయి:** ఇది ప్రభుత్వమా లేక గ్యాంగ్ స్టర్ల అడ్డాయా అని నిలదీశారు. భూగర్భ జలాలు పెరగాలని మేం చెక్ డ్యామ్‌లు కడితే.. వాటిని కూల్చివేసి రైతుల పొలాలను ఎడారిగా మారుస్తున్నారని మండిపడ్డారు. మీ ఇసుక కాంట్రాక్టర్ల లాభాల కోసం తెలంగాణ రైతాంగం బలి కావాలా అని ప్రశ్నించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కూలిపోయాయని కట్టుకథలు అల్లిన కాంగ్రెస్ మంత్రులకు రాజేంద్ర సింగ్ రిపోర్ట్ చెంపపెట్టు అని కేటీఆర్ అన్నారు. ఇప్పుడు మీ సమాధానం ఏంటి రేవంత్ రెడ్డి అని ప్రశ్నించారు. అభివృద్ధి చేయడం చేతకాదు కానీ, ఉన్న ఆస్తులను కూల్చడంలో మీరు సిద్ధహస్తులని విమర్శించారు. తెలంగాణ ఆస్తులపై బాంబులు వేస్తున్న మాఫియా వెనుక ఉన్న అసలు దొంగలను బయటపెట్టండని డిమాండ్ చేశారు. రాజేంద్ర సింగ్ డిమాండ్ చేసినట్లు పీపుల్స్ ఎంక్వైరీ కమిషన్ వేయాల్సిందేనని డిమాండ్ చేశారు. లేదంటే ఈ బాంబుల సెగ మీ కుర్చీ దాకా రావడం ఖాయమని హెచ్చరించారు.

# మాజీ ప్రధాని పివికి సిఎం రేవంత్ నివాళి

**-మొదటిపేజీ తరువాయి:** క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని స్థిరత్వం వైపు నడిపిన అపూర్వ మేధావి, బహుభాషా పండితుడిగా, పరిపాలనలో ఆయన తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయన్నారు. తెలంగాణ బిడ్డగా దేశ ప్రధానిగా ఎదిగి, ప్రపంచ పటంలో భారతదేశానికి గౌరవం పెంచిన మహనీయుడని ఆయన సేవలు మరువలేనివని కొనియాడారు.

# పంచాయతీ రాజ్ శాఖలో గందరగోళం

**-మొదటిపేజీ తరువాయి:** సరైన పరిశీలన లేకుండా మెమో జారీ చేసినట్లు అంగీకరించిన అధికారులు, తప్పును సరిదిద్దుకునేందుకు ఆపసోపాలు పడ్డారు. తాజాగా, మొదట విడుదల చేసిన మెమోను సవరించిన అధికారులు, కొత్త మెమోను జారీ చేశారు. ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దు అన్న అంశంలో స్పష్టత ఇస్తూ తాజా ఆదేశాలు వెలువడ్డాయి. ఈ మొత్తం వ్యవహారం పంచాయతీ రాజ్ శాఖ పనితీరుపై తీవ్ర ప్రశ్నలు లేపుతోంది. నిర్లక్ష్య నిర్ణయాలతో గ్రామ పాలనపై ప్రభావం పడే ప్రమాదం ఉందని ప్రజాప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు?

# సర్పంచ్‌లకు సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**-మొదటిపేజీ తరువాయి:** ఈ సందర్భంగా వారికి సీఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. మంచి పాలన అందించి, పంచాయతీలను ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతారని.. మీరంతా ప్రజల మన్ననలు పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతా వేదికగా పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన వారందరికీ సీఎం రేవంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో.. నవంబర్ 11, 14, 17 తేదీల్లో జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచింది. మూడు దశల్లో మొత్తం 6821 స్థానాల్లో గెలుపొందింది. ఇక ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ 3520 స్థానాలను కైవసం చేసుకుంది. బీజేపీ 703 స్థానాల్లో గెలిచింది. ఇతరులు 1654 స్థానాలను గెలుచుకున్నారు.

# గ్రీన్‌ల్యాండ్‌పై కన్నేసిన ట్రంప్

**-మొదటిపేజీ తరువాయి:** అమెరికాకు జాతీయ భద్రత నిమిత్తం గ్రీన్‌లాండ్ కావాలని.. ఖనిజాల కోసం కాదని అన్నారు. ఈ బాధ్యతను నిర్వర్తించడానికే ప్రత్యేక దూతగా జెఫ్ లాండ్రీని నియమించినట్లు తెలిపారు. యూఎస్‌తో పాటు మిత్ర దేశాల ప్రయోజనాల కోసం ఆయన పని చేస్తారన్నారు. గ్రీన్‌లాండ్‌కు జెఫ్ లాండ్రీని రాయబారిగా నియమించడంపై డెన్మార్క్, గ్రీన్‌ల్యాండ్ ఆగ్రహం వ్యక్తం చేశాయి. అమెరికా సహా అన్ని దేశాలతో కలిసి ముందుకు సాగుతామని.. కానీ మా భవితవ్యాన్ని మేమే నిర్ణయించుకుంటామని గ్రీన్‌లాండ్ ప్రధాని ప్రకటించారు. అమెరికాతో సహా ప్రతిఒక్కరూ డెన్మార్క్ రాజ్య ప్రాంతీయ సమగ్రతను గౌరవించాలని డెన్మార్క్ విదేశాంగ మంత్రి పేర్కొన్నారు. డెన్మార్క్‌లో భాగంగా గ్రీన్‌లాండ్ స్వయంప్రతిపత్తి కలిగిన దీవిగా కొనసాగుతోంది. గ్రీన్‌లాండ్‌లో రాగి, లిథియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. బ్యాటరీలు, ఎలక్ట్రిక్ వాహనాల్లో వీటి వినియోగం ఎక్కువగా ఉండటంతో అమెరికా వాటిపై దృష్టిపెట్టింది. 2016లో అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ట్రంప్ గ్రీన్‌లాండ్ కొనుగోలు ప్రతిపాదనను తెరపైకి తెచ్చారు. హ్యారీ ట్రూమాన్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనూ ఆయన ఈ ద్వీపం కొనుగోలుకు ప్రతిపాదించారు. 100 మిలియన్ డాలర్ల విలువైన బంగారాన్ని ఇచ్చేందుకు సిద్ధమైనప్పటికీ దానిని డెన్మార్క్ తిరస్కరించింది. గ్రీన్‌లాండ్ అమ్మకానికి లేదని, భవిష్యత్తులోనూ అమ్మే ప్రసక్తే లేదని ఆ దేశ ప్రధాని మ్యూట్ బౌరప్ ఎగిడే ఇటీవల మరోసారి స్పష్టంచేశారు. అయినప్పటికీ అమెరికా తన తీరు మార్చుకోవట్లేదు. తన ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉంది.

# కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీలో విషాదం

**-సర్పంచ్ కారు కిందపడి బాలిక మృతి**

**-ఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వికారాబాద్ జిల్లాలో కాంగ్రెస్ సర్పంచ్ విజయోత్సవ ర్యాలీలో విషాదం నెలకొంది. పోదూరు మండలం రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లిబాయ్ నిర్వహించిన ర్యాలీలో ఏడేళ్ల చిన్నారిపై నుంచి కారు వెళ్లింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలిక దుర్మరణం చెందింది. వివరాల్లోకి వెళ్తే.. సర్పంచ్‌ల ప్రమాణస్వీకరం సోమవారం నాడు పూర్తి కావడంతో రాకంచర్ల గ్రామంలో కాంగ్రెస్ సర్పంచ్ కమ్లిబాయ్ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పర్మిషన్ లేకున్నా డీజేతో ర్యాలీ ఏర్పాటు చేశారు. ఆ ర్యాలీని చూస్తున్న సమయంలోనే ఏడేళ్ల చిన్నారి కుర్వా సౌజన్యపై నుంచి సర్పంచ్ కారు వెళ్లింది. కారు చక్రాల కింద నలిగి తీవ్ర గాయాలు కావడంతో బాలికను హుటాహుటిన పరిగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కానీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. బాలిక మృతితో గ్రామంలో తీవ్ర ఉద్రిక్త నెలకొంది. ర్యాలీలో సర్పంచ్ కారు కింద పడటంతోనే తన కూతురు మరణించిందని బాలిక తండ్రి, గ్రామస్తులు ఆరోపించారు. కానీ బాలిక కారు కింద పడలేదని సర్పంచ్ భర్త పెంటయ్య వాదించారు. దీంతో ఆస్పత్రి ముందు బాధిత కుటుంబసభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో అక్కడకు వచ్చిన పోలీసులు ఇరువర్గాలను సముదాయించి పంపించేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# తెలంగాణకు స్పష్టమైన విజన్ తెలంగాణ రైజింగ్

**-మొదటిపేజీ తరువాయి:** ఆయా శాఖల్లో పనులు, చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. శాఖల మధ్య సమన్వయంపై కీలక సూచనలు చేశారు. ప్రతీ సెక్రటరీ వారి వారి శాఖల్లో ఉన్న రెగ్యులర్, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులకు సంబంధించి పూర్తి వివరాలు జనవరి 26వ తేదీలోగా సీఎస్‌కు అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల హెచ్‌వోడీలు వెరిఫై చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. పక్రియను జనవరి 26వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉండకూడదని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. జనవరి 26వ తేదీలోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలను వెంటనే ఖాళీ చేసి ప్రభుత్వ భవనాల్లోకి మారాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. '

# 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా యూరియా యాప్

**-మొదటిపేజీ తరువాయి:** జనగామ జిల్లాలో 5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695 మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియాను తమ సమీప డీలర్ దగ్గర 60,510 యూరియా బస్తాలు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా 217 మంది కౌలు రైతులు కూడా 678 యూరియా బస్తాలు ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని, మొదటి రోజు అక్కడక్కడ తలెత్తిన సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రైతులు కూడా ఈ యాప్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, వారికి వారి ఊరిలో ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉందో తెలుస్తుందని, తద్వారా వారు బుక్ చేసుకొని, వారికి నచ్చిన సమయంలో షాప్ వద్దకు వెళ్లి ఒటిపి చూపించి కొనుగోలు చేసారని తెలిపారు. ఈ రెండు రోజుల్లో యాప్ విజయవంతం కావడంతో, ఈ యాప్ ను మరికొన్ని రోజులు పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సిద్ధం కావాల్సిందిగా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు. ఈ రోజు రైతునేస్తం కార్యక్రమంలో కూడా రైతులకు యాప్ పై గల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ రబీ సీజన్ కు గాను రాష్ట్రానికి ఇప్పటికే 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, యూరియా వినియోగం అధికంగా ఉండే జనవరి, ఫిబ్రవరి నెలలకు గాను సరిపడ యూరియాను ముందస్తుగానే తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

# కెసిఆర్ ధోరణి మార్చుకో

**-మొదటిపేజీ తరువాయి:** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి పైసా ప్రజల కోసమే ఖర్చు పెడుతున్నామని, ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయట్లేదని వివరించారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కోసం ఏడా రూ.12,500 కోట్లు విద్యుత్‌శాఖకు ప్రభుత్వం చెల్లిస్తోందని చెప్పారు. తోలు తీస్తామని బీఆర్ఎస్ నేతల మాదిరిగా దిగజారి మాట్లాడలేమన్నారు. అలాంటి వ్యాఖ్యలు చేసిన వారికి ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. రెండేళ్లుగా అసెంబ్లీకి రాని కేసీఆర్.. మీడియా సమావేశంలో ఇష్టారీతిన మాట్లాడుతున్నారని విమర్శించారు. శాసనసభకు రావడానికి కేసీఆర్ భయపడుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన గొప్ప తీర్పు అని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని 85 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ భారీ ఆధిక్యతతో ఉంది. గతంలో ఏ రాజకీయ పార్టీని కూడా ప్రజలు ఇంత పెద్ద ఎత్తున దీవించలేదు. ఇందిరమ్మ రాజ్యం ప్రజల పక్షాన నిలబడటం వల్లే ప్రజలు స్వచ్ఛందంగా మాకు మద్దతు ఇస్తున్నారు అని ఆయన వివరించారు. ముఖ్యంగా 65 శాతం సర్పంచ్ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన 'తోలు వలుస్తాం' అనే వ్యాఖ్యలను భట్టి తీవ్రంగా ఖండించారు. తోలు తీసుకునే ఉద్యోగం నువ్వు ఎప్పుడు తీసుకున్నావు కేసీఆర్? పదిమందిని కూర్చోబెట్టుకొని తోలు వలుస్తానంటే ఇక్కడ ఎవరూ భయపడే వారు లేరు. నువ్వు అడ్డగోలుగా మాట్లాడినా, మేము మాత్రం దిగజారి ప్రవర్తించము. మా అభివృద్ధి చాటల ద్వారానే మీకు సమాధానం చెబుతాం' అని భట్టి వ్యాఖ్యానించారు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభకు వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడాల్సిన బాధ్యతను కేసీఆర్ విస్మరిస్తున్నారని ఆయన విమర్శించారు. సభకు వచ్చే ధైర్యం లేకనే బయట ఉండి ప్రభుత్వంపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. గతంలో జరిగిన ఎన్నికలకు, ఇప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలకు చాలా తేడా ఉందని భట్టి విక్రమార్క అన్నారు. ఎటువంటి ఒత్తిడి లేకుండా, పూర్తి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు నిర్వహించామని, అందుకు ప్రజలు ఓటు ద్వారా కాంగ్రెస్ పార్టీకి అద్భుతమైన మద్దతు ఇచ్చారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మెరుగైన ఫలితాలను ప్రజలు ఇచ్చారని, ఇప్పటికైనా కేసీఆర్ తన ధోరణి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు. అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న ఇందిరమ్మ రాజ్యంలో ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి, విమర్శలకే పరిమితం కావడం ప్రతిపక్షాలకు తగదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు

# బంగ్లాదేశ్‌లో అల్లర్లు..హిందువుల ఊచకోత

**-మొదటిపేజీ తరువాయి:** బంగాలో అల్లర్లు, హిందువలుపై ఊచకోతలకు నిరసనగా విహెచ్‌పి ఆందోళనకు దిగింది. దేశ రాజధాని ఢిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్ వద్ద మంగళవారంనాడు తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. బంగ్లాలో హిందువులపై దాడులను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కార్యకర్తలు పెద్దఎత్తున బంగ్లా హైకమిషన్ కార్యాలయానికి చేరుకున్నారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ఢిల్లీ పోలీసులు హైకమిషన్ కార్యాలయం వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రదర్శకులు బారికేడ్లను నెట్టుకుని లోపలకు దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఢాకాలో జరిగిన ఘటనను నిరసిస్తూ ప్రదర్శకులు పెద్దఎత్తున నినాదాలు చేశారు. వీహెచ్‌పీతో పాటు పలు హిందూ సంస్థలు ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్నాయి. బంగ్లాదేశ్‌లోని మయమన్ సింగ్ జిల్లాలో గత వారం దీపు చంద్ర దాస్ అనే 25 ఏళ్ల హిందూ యువకుడిని దుండగులు గతవారంలో దారుణంగా కొట్టిచంపారు. చెట్టుకు వేలాడదీసి ఉరితీశారు. అనంతరం మృతదేహాన్ని రోడ్డుపై పడేసి నిప్పుపెట్టారు. ఈ ఘటనపై భారత్‌లో తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ప్రపంచ దేశాలు సైతం ఈ ఘటనను తీవ్రంగా ఖండించాయి. దీపు చంద్రదాస్ దారుణ హత్యతో ప్రమేయమున్న 12 మందిని బంగ్లా పోలీసులు అదుపులోనికి తీసుకున్నారు. బంగ్లాదేశ్‌లో గత ఏడాది షేక్ హసీనా ప్రభుత్వం గద్దెదిగడానికి దారితీసిన విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించిన షరీఫ్ ఒస్మాన్ హాదీపై గుర్తుతెలియని వ్యక్తులు ఇటీవల కాల్పులు జరపడం, సింగపూర్‌లో చికిత్స పొందుతూ అతను కన్నుమూయడంతో దేశ వ్యాప్తంగా హింసాకాండ చెలరేగింది. దీనికి కొనసాగింపుగా నేషనల్ సిటిజన్ పార్టీ యువనేత మొతలేబ్ సిక్దార్‌పై సోమవారంనాడు గుర్తుతెలియని సాయుధుడు కాల్పులు జరిపాడు. ఆ కాల్పుల్లో అతని తల ఎడమ వైపు తూటా దూసుకెళ్లింది. ప్రస్తుతం ఆసుపత్రిలో సిక్దార్ చికిత్స పొందుతున్నాడు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 12న బంగ్లాదేశ్‌లో పార్లమెంట్ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి.

# ఉప్పల్ ఫర్నీచర్ షాపులో అగ్నిప్రమాదం

**-మొదటిపేజీ తరువాయి:** వర్క్‌షాప్‌లో ఫర్నిచర్ తయారీకి సంబంధించిన పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో వెలువడిన స్పార్క్ ఫోమ్ కలపను తాకడంతో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఫర్నిచర్ వర్క్‌షాప్‌లో అధికంగా ఉండే ఫోమ్, ప్లైవుడ్, కెమికల్ కోటింగ్ పదార్థాలతో మంటలు మరింత వేగంగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాద తీవ్రతతో పక్కనే ఉన్న అపార్ట్‌మెంట్లలో నివసించే ప్రజలు ప్రాణ భయంతో భయటకు పరుగులు తీశారు. పొగ ఎక్కువగా వ్యాపించడంతో శ్వాస తీసుకోవడంలో స్థానికులకు ఇబ్బందులు ఎదురయ్యాయి. కొందరు పిల్లలు, వృద్ధులు భయంతో అరుస్తూ బయటకు రావడంతో అక్కడ కొంతసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. సమాచారం అందగానే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, హైడ్రా బృందాలు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా శ్రమించారు. మంటలు ఇతర భవనాలకు వ్యాపించకుండా నియంత్రించారు. కొంతసేపటి తర్వాత మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకొచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో లిమ్రా ఫర్నిచర్ అండ్ సోఫా వర్క్‌షాప్‌కు భారీగా నష్టం జరిగింది. అయితే, నష్టం విలువ ఎంత అన్నది అధికారికంగా ఇంకా వెల్లడించలేదు. రిద్ది రోజుల్లోనే షాప్ ఓపెనింగ్ చేయాలనుకున్నామని.. అంతలోనే ఇంత పెద్ద ప్రమాదం జరిగిందని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించే విషయం. వెల్డింగ్ పనులు చేస్తున్న కార్మికులు కూడా సురక్షితంగా బయటపడినట్లు సమాచారం. ఈ ఘటనపై ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో హైదరాబాద్ నగరంలోని ఫర్నిచర్ వర్క్‌షాపులు, చిన్న పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రత్యేకంగా ఫోమ్, కెమికల్స్, వెల్డింగ్ వర్క్ ఉన్న చోట్ల అగ్ని ప్రమాదాల ముప్పు ఎక్కువగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటన భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది.

# ప్రజాకర్షణ గలిగిన నాయకుడిగా ఎదిగిన గడ్డం శేఖర్ యాదవ్

**-నర్కుడ సర్పంచ్‌గా గడ్డం శేఖర్ యాదవ్ ప్రమాణ స్వీకారం.**
**- భారీ మెజారిటీ తో గెలుపొందిన నాయకుడిగా శేఖర్ యాదవ్.**

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక.






శంషాబాద్ మండలంలోని నర్కోడ గ్రామపంచాయతీలో నూతన పాలకవర్గం అంగరంగ వైభవంగా ప్రమాణ స్వీకారం చేసింది. గ్రామ సర్పంచ్‌గా గడ్డం శేఖర్ యాదవ్ అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. శంషాబాద్ మండలంలోనే ప్రజాకర్షణ కలిగిన నాయకుడిగా గడ్డం శేఖర్ యాదవ్ ఏదిగారు.ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. నర్కుడ గ్రామ ఉప సర్పంచ్‌గా నిరటి మహేష్ ప్రమాణ స్వీకారం చేయగా, పంచాయతీ సెక్రటరీగా శ్రీకాంత్ గౌడ్ బాధ్యతలు చేపట్టారు. గ్రామంలోని వార్డు సభ్యులు కూడ ప్రమాణ స్వీకారం చేసి పాలనకు సిద్ధమయ్యారు. మొదటి వార్డు సభ్యురాలిగా పులిమామిడి శాలిని గౌడ్, రెండో వార్డు సభ్యుడిగా కనకమామిడి విష్ణు ముదిరాజ్, మూడో వార్డు సభ్యురాలిగా గూడెపు నీరజ, నాలుగో వార్డు సభ్యురాలిగా లింగం సంధ్యారాణి, ఐదో వార్డు సభ్యురాలిగా లలితా కుమారి, ఆరవ వార్డు సభ్యుడిగా పర్వతం వినోద్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఏడో వార్డు సభ్యురాలిగా అఖిల, 9వార్డు సభ్యురాలిగా తోట జంగమ్మ, పదో వార్డు సభ్యుడిగా చాట రాజు, పదకొండో వార్డు సభ్యుడిగా బూరుగుంట నాగరాజు, పన్నెండో వార్డు సభ్యుడిగా పర్వతం వెంకటయ్య ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువత, రైతులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. సందర్భంగా నర్కుడ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ నర్కోడ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేస్తామని అన్నారు. తనపై నమ్మకం ఉంచి భారీ మెజారిటీతో గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

# బండర్ పల్లి గ్రామ సర్పంచి గా ప్రమాణ స్వీకారం



తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 23. బోధన్ మండలం.

గ్రామ పంచాయతీ ఎన్నికలో గెలుపు పొందిన బండారు పల్లి సర్పంచిగా కాడి సాయిలు గ్రామపంచాయతీ నందు ప్రత్యేక అధికారి టి ఏ సంగీత వేణు ఎం పీ ఓ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి సంతకం పెట్టి సర్పంచిగా బాధ్యతలను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారితో పాటు వార్డ్ మెంబర్స్ లు కమలవ్వ,జ్యోతి,గంగ ప్రసాద్ అర్చన, అబ్బాయ్యా ,భూమయ్య,మాధవ రావ్ సుభాష్ ఉపసర్పంచ్. సుభాష్ ప్రమాణ స్వీకారం నిర్వహించి సంతకాలు పెట్టి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై ఐక్యమత్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సర్పంచి మరియు వార్డ్ మెంబర్స్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రభుత్వంలో గొల్లకురుమల కోసం ఉచిత నట్టల మందుల పంపిణీ

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక



పటాన్చెరు మండలం నందిగామ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వం ఆధ్వర్యంలో గొల్లకురుమల జీవనోపాధికి దోహదపడేలా గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల మందుల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచ్ విక్రమ్ గౌడ్ మొదటి విడత ప్రారంభించారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 22 నుంచి డిసెంబర్ 31 వరకు కొనసాగుతుందని, వెటర్నరీ డాక్టర్లు నేరుగా గొర్రెలు, మేకల దొడ్ల వద్దకు వచ్చి ఉచితంగా నట్టల మందులు వేస్తారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నందిగామ గ్రామ సర్పంచ్ ఎల్లగొని విక్రమ్ గౌడ్ మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రభుత్వం కల్పించిన ఈ సువర్ణ అవకాశాన్ని గొర్రెలుమేకల కాపరులు, గొల్లకురుమలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నట్టల మందుల ద్వారా జీవులను ఆరోగ్యంగా ఉంచుకుని ఆర్థిక నష్టాలను నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోరుమియా, నందిగామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యేపూరి శివానందం, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాంపూర్ గ్రామ సర్పంచ్ గా.ప్రమాణం స్వీకారం చేసిన డోలే సాయికుమార్

తెలంగాణ దిన పత్రిక : డిసెంబర్ 23. బోధన్ మండలం.





బోధన్ మండల పరిధిలోని రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత గ్రామ ఎన్నికల్లో నిర్వహణలో రాంపూర్ గ్రామ స్వతంత్ర అభ్యర్థిగా డోలే సాయికుమార్ పోటీచేసి ప్రత్యఅభ్యర్థు మధ్య ఎన్నికల పోటీలో 400 ఓట్ల పైగా మెజార్టీతో ఘన విజయం సాధించారు. రాంపూర్ గ్రామం సర్పంచ్ గా. డోలే సాయికుమార్. ఉప సర్పంచ్. గా కంటే సాయికుమార్ , గ్రామ వార్డ్ సభ్యులు, అయినటువంటి గంగు లక్ష్మణ్,యానం మీనాక్షి,,డోలే మమత వగ్మరి ఆనంద్, నాగుల అంజలి, తోకల కృష్ణ, చంద్రకళ , కంటే సాయికుమార్ గ్రామ పంచాయతీ నందు మండల ప్రత్యేక అధికారి వెంకట లక్ష్మి సమక్షంలో సంతకాలు చేసి గ్రామ పదవి బాధ్యతలు చేపట్టి ఘనంగా ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్. డోలే సాయికుమార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై పాటు పడతానని గ్రామంలోని సమస్యలను వెంటనే పరిష్క రించేందుకు కృషి చేస్తానని ప్రస్తుతం సర్పంచ్ పాలనలో గ్రామ అభివృద్ధి పథకంలో నడిపించేందుకు ప్రత్యేక శ్రద్ధ వహించి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న వారి వెంట ఉండే ఆ సమస్యల పరిష్కారం చేస్తానని గ్రామంలో ఉన్న ప్రజలకు ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ద్వారా అమలు చేసే సంక్షేమ పథకాలు నిధులు సమగ్ర గ్రామాభివృద్ధికి ఉపయోగించే విధంగా గ్రామ అభివృద్ధియో ప్రధాన లక్ష్యం మనీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నూతన గ్రామ సర్పంచ్ డోలే సాయికుమార్ ఉప సర్పంచ్ గా కంటె సాయికుమార్, పంచాయతీ సెక్రెటరీగ్రామ వార్డు మెంబర్లు. గంగు లక్ష్మణ్, యానం మీనాక్షి ,డోలే మమత, వగ్మరి ఆనంద్, నాగుల అంజలి, తోకల కృష్ణ ,చంద్రకళ, గ్రామప్రజలు,పెద్దలుయువకులు ,తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మన్ పల్లి సర్పంచి పదవికి ప్రమాణ స్వీకారం చేసిన శీలం మహేందర్ రెడ్డి






తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 23. బోధన్ మండలం :

గ్రామ పంచాయతీ ఎన్నికలో విజయం పొందిన కుమ్మన్ పల్లి సర్పంచిగా.శీలం మహేందర్ రెడ్డి . గ్రామపంచాయతీ నందు మండల ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి సంతకం పెట్టి సర్పంచిగా పదవి బాధ్యతలను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ గంగన్ కృష్ణ, వార్డ్ సభ్యులు ఉషం శ్రీనివాస్ రెడ్డి, కమ్మరి అర్చన, ఆవుల రేఖా, గైని కృష్ణ, నిరడి రమేష్, మగిరి కావేరీ, దొడ్ల నారాయణ రెడ్డి, గంగన్ మాదిరి, కోర్వా చిన్న సాయిలు, అభ్యర్థులు ప్రమాణ స్వీకారం నిర్వహించి సంతకాలు పెట్టి గ్రామ పంచాయతీ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ శీలం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై ఐక్యమత్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని. గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధిబాటలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాటనికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ద్వారా అమలు చేసే సంక్షేమ పథకాలు నిధులను సమగ్ర గ్రామాభివృద్ధికి ఉపయోగించే విధంగా గ్రామ అభివృద్ధియో సర్పంచ్ ప్రధాన లక్ష్యంనీ తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శైలం మహేందర్ రెడ్డి వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జూకల్ సర్పంచ్ గా రాళ్ల బండి ఐలమ్మ

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని జూకల్ గ్రామపంచాయతీ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన రాళ్ల బండి ఐలమ్మ సర్పంచిగా సోమవారం నాడు ప్రమాణస్వీకారం చేసి పదవి బాధ్యతలను స్వీకరించారు. తనపై నమ్మకం ఉంచి గ్రామ సర్పంచ్ గా ఎన్నుకున్న జూకల్ ప్రజలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. తన గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. జూకల్ గ్రామ అభివృద్ధికై కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాళ్ల బండి ఐలమ్మను,ఈశ్వరయ్యను రాళ్ల బండి ప్రసాద్ ను పలువురు నేతలు ఘనంగా సన్మానించారు.ద

# చౌదరి గూడ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేసిన మల్చలం లక్ష్మీ లింగం

రాజేంద్రనగర్ ప్రతినిధి డిసెంబర్ 22 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని చౌదరిగుడ గ్రామ పంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన పల్చలం లక్ష్మీ లింగం సోమవారం నాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గా ప్రమాణస్వీకారం చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ చౌదరిగుడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరేలా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కస్తూరి నరేందర్, నీరటి రాజు ముదిరాజ్, చౌదర్ గూడ ఉపసర్పంచ్ సంతపూరి ప్రేమ్ రాజ్, వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కారేగాం గ్రామ సర్పంచ్ పదవికి ప్రమాణ స్వీకారం చేసిన నరహరి సునీల్

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 23. పోతంగల్ మండలం :



గ్రామ పంచాయతీ ఎన్నికలో గెలుపు పొందిన కారేగాం గ్రామ సర్పంచిగా నరహరి సునీల్ గ్రామపంచాయతీ నందు మండల ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి సంతకం పెట్టి సర్పంచిగా పదవి బాధ్యతలను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ సతీష్. వార్డ్ నెంబర్స్ శీను. అశోక్. మరుబాయ్. బాలు. రంజన. ప్రమాణ స్వీకారం నిర్వహించి సంతకాలు పెట్టి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరహరి సునీల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై ఐక్యమత్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ద్వారా అమలు చేసే సంక్షేమ పథకాలు నిధులు సమగ్ర గ్రామాభివృద్ధికి ఉపయోగించే విధంగా గ్రామ అభివృద్ధియో ప్రధాన లక్ష్యం మనీ తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సర్పంచి మరియు వార్డ్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పర్తి క్యాంప్ గ్రామ సర్పంచి పదవికి ప్రమాణ స్వీకారం చేసిన మేదర మెట్ల సతీష్

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 23. బోధన్ మండలం :




గ్రామ పంచాయతీ ఎన్నికలో గెలుపు పొందిన కొప్పర్తి క్యాంప్ సర్పంచిగా మేదర మెట్ల సతీష్ గ్రామ పంచాయతీ నందు మండల ప్రత్యేక అధికారి నజీర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి సంతకం పెట్టి సర్పంచిగా పదవి బాధ్యతలను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ శాఖమూరి వెంకటేశ్వర్ రావు వార్డ్ సభ్యులు అడుసుమల్లీ హనుమంతరావు, కాసింద్రుల మల్లేశ్వరి, పాతూరి నీరజ, కొంపల్లి భరత్, అబ్దుల్ యాసీన్ ప్రమాణ స్వీకారం నిర్వహించి సంతకాలు పెట్టి పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ నరహరి సునీల్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై ఐక్యమత్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలనే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ద్వారా అమలు చేసే సంక్షేమ పథకాలు నిధులు సమగ్ర గ్రామాభివృద్ధికి ఉపయోగించే విధంగా గ్రామ అభివృద్ధియో ప్రధాన లక్ష్యంమానీ తెలియజేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు సర్పంచి మరియు వార్డ్ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్


# గుడుపల్లి గ్రామ సర్పంచ్ గా సుదర్శన్ రెడ్డి ప్రమాణ స్వీకారం



తెలంగాణ పత్రిక మొగుడంపల్లి పత్రిక ప్రతినిధి డిసెంబర్ 23,

సోమవారం జరిగిన ప్రమాణ స్వీకారంలో భాగంగా,సంగారెడ్డి జిల్లా మొగ్డంపల్లి మండలంలోని గుడ్పల్లి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప్ప సర్పంచ్ మరియు వార్డ్ మెంబెర్స్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. సర్పంచ్ సుదర్శన్ రెడ్డి , ఉప్ప సర్పంచ్ అమన్ మరియు వార్డ్ మెంబెర్స్ తో పంచాయతీ కార్యదర్శి క్రీష్ణ ప్రమాణ స్వీకారం చెపియడం జరిగింది. అనంతరం నూతన పాలకవర్గనికి పంచాయితీ కార్యదర్శి మరియు గ్రామ ప్రజలు సన్మానించడం జరిగింది. అదే విధంగా గ్రామస్తులు సర్పంచ్ సుదర్శన్ రెడ్డి కి సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు నా పైన ఎంతో నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు వారికి మంచి పరిపాలన మరియు గ్రామ అభివృద్ధిలో కృషి చేస్తాను అని విజ్ఞప్తి చేశారు.

## ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇంటి పత్రాలు పంపిణీ



భిక్కనూరు, డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక)

కామారెడ్డి జిల్లా భిక్కనూరుమండల కేంద్రంలో వివిధ కాలనీలలో నూతనంగా మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి పత్రాలను గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్ పంపిణీ చేశారు, ఈ సందర్భంగా సర్పంచ్ రేఖ మాట్లాడుతూ ఇందిరమ్మ పథకంలో లబ్ధిదారులు సకాలంలో నాణ్యతతో కూడిన ఇంటి నిర్మాణం ప్రతి ఒక్క లబ్ధిదారులు చేసుకోవాలని సూచించారు, ఈ క్రమంలో ఉపసర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు అందే దయాకర్ రెడ్డి, దేవాలయ పుణ్య;నిర్మాణ కమిటీ చైర్మన్ తాటిపాముల లింబాద్రి, మాజీ సొసైటీ చైర్మన్ గంగల భూమయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మద్దూరి రవి,కిరణ్, చంద్రం,కర్నాల శ్రీను, గజ్జె రేణుక, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కల్లూరి సిద్ధరాములు, సొసైటీ మాజీ డైరెక్టర్ ఉప్పరి సాయిలు,నర్మల రామచంద్రం, గ్రామపంచాయతీ కార్య నిర్వహణ అధికారి మహేష్ కుమార్ గౌడ్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.ఢ

## నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణి



కరీంనగర్ టౌన్,డిసెంబర్23(తెలంగాణ పత్రిక)

పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన మోడీ గిఫ్ట్ సైకిల్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పచ్చునూర్ ఉన్నత పాఠశాలలో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ మధుసూదనాచారి హాజరు కావడం జరిగింది. పచ్చునూరు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయ, ఉపాధ్యాయ బృందం, పచ్చునూరు గ్రామ సర్పంచ్ పారునంది కిషన్ ఉప సర్పంచ్ ముడగాని అనిల్ వార్డు సభ్యులు పిట్టల సుశీల పిట్టల మల్లేష్ కాలువల రవి కంది పవిత్ర మానకొండూర్ మండల బిజెపి అధ్యక్షులు కందిరాజిరెడ్డి జిల్లా సీనియర్ నాయకులు సిరిసిల్ల చంద్రయ్య జిల్లెల్ల మల్లేష్ కూరాకుల రాజు బాలగోని శ్రీను పిన్నింటి రాజేందర్రెడ్డి కోమల మహేష్ ఆరెపల్లి క్రాంతి తదితరు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# పారిశ్రామిక ప్రమాధాలపై విజయవంతంగా ముగిసిన మాక్ ఎక్సర్ సైజ్

-నిశితంగా పర్యవేక్షణ చేసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ
-అరబిందో ఫార్మా లిమిటెడ్ యూనిట్ వన్ లోకొనసాగిన మాక్ డ్రిల్
-ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించిన రెస్క్యూ బృందాలు
-అత్యవసర సమయాల్లో అప్రమత్తత ద్వారా నష్టాన్ని నివారించవచ్చు
-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య





సంగారెడ్డిడిసెంబర్ 23(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

పరిశ్రమలలో ప్రమాదాలు సంభవించిన సమయాలలో చేపట్టాల్సిన తక్షణ చర్యలు, తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తల విషయంలో సన్నద్ధతను తెలుసుకునేందుకు వీలుగా సోమవారం సంగారెడ్డి జిల్లాలో చేపట్టిన మాక్ ఎక్సర్ సైజ్ విజయవంతంగా పూర్తయింది..జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరితోష్ పంకజ్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ మాక్ డ్రిల్ జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సమాయత్తం అయి ఉందన్న విషయాన్ని ప్రయోగాత్మకంగా తెలిసింది. విపత్తుల సమయంలో ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించేలా మాక్ ఎక్సర్ సైజ్ ద్వారా చేపట్టిన సహాయక చర్యలు వాస్తవికతను తలపించేలా ఉన్నాయి. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో వ్యవహరిస్తూ, పారిశ్రామిక ప్రమాదాల సమయాలలో ఏవిధంగా వ్యవహరించాలన్నది ఆచరణాత్మక రూపంలో చేసిచూపించారు. అంబులెన్స్ లు,అగ్నిమాపక శకటాలు, వైద్య బృందాలు, పోలీస్, రెవిన్యూ, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు చేపట్టిన సహాయక చర్యలు విపత్తుల నిర్వహణపై సన్నద్ధతను చాటిచెబుతూ ప్రజల్లో, పరిశ్రమ కార్మికుల్లో నమ్మకాన్ని పెంపొందింపజేశాయి. ఆయా శాఖల అధికారులతో పాటు ఎస్.డీ ఆర్ ఎఫ్ మాక్ డ్రిల్ విజయవంతానికి దోహదపడ్డారు. పోలీస్, ఫైర్, రెవెన్యూ, , హెల్త్, పరిశ్రమలు తదితర అన్ని శాఖలు సమన్వయంతో ప్రణాళికాబద్దంగా వ్యవహరిస్తూ మాక్ ఎక్సర్ సైజ్ ను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అత్యవసర సమయాల్లో అప్రమత్తతతో నష్టాన్ని నివారించవచ్చని అన్నారు. అందరూ సమన్వయంతో పని చేసినప్పుడే నష్టాన్ని నివారించవచ్చన్నారు. అన్ని శాఖల అధికారులు, కంపెనీ యాజమాన్యం, ఎన్ డీ ఆర్ ఎఫ్, ఉద్యోగుల సమన్వయంతో మాక్ డ్రిల్ విజయవంతమైందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, అడిషనల్ ఎస్పీ రఘునందన్ రావు, ఆర్డిఓ రాజేందర్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి నాగేశ్వరరావు, పోలీస్ వైద్య ఆరోగ్య, పరిశ్రమలు రెవిన్యూ శాఖల అధికారులు, అరబిందో కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమల్లారెడ్డి గ్రామపంచాయతీలో అవినీతి

-కళ్యాణ లక్ష్మిలో అక్రమాలు, అక్రమ నిర్మాణాలకు వంత!

భిక్కనూరు, డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక )

కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామ పంచాయతీ అవినీతికి నిలయంగా మారుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు పాతర వేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఒకవైపు అక్రమ నిర్మాణాల విషయంలో భారీగా చేతులు మారాయనే ఆరోపణలపై విచారణ జరుగుతుండగానే, మరోవైపు 'కళ్యాణ లక్ష్మి' పథకంలో జరిగిన అక్రమం వెలుగులోకి రావడం స్థానికంగా సంచలనం సృష్టిస్తోంది.

-రెండో పెళ్లికి ప్రభుత్వ కానుక?

ప్రభుత్వ నిబంధనల ప్రకారం కళ్యాణ లక్ష్మి పథకం కేవలం మొదటి వివాహానికి మాత్రమే వర్తిస్తుంది. కానీ, ఇక్కడ రెండో పెళ్లి చేసుకున్న ఒక మహిళకు పథకం వర్తింపజేయడం గమనార్హం. దీనిపై పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా.. ఆమెకు చిన్నప్పుడే పెళ్లయిందని, అప్పుడు తీసుకోలేదు కాబట్టి ఇప్పుడు ఇప్పించామని" వింత సమాధానం ఇచ్చారు. బాల్య వివాహాలను చట్టం నిషేధిస్తుంటే, బాధ్యతాయుతమైన పదవిలో ఉండి దాన్ని సాకుగా చూపడం ఆమె అవినీతికి అద్దం పడుతోందని ప్రజలు మండిపడుతున్నారు.

అక్రమ నిర్మాణాల వెనుక భారీ వసూళ్లు

కేవలం పథకాల పంపిణీలోనే కాకుండా, గ్రామంలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాల విషయంలోనూ సదరు అధికారిణి భారీగా వసూళ్లకు పాల్పడినట్లు వినికిడి. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం లేదా చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక పెద్ద మొత్తంలో నగదు చేతులు మారిందనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే ఈ అంశంపై విచారణ జరుగుతుండగానే, కళ్యాణ లక్ష్మి అక్రమాలు బయటపడటం గమనార్హం. అధికారుల అండదండలు ఉన్నాయా? సదరు అధికారిణిపై వరుసగా అవినీతి ఆరోపణలు వస్తున్నప్పటికీ, జిల్లా స్థాయి అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం వెనుక మతలబు ఏంటని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇన్ని అక్రమాలు జరుగుతున్నా విచారణలో జాప్యం జరగడం, ఆమెపై చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. "అధికారిణి వెనుక ఉన్న



ఆదృశ్య శక్తులు ఎవరు?" అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

సమగ్ర విచారణకు డిమాండ్:

వరుస అక్రమాల నేపథ్యంలో సదరు అధికారిణి పదవీ కాలంలో జరిగిన ప్రతి పనిపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తూ, అక్రమాలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని ఆశిస్తున్నారు.

## అవినీతి రహిత పాలన అందించడమే నా లక్ష్యం

– సీతారాం నాయక్



కామారెడ్డి ,డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ప్రజలకు స్వచ్ఛమైన పారదర్శకమైన అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా పెట్టుకొని గ్రామ అభివృద్ధికి పాటుపడతానని కామారెడ్డి జిల్లా శబ్దీపూర్ తాండ సర్పంచ్ సీతారాం నాయక్ అన్నారు సర్పంచిగా ప్రమాణస్వీకారం చేసి మాట్లాడారు గ్రామాల అభివృద్ధికి అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు ఉపసర్పంచ్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ నాయకత్వంలో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని రవీందర్ నాయక్ తెలిపారు పార్టీలకతీతంగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు సర్పంచిని ఉపసర్పంచిని కామారెడ్డి తాసిల్దార్ జనార్ధన్ సన్మానించారు.

## ప్రమాణ స్వీకారం చేసిన ఔరాంగానగర్ సర్పంచ్ మోహ్మాద్ జవేద్ పటేల్



తెలంగాణ పత్రిక జహీరాబాద్ నియోజకవర్గం ప్రతినిధి డిసెంబర్ 23,

మొగుడంపల్లి మండలం లోని ఔరంగనగర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప్ప సర్పంచ్ మరియు వార్డ్ మెంబెర్స్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి గ్రామ ప్రజలు ప్రజా ప్రతినిధులు పాల్గొనడం జరిగింది. సర్పంచ్ మొహమ్మద్ జావేద్ పటేల్ , ఉప్ప సర్పంచ్ ు బాలమణీ శేఖర్ మరియు వార్డ్ మెంబెర్స్ మరియు పంచాయతీ కార్యదర్శి వీ నవీన్ కుమార్ గారు ప్రమాణ స్వీకారం చెపియడం జరిగింది. అనంతరం నూతన పాలకవర్గనికి పంచాయితీ కార్యదర్శి మరియు గ్రామ ప్రజలు సన్మానించడం జరిగింది. అదే విధంగా గ్రామస్తులు సర్పంచ్ మొహమ్మద్ జావేద్ పటేల్ కి సన్మానించారు. అందులో భాగంగా నూతన సర్పంచ్ గా ఆయన మాట్లాడుతూ ఎప్పుడు ప్రజలకు అందుబాటులో వుంటూ ప్రజా సేవలోనే వుంటాను అని గ్రామంలోని సమస్యలను తెలుసుకొని ఎప్పటికి అప్పుడే వాటిని పరిష్కరిస్తాను అని ప్రజలతో అన్నారు.

## సాలంపాడ్ నూతన గ్రామ సర్పంచ్ పదవికి ప్రమాణ స్వీకారం చేసిన శీలం నర్మదా సంతోష్ రెడ్డి

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 23. సాలూర మండలం

గ్రామ పంచాయతీ ఎన్నికలో విజయం పొందిన సాలంపాడ్ సర్పంచిగా శీలం నర్మదా సంతోష్ రెడ్డి గ్రామపంచాయతీ నందు మండల ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి సంతకం పెట్టి సర్పంచిగా పదవి బాధ్యతలను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ మహమ్మద్ సత్తార్, వార్డ్ సభ్యులు బొర్రా గంగారం, గైని రేఖా, బోజోల సవిత, కార్ల యోగేశ్వర్, ఉప్కే అఖిల, హైమద్ బి బేగం, శేత్రీ రాజశేఖర్ అభ్యర్థులు ,ప్రమాణ స్వీకారం నిర్వహించి సంతకాలు పెట్టి గ్రామ పంచాయతీ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ శీలం నర్మదా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై ఐక్యమత్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని. గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధిబాటలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాటనికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ద్వారా అమలు చేసే సంక్షేమ పథకాలు నిధులను సమగ్ర గ్రామాభివృద్ధికి ఉపయోగించే విధంగా గ్రామ అభివృద్ధియో సర్పంచ్ ప్రధాన లక్ష్యంనీ తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్. శీలం నర్మదా సంతోష్ రెడ్డి వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలూరా



తహసీల్దార్ శశిభూషణ్ , ఎంపీడీవో, పంచాయతీ సెక్రెటరీ, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 2026-27 విద్యా సంవత్సరానికి సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, గిరిజన సంక్షేమ మరియు మైనారిటీ సంక్షేమ శాఖలకు చెందిన గురుకుల విద్యాలయాలలో ప్రవేశాల కోసం సామూహిక ప్రవేశ పరీక్ష

సంగారెడ్డి డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి

-5వ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రవేశాల కోసం విద్యార్థులు జనవరి 21లోపు దరఖాస్తు చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా సమన్వయ అధికారి (DCO) శ్రీమతి జి. కల్పన తెలిపారు. గురుకుల ప్రవేశ పరీక్షను ఫిబ్రవరి 22న నిర్వహించనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ గురుకుల విద్యాలయాలు విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, భోజనం, వస్త్రాలు, పుస్తకాలు వంటి అన్ని మౌలిక సదుపాయాలను అందిస్తున్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు జీజుజు, చీజుజు వంటి పోటీ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు.. సంగారెడ్డి జిల్లాలో సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలోని గురుకుల పాఠశాలలు బాలుర గురుకుల పాఠశాలలు..

TGSWRS హత్నూర ,TGSWRSసింగూర్ , TGSWRS న్యాల్కల్ , TGSWRS నల్లవాగు, TGSWRSనారాయణ్ ఖేడ్

**బాలికల గురుకుల పాఠశాలలు..**

TGSWRSచిట్కుల్ , TGSWRSఇస్నాపూర్ , TGSWRS రంజోల్ , TGSWRS రాయి కోడ్ , TGSWRS ఆందోల్

.అర్హత గల అభ్యర్థులు దగ్గరలోని మీసేవ, ఇంటర్నెట్ కేంద్రాలను సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలి. వివరాలకు www.tgcet.cgg.gov.in సంప్రదించగలరు. అర్హులైన విద్యార్థులు ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లిదండ్రులకు మరియు ప్రజలకు సంగారెడ్డి జిల్లా



సమన్వయాధికారి శ్రీమతి కల్పన విజ్ఞప్తి చేశారు.

# కెసిఆర్ పై వ్యాఖ్యలు అనుచితం

**- పార్టీ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు**

కరీంనగర్ టౌన్,డిసెంబర్23(తెలంగాణ పత్రిక)

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పార్టీపై ఎమ్మెల్యే సత్యం, ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జి.వి. రామకృష్ణ రావు తీవ్రంగా ఖండించారు. గత రెండేళ్లలో ప్రజలు బీఆర్ఎస్‌ను మర్చిపోయారన్న కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తూ, హైడ్రా, మూసీ అక్రమ కూల్చివేతలు, బాణకచర్ల భూసేకరణ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటం చేసింది బీఆర్ఎస్ పార్టీ నేనని తెలిపారు. కెసిఆర్ నాయకత్వంలో పథకాలు ఏవీ ప్రవేశపెట్టలేదని మంత్రి చేసిన ఆరోపణలకు జి వి ఆర్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన కెసిఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, రైతు బంధు, రైతు బీమా, 24 గంటల విద్యుత్ సరఫరా, హరిత హారం, మెడికల్ కాలేజీలు, విదేశీ విద్యా స్కాలర్‌షిప్‌లు వంటి పథకాలను గుర్తుచేస్తూ, “ఇవన్నీ తెలియకపోవడమే కాంగ్రెస్ నాయకుల రాజకీయ అవగాహనకు నిదర్శనం” అన్నారు. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్ట్ డీపీర్, లా అండ్ ఆర్డర్, పింఛన్లు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుదల వంటి కీలక అంశాలపై కెసిఆర్ లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు.“మౌనం బలహీనత కాదు అది మేధావి నాయకుల ఆయుధం” అని అన్నారు. గాంధీ, నెహ్రూ, లాల్ బహదూర్ శాస్త్రి, పీవీ నరసింహారావు, డా. మన్మోహన్ సింగ్ వంటి మహానేతలు కూడా అవసరమైన సమయంలో మౌనాన్ని ఆయుధంగా మార్చుకొని చారిత్రక నిర్ణయాలు తీసుకున్నారని గుర్తుచేశారు. శాసనసభ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కాదని, అది ప్రజా సమస్యలపై చర్చించేందుకు మాత్రమేనని స్పష్టం చేశారు. కవిత అంశాన్ని పదేపదే లాగి రాజకీయాలు చేయడం బలహీనతకు నిదర్శనమని పేర్కొంటూ,



ఇందిరా గాంధీ ప్రధాని అయిన సమయంలోనే ఆమె కోడలు మేనకా గాంధీ కాంగ్రెస్ నుంచి విడిపోయి తన స్వంత రాజకీయ ప్రయాణం ప్రారంభించారనే చరిత్రను కాంగ్రెస్ నేతలు మర్చిపోవద్దని జి.వి సూచించారు. ప్రజాస్వామ్యంలో వ్యక్తిగత రాజకీయ స్వేచ్ఛ సహజమని తెలిపారు. ఎమ్మెల్యే సత్యం, మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ కి ధైర్యం ఉంటే కెసిఆర్ లేవనెత్తిన అంశాలపై సమాధానం ఇవ్వాలి. లేదంటే ప్రజల్లో తమ గౌరవాన్ని కాపాడుకోవాలంటే మౌనంగా ఉండడమే మేలు అని స్పష్టం చేశారు.

# మీ డబ్బు.. మీ హక్కును సద్వినియోగం చేసుకోవాలి

**-కలెక్టర్ రాహుల్ రాజ్**
**-ఐడీఓసీలో మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమం**
**-హాజరైన వివిధ బ్యాంకుల, ఎల్ఐసీ ప్రతినిధులు**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 23

మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం మీ డబ్బు మీ హక్కు ప్రత్యేక కార్యక్రమాన్ని ఆర్బీఐ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా మీ డబ్బు, మీ హక్కు అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. మెదక్ జిల్లాలో 1,65,053 అకౌంట్లలో 21,32 కోట్ల రూపాయలు ఉన్నాయన్నారు. బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను



క్లెయిమ్ చేసుకునేందుకు వీలుకల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధువులు, సమీప ప్రజలకు తెలియజేయాలని సూచించారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు.. బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిబిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ వివరాలు అందించి డబ్బులు పొందాలని పిలుపు ఇచ్చారు. కచ్చితంగా నామినీ వివరాలను ఆర్థికపరమైన లావాదేవీల్లో పెట్టాలని, అడ్రస్ మారితే బ్యాంక్ అధికారులకు



తెలియజేయాలని సూచించారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ (https://udgam.rbi.org.in) ద్వారా పొందొచ్చని తెలిపారు. వివిధ బ్యాంకు లలో ఉన్న ఖాతాదారులకు ఈరోజు SBI నుంచి 2.07 కోట్ల రూపాయలు, యూనియన్ బ్యాంక్ 1.05 కోట్ల రూపాయల పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయి కుమార్, డీజీఎం ఎస్బీఐ ఏవో భువనేశ్వరి, గోపాల కృష్ణన్, డిజియం ఎస్బిఐ నీలాక్షి సింగ్ , ఏజీఎం ఎస్ఎల్బీసీ శ్రీహరి, ఏజీఎం యూబీఐ శ్రీనివాస్, ఎస్బిఐ ఆర్. యం మారుతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

## గండీకుంఠ చెరువును కబ్జాదారుల నుంచి కాపాడాలి

**-బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక



అమీన్పూర్ జిహెచ్ఎంసి బీరంగూడ శివాలయానికి ఆనుకుని ఉన్న గండీకుంఠ చెరువును కబ్జాదారుల నుంచి తక్షణమే కాపాడాలని, తప్పుడు డాక్యుమెంట్లతో చెరువును కబ్జా చేసిన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అదెల్లి రవీందర్ డిమాండ్ చేశారు. గండీకుంఠ చెరువును వెంటనే సర్వే చేసి, మొత్తం 6 ఎకరాలు 17 గుంటల విస్తీర్ణాన్ని గుర్తించి, సర్వే నెంబర్ 968లో స్పష్టమైన హద్దులు నిర్ణయించాలని కోరారు. ఈ మేరకు బీజేపీ అమీన్‌పూర్ మండల శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తప్పుడు సర్వే నంబర్లను చూపిస్తూ గండీకుంఠ చెరువును మాయం చేయడానికి కొందరు ప్రయత్నాలు చేస్తున్నారని, వాటిని తక్షణమే అడ్డుకోవాలని అన్నారు. అధికారులు నిర్లక్ష్యం వహిస్తే, చెరువు కబ్జా జరగకుండా బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపీ ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, జిల్లా నాయకులు కొత్తపల్లి రమేష్, కొండా లక్ష్మణ్, పరమారెడ్డి ప్రభాకర్, సుమన్, పెద్ద వీరేష్, సారా నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై దృష్టి పెట్టిన దమ్మపేటనూతన సర్పంచ్ పగడాల రమాదేవి



తెలంగాణ పత్రిక దమ్మపేట డిసెంబర్ 23

ప్రమాణ స్వీకారం అయిన వెంటనే ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై దృష్టి పెట్టిన నూతన సర్పంచ్ పగడాల రమాదేవి . దమ్మపేట గ్రామంలో గొర్రెల పెంపకం పై ఆధారపడి జీవిస్తున్న వారు అధికంగా ఉన్నారని గ్రహించి వారి జీవనోపాధి గొర్రెల పెంపకం పై ఆధారపడి ఉన్నదని ఈ విషయాన్ని గమనంలోకి తీసుకున్న నూతన సర్పంచ్ పగడాల రమాదేవిగారు వాళ్లు పెంచుతున్న గొర్రెలకు ఎలాంటి హాని జరగకూడదని ఆలోచన చేసి, ఈరోజు పశువుల ఆస్పత్రి డాక్టర్ రాణి తో కలిసి నత్తల నివారణ మందు గొర్రెలకు వేయించడం జరిగింది.

## ఘనంగా గట్టుప్పల్ సర్పంచ్ కి సన్మానం



చండూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 23

గట్టుప్పల్ గ్రామ సర్పంచ్ నూతనంగా ఎన్నికైన నామాని జగన్నాధం గట్టుప్పల్ కురుమ సంఘం అధ్యక్షుడు కుండే సత్తయ్య ఆధ్వర్యంలో సర్పంచ్ నామాని జగన్నాధం, ఉపసర్పంచ్ ఖమ్మం లక్ష్మయ్య, నల్గొండ డీసీసీ ఉపాధ్యకులు దండు యాదగిరి రెడ్డి, శాలువాలతో ఘనంగా సన్మానించారు సర్పంచ్ నామాని జగన్నాధం, మాట్లాడుతూ 10 వ వార్డ్లో ఉన్న సమస్యలు రోడ్లు, డ్రైనేజీ రోడ్ పక్కన ఉన్న కంప చెట్లను తొలగొస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ కుండే శ్రీశైలం, చెళోజి కుండే మల్లేష్, కురుమ సంగం నాయకులు కుండే చిన్న సత్తయ్య, బాలయ్య, మాజీ వార్డ్ మెంబెర్ బండారు వెంకటేష్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## రాజు టీ స్టాల్ నూతన బ్రాంచ్ ప్రారంభం

కరీంనగర్ టౌన్,డిసెంబర్23(తెలంగాణ పత్రిక)



నగరం లోని శివ థియేటర్ ప్రాంతంలో ప్రారంభించిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్. ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే గంగులకు నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్చం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి టీ స్టాల్ ను ఎమ్మెల్యే గంగుల ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట జిల్లా గ్రంధాల సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు నందెల్లి మహిపాల్, మాజీ కార్పొరేటర్లు, వంగల పవన్, రాపర్తి విజయ, మెచినేని అశోక్ రావు, మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, సుడా మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ , నాయకులు రాపర్తి ప్రసాద్,మిడి దొడ్డి నవీన్, ధీరజ్, ప్రసాద్, టీ స్టాల్ నిర్వాహకులు రాజు, లక్కీ, తదితరులు పాల్గొన్నారు

## ప్రమాణ స్వీకారం చేసిన యూసుఫ్పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి

**-గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా పట్లోల్ల సంగారెడ్డి**

తెలంగాణ పత్రిక ప్రతినిధి డిసెంబర్23



సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ యూసుప్ పూర్ గ్రామ పంచాయితీ లో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో గెలుపు పొందిన అభ్యర్థి పట్లోళ్ళ సంగారెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు సభలో ముందుగా పంచాయతీ కార్యదర్శి సంగీత సర్పంచ్ కు వార్డ్ మెంబర్లకు అందరికి ప్రమాణ స్వీకార ప్రతిజ్ఞ చేయించారు నూతనంగా సర్పంచ్ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ళ సంగారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో సమగ్రఅభివృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేస్తానని పేద బడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తానని అన్నారు నాపై నమ్మకాన్ని ఉంచి నన్ను గెలిపించిన గ్రామ ప్రజలకు రుణ పడి ఉంటానని వారికి ఎల్లవేళలా ఏ ఆపద వచ్చిన వారి కి తోడుంటానన్నారు మన ఉరిని అన్ని విధాలుగా అభివృద్ధి పథం లోకి తీసుకెళ్తానని చెప్పారు ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు యువకులు మహిళలు గ్రామ పెద్దల తదితరులు పాల్గొన్నారు

## వేముల పల్లి గ్రామం లో నట్టల నివారణ కార్య క్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ అరెల్లి రమేష్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక (డిసెంబర్,23)



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల పశు వైద్యాధికారి డా. రాకేష్ ఆధ్వర్యంలో వేములపల్లి గ్రామంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ ఆరేళ్ల రమేష్ మరియు స్థానిక పశువైద్య ఉప కేంద్రం జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ వెంకటేష్ ప్రారంభించారు. సర్పంచ్ ఆరేల్లి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించే ఉచిత నట్టల మందులు మరియు టీకాలు ఇతర మందులను గొర్రెల కాపరులు వియోగించుకొని గొర్రెలు మేకలను సంరక్షించుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొత్తూరు శంకర్ మరియు యాదవ సంఘం అధ్యక్షుడు పెంట శ్రీనివాస్ రైతులు తిరుపతి,గట్టుస్వామి, రాములు, లక్ష్మణ్ కొమురయ్య, పశువైద్య సిబ్బంది రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించాలి

-కలెక్టర్ రాహుల్‌రాజ్




మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 23

విద్యార్థులు పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా నాణ్యమైన బోధన అందాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఉపాధ్యాయులకు సూచించారు.దమంగళవారం కొల్చారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను కలెక్టర్ తనిఖీ చేశారు.పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబుల రూపంలో పరీక్షించారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అక్కడ జరుగుతున్న విద్యాబోధన, ఉపాధ్యాయులు, విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు గుణాత్మకమైన విద్య బోధన అందించడంతో పాటు సమయానికి నాణ్యమైన ఆహార పదార్థాలను అందించాలన్నారు. పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలల తరగతి గదులు, పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు అనువైన వాతావరణాన్ని కల్పించాలని, పరీక్షలు సమయం సమీపిస్తున్న తరుణంలో ఉత్తీర్ణత శాతం మెరుగు పర్చుటకు ప్రత్యేక క్లాసులను నిర్వహించి, పిల్లలలో ఏకాగ్రతను పెంచుటకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వారి అభ్యున్నతికి పాటుపడాలని టీచర్లను కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివి మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రబింద్ర ప్లేస్కూల్ లో రైతు దినోత్సవ వేడుకలు




ముధోల్:23డిసెంబర్(తెలంగాణ పత్రిక)

జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్ర ప్లే స్కూల్లో మంగళవారం ఉపాధ్యా యులు, విద్యార్థులు రైతు దినోత్స వాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలలో రైతు భూమేష్ ను సన్మానించి మిఠాయిలను తినిపించారు.దీంతో ప్రిన్సిపాల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు అని,అన్నం పెట్టడం కోసం అ హర్నిశలు కృషి చేసే రైతన్నకు కోటి వందనాలు పేర్కొన్నారు. సైనికులు దేశానికి కాపాడే బాధ్యత తీసుకుం టే.. రైతు దేశాని కి అన్నం పెట్టే గొప్ప బాధ్యతను తీసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమం లో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్ డైరెక్టర్, చైర్మన్ పోతన్న యాదవ్,భీమ్ రావు దేశాయ్, ప్లే స్కూల్ ఇంచార్జ్ హేమలత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ఏరాజ్ పల్లి నూతన గ్రామ సర్పంచ్ పదవికి ప్రమాణ స్వీకారం చేసిన దాస్ గౌడ్



తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 23.బోధన్ మండలం :

గ్రామ పంచాయతీ ఎన్నికలో విజయం పొందిన ఏరాజ్ పల్లి సర్పంచిగా దాస్ గౌడ్ గ్రామ పంచాయతీ నందు మండల ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసి సంతకం పెట్టి సర్పంచిగా పదవి బాధ్యతలను తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ పవన్ రెడ్డి పదివార్డ్ సభ్యులు ప్రమాణ స్వీకారం నిర్వహించి సంతకాలు పెట్టి గ్రామ పంచాయతీ పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ దాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికై ఐక్యమత్యంగా కలిసికట్టుగా పనిచేస్తామని. గ్రామ అభివృద్ధియే ప్రధాన లక్ష్యంగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధిబాటలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాటనికి కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ద్వారా అమలు చేసే సంక్షేమ పథకాలు విడుదల చేసే నిధులను సమగ్ర గ్రామాభివృద్ధికి ఉపయోగించే విధంగా గ్రామ అభివృద్ధియో సర్పంచ్ ప్రధాన లక్ష్యంనీ తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్. దాస్ గౌడ్ ఉపసర్పంచ్ పవన్ రెడ్డి వార్డ్ సభ్యులు గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ,పంచాయతీ సెక్రెటరీ,, గ్రామ పెద్దలు, నాయకులు, యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఎస్సై మల్లేష్

కోదాడ : డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు కోదాడ డిఎస్పీ శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ షీ టీం పట్టణంలోని ఎమ్మెస్ కళాశాల లో షీటీమ్స్, సైబర్ నేరాల పై పోలీసు కళాభృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఎస్సై మల్లేష్ మాట్లాడుతూ. జిల్లా ఎస్పీ కే. నరసింహ ఐపిఎస్ అధ్వర్యంలో షీ టీమ్స్,సైబర్ నేరాలపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. స్కూల్, కాలేజీలలో చదువుకునే విద్యార్థులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి.సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా ఏటీఎం కార్డ్ (ఓటిపి) వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.ఎవరైనా ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు



గురి చేస్తే సూర్యాపేట షీ టీం ఫోన్ నెంబర్ 8712686056 కాల్ చేసి సమాచారం ఇవ్వండి మీయొక్క వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ నులి అతిక్రమించొద్దు అని అన్నారు. యువత లోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు. పుట్టిన తేదీలను ఫోన్ నెంబర్లను పాస్వర్డ్ గా పెట్టుకోవద్దు అని సూచించారు.



సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు. అనంతరం పోలీసు కళాబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, సీఈఓ శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ ప్రసాద్ ,కోదాడ షీ టీం మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, మహిళా కానిస్టేబుల్ సాయి జ్యోతి, కానిస్టేబుల్ నరేంద్రబాబు, పోలీస్ కళాబృందం సభ్యులు గోపయ్య, చారి, నాగార్జున, కృష్ణ, సత్యం,విద్యార్థిని, విద్యార్థులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి వనపర్తి జిల్లాలో 2.20 కోట్ల చేప పిల్లల పంపిణీ ప్రారంభం



-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మేఘా రెడ్డి

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23:

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగానే వనపర్తి జిల్లాలో 2.20కోట్ల చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్లచెరువులో జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చేప పిల్లల విడుదల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు జిల్లా మత్స్యకార సహకార సంఘాల నాయకులతో



కలిసి నల్లచెరువులో లక్ష చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మేఘా రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగానే వనపర్తి జిల్లాలో 2.20కోట్ల చేప పిల్లల పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. నల్ల చెరువులో ఈరోజు లక్ష చేప పిల్లలను విడుదల చేసి, జిల్లాలో ఈ ప్రక్రియను ప్రారంభించుకోవడం జరుగుతుందని అన్నారు. చేపల ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలపడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ జిల్లాలోని మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేయడం కోసమే ప్రభుత్వం చేప పిల్లలను పంపిణీ చేస్తుందని చెప్పారు. రాబోయే రోజుల్లో జిల్లాలో మొత్తం రెండు కోట్ల 20 లక్షల చేప పిల్లలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.



వనపర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల ప్రారంభం

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో వింగ్స్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వనపర్తి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎమ్మెల్యే మేఘారెడ్డి తో కలిసి ప్రారంభించారు. పోలీస్ 11, అంజి 11 జట్ల మధ్య మ్యాచ్ ను ప్రారంభించి క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తో పాటు జిల్లా కలెక్టర్ కొంతసేపు క్రికెట్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. జిల్లా మత్స్యశాఖ డి డి ఖదీర్ అహ్మద్, ఏడి లక్ష్మప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మత్స్యకార సహకార సంఘాల నాయకులు కృష్ణయ్య, లక్ష్మయ్య, చంద్రమౌళి, ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక

ఉప్పల్ శాంతినగర్ లోని క్రిస్టియన్ గాస్పల్ పాస్టర్ రవికుమార్ తిక్క సుశిరాజ్ అద్వర్యం లో జరుగుతున్న క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొనిక్రైస్తవసోదర సోదరీమణులందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలియజేసిన ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి పాస్టర్స్ శాంతినగర్ కాలనీ వాసుల తో కలిసి సెమీ క్రిస్మస్ కేక్ కట్ చేసిన రజిత



పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అందరికి ముందుగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు శత్రువుల పట్ల క్షమాగుణం కలిగి ఉండాలని యేసుక్రీస్తు సందేశం ఇచ్చారు అని రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమం లో శాంతినగర్ కాలనీ వాసులు లింగంపల్లి రామకృష్ణ గట్టు ఇందిరా సల్లా ప్రభాకర్ రెడ్డి గుండెల్లి అనిత




జనగాం రామకృష్ణ అలుగుల అనీల్ కుమార్ క్రిస్టియన్ గాసపాల్ పాస్టర్ రవికుమార్ తిక్క సుసిరాజ్ న్ ఇజాకు దేవిడ్ తిక్క ప్రకాష్ఆల్వాల భాస్కర్ ఆల్వాల జైరాజ్ డి పుష్పమ్మా కే ప్రకాష్ దాని ఆల్వాల అశోక్ భరత్ నవనీత మాధవి స్వప్న లావణ్య తిక్క శోభా రాణి తిక్క పర్మిల ఎన్ మౌనిక జ్యోతి రిబ్బిక సత్య తదితరులు పాల్గొన్నారు

# కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక

ఉప్పల్ మున్సిపల్ కార్యాలయంలో ఉప్పల్ మండలానికి చెందిన 113 మందికి కల్యాణ లక్ష్మి షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని లబ్ధదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెక్కుల పంపిణీ కార్యాలయం పార దర్శకంగా జరగాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన విధంగా లక్ష నూట పదహారు రూపాయల తో తులం బంగారం ఇవ్వాలి అని ఆయన అన్నారు ఈ



కార్యక్రమంలో ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి శాంతి సాయి జెన్ శేఖర్ ప్రభుదాస్ బండారు శ్రీవాణి వెంకట్ రావు బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురబి

**-రోడ్డు ప్రమాదాలు జరుగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్ల పై సమగ్ర నివేదిక ఇవ్వండి**





తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23:

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు 1033 నెంబరుకు ఫోన్ చేయాలి అనే విషయాన్ని ప్రచారం కల్పించండి. జనవరిలో నిర్వహించనున్న రోడ్డు భద్రతా వారోత్సవాల్లో రోడ్డు భద్రత పై ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వనపర్తి జిల్లాలో విస్తరించి ఉన్న జాతీయ రహదారి, ఆర్ అండ్ బి రోడ్ల పై ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు అవసరమైన ముందస్తుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఎలాంటి ఏర్పాట్లు కావాలి అనే విషయాలను పోలీస్, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో సర్వే చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత జిల్లాస్థాయి సమావేశంలో కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరిగితే ముందుగా 1033 నెంబరు క ఫోన్ చేయాలి అనే విషయాన్ని ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రమాదాలు జరిగినప్పుడు ఆలస్యం కాకుండా ప్రాణాలు కాపాడటానికి అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రులను దగ్గరలోని ఏ ఆసుపత్రికి తీసుకువెళ్ళాలి అనే విషయాన్ని ముందుగానే ప్రణాళిక చేసుకొని ఉండాలని సూచించారు. అది ప్రైవేట్ అయిన ప్రభుత్వ ఆసుపత్రి అయిన పర్వాలేదు అన్నారు. జాతీయ రహదారిపై గుర్తించిన బ్లాక్ స్పాట్ లు వెల్టూరు, పాలెం, మదర్ థెరిసా కూడలి, అమడబాకుల, రంగాపూర్, ఆనందభవన్ వంటి చోట్ల ప్రమాద నివారణ చర్యలు తీసుకున్నప్పటికీ ఇంకా ప్రమాదాలు జరగటానికి కారణాలు ఏంటి అనే విషయాలు అన్వేషించాలన్నారు. జనవరి నెలలో జరిగే రోడ్డు భద్రత వారోత్సవాల్లో ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టడంతో పాటు ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రమాదాలు జరుగకుండా ఉండటానికి సూచిక బోర్డులు, రంబుల్ స్ట్రిప్స్, వేగం కొలిచే యంత్రాలు వంటివి ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

**వనపర్తి పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు**

పట్టణంలో ఇప్పటికే ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్ పనిచేసే విధంగా మరమ్మతులు చేయించడంతో పాటు బస్టాండ్ కూడలి, అంబేద్కర్ కూడలి లో సైతం కొత్తగా ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జనవరి ఒకటి నుండి ద్విచక్ర వాహనం నడిపేవారు ఖచ్చితంగా హెల్మెంట్ ధరించాలని లేదంటే జరిమానాలు విధించాలని సుచించారు. ట్రిబుల్ రైడింగ్, లైసెన్స్ లేకుండా నడపటం వంటి వాటి పై కటినంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మదనపూర్ బ్రిడ్జి పనులు ఎట్టిపరిస్థితుల్లోనూ వర్షాకాలం లోపు పూర్తి చేయాలని రోడ్లు భవనాల ఇంజనీరును ఆదేశించారు. వనపర్తి రోడ్డు వద్ద అండర్ వే బ్రిడ్జి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బాలాజీ , అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, ఆర్ అండ్ బి కార్యనిర్వాహక ఇంజనీరు దేశ్య నాయక్, ఆర్టీవో మానస, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. సాయినాథ్ రెడ్డి, డిప్యూటీ ఈ. ఆర్ అండ్ బి సీతారామ స్వామి, డి.యం. ఆర్టీసీ, జాతీయ రహదారి ఇంజనీర్లు, కాంట్రాక్టరు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు .

# పీవీ నరసింహారావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

# వనపర్తిలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నేతృత్వంలో స్మరణ సభ





తెలంగాణ పత్రిక పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23:

భారత రత్న, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు గారి వర్ధంతి సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పీవీ నరసింహారావు చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ బహుభాషా కోవిదుడు పీవీ నరసింహారావు ప్రధానిగా భారత ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకువచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిన గొప్ప నేత అని కొనియాడారు. భారత ఆర్థిక వ్యవస్థను పట్టాలెక్కించి పరుగులు పెట్టించిన ఘనత పీవీ నరసింహారావుకే దక్కుతుందని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా, ముఖ్యమంత్రిగా, అనంతరం భారతదేశ ప్రధాన మంత్రిగా పీవీ నరసింహారావు అందించిన సేవలు స్లాఘనీయమని పేర్కొన్నారు. ఆనాడు కేంద్రంలో సంఖ్యాబలం లేకున్నా పూర్తి కాలం ప్రభుత్వం నడిపిన అసాధారణ నాయకత్వం ఆయనదేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆదిత్య, మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకలేటి కృష్ణయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గీతంలో వైభవంగా ప్రీక్రిస్మస్ వేడుకలు







పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక

హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో క్రిస్మస్ ముందస్తు వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. శివాజీ ఆడిటోరియంను రంగురంగుల గంటలు, నక్షత్రాలతో అందంగా అలంకరించడంతో పండుగ వాతావరణం ఉట్టిపడింది. హృదయపూర్వక స్వాగత వచనాలతో ప్రారంభమైన వేడుకలు ఆనందం, ఉత్సాహంతో కొనసాగాయి. శ్రావ్యమైన క్రిస్మస్ గీతాలు ప్రేక్షకులను అలరించగా, గీతం విద్యార్థులు ఉత్సాహభరితమైన నృత్య ప్రదర్శనలు, భావగర్భితమైన నేటివిటీ దృశ్యాన్ని ప్రదర్శించారు. ప్రేమ, శ్రద్ధ, భాగస్వామ్యం, మంచితనానికి ప్రతీకగా వేడుకలు సాగాయి. పండుగ దుస్తుల్లో మెరిసిన విద్యార్థుల చిరునవ్వులు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. మానవాళి కోసం యేసుక్రీస్తు జననం, త్యాగాన్ని ప్రతిబింబించేలా క్రిస్మస్ ప్రాముఖ్యతను వివరించే ఆకర్షణీయమైన ఆంగ్ల నాటకాన్ని ప్రదర్శించారు. దాని సందేశాత్మకత ప్రేక్షకులను ఆకట్టుకుంది. వేడుకల్లో నక్షత్రం, వెండి గంట, మిఠాయి కర్ర, పుష్పగుచ్ఛం, కొవ్వొత్తి, శాంతా క్లాజ్ వంటి క్రిస్మస్ అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శాంతా క్లాజ్ ఆడిటోరియం అంతా తిరుగుతూ బహుమతులు పంపిణీ చేసి సందడిని నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కర్నూలు రాయలసీమ విశ్వవిద్యాలయం పూర్వ ఉప కులపతి, ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ బి. సుధీర్ ప్రేమ్ కుమార్ క్రిస్మస్ యొక్క నిజమైన సారాంశం, మానవ విలువలపై స్ఫూర్తిదాయక సందేశాన్ని అందించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్, ఆంగ్ల విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ జోసఫ్ జయకర్ తదితరులు పాల్గొన్నారు. ఐక్యతకు ప్రతీకగా క్రిస్మస్ కేక్‌ను ఆచారబద్ధంగా కట్ చేసి అందరికీ పంచడంతో వేడుకలు ముగిశాయి. ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాంప్ వాక్, ఆటలు విద్యార్థుల ప్రతిభను చాటాయి. మొత్తంగా ఈ ప్రీక్రిస్మస్ వేడుకలు ప్రాంగణం అంతటా సామరస్యం, పండుగ ఉత్సాహాన్ని నింపాయి.

# మహిళలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరి అవలిబించవద్దు

**-డిఎంహెచ్వో డాక్టర్.ఏ. అప్పయ్య**



ఆత్మకూరు: డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక):

మహిళలు ఆరోగ్యం పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబించవద్దని హనుమకొండ జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య అన్నారు. మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ క్లినిక్ లో లభించే సేవలను మహిళలు వినియోగించుకోవాలని డిఎంహెచ్వో సూచించారు. ఆత్మకూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రతి మంగళవారం రోజున నిర్వహించే ఆరోగ్య మహిళా క్లినిక్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన మహిళలను వారు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. మహిళలకు సంబంధించిన వివిధ ఆరోగ్య సమస్యల గురించి వారికి అవగాహన కలిగించారు. ఆరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. ఎవరినైనా రెఫర్ చేసినప్పుడు తగిన ఫాలోఅప్ సేవలు సిబ్బందికి సూచించారు. అనంతరం రికార్డులను పరిశీలించిన డిఎంహెచ్వో ఈ సంవత్సరం ఆరోగ్య మహిళ రిపోర్టును పరిశీలించగా 1560 మహిళ లను పరిశీలించడం జరిగిందని,350 మందికి అవసరమైన పరీక్షలు నిర్వహించడం జరిగిందని 82 మందిని రిఫర్ చేయడం జరిగిందని తెలియజేశారు. వీరికి తగిన పాలోఅప్ సేవలు అందించాలని డాక్టర్ స్పందన ను ఆదేశించారు. మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ గురించి అవగాహనను కలిగించాలన్నారు. లేప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెన్లో భాగంగా నిర్వహిస్తున్న సర్వే వివరాలను అడిగి తెలుసుకుని ప్రజలకు లేప్రసీ గురించి అవగాహన కలిగించడంతో పాటుగా స్పర్శ లేని మచ్చలు ఉన్న వారిని గుర్తించి పరీక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్పందన డాక్టర్ పుష్పలీల ,సిబ్బంది పాల్గొన్నారు.ం

# కాంగ్రెస్ పార్టీలోకి వలసల పరంపరం గ్రామాభివృద్ధి అనే ఆశంతో మారుతున్న కండువాలు



తెలంగాణ పత్రిక (వనపర్తి జిల్లా ప్రతనిధి ఎం.గోపాలకృష్ణ) డిసెంబర్ 23:

గ్రామ రాజకీయాల్లో కీలక మలుపు తిరుగుతోంది. ఇటీవల ఎన్నికల్లో గెలిచిన పలువురు సర్పంచ్ అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. గ్రామాల అభివృద్ధి అధికార పార్టీతోనే సాధ్యం అనే భావన బలపడుతుండటంతో, కాంగ్రెస్ పార్టీలోకి కొత్త సర్పంచుల జంప్ పై ఊహాగానాలు పెరుగుతున్నాయి. ప్రభుత్వ పథకాలు, నిధుల ప్రవాహం, అభివృద్ధి పనుల వేగంఅందర్ని అధికార పార్టీ అనుబంధంతోనే సజావుగా సాగుతాయనే నమ్మకం గ్రామస్థాయిలో బలంగా ఉంది. ఇదే కారణంగా గ్రామాల భవిష్యత్తు కోసం తమ రాజకీయ కండువాలు మార్చుకునే దిశగా సర్పంచులు అడుగులు వేస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. అయితే ఈ పరిణామాల వెనుక అంతుచిక్కని రాజకీయాలు కూడా ఉన్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. వ్యక్తిగత ఆశలు, స్థానిక సమీకరణలు, రాబోయే ఎన్నికల వ్యూహాలు అందరు కలిసి ఈ వలసలకు బీజం వేస్తున్నాయని అంటున్నారు. మరోవైపు, పార్టీ మార్పులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమా? లేక ప్రజల కోసం తీసుకునే ప్రాగ్మాటిక్ నిర్ణయమా? అన్న ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ఏదేమైనా, గ్రామాభివృద్ధి అనే ఆశంతో మారుతున్న కండువాలు ప్రస్తుతం రాజకీయ వాతావరణాన్ని వేడెక్కిస్తున్నాయి. రానున్న రోజుల్లో ఈ వలసలు మరింత ఊపందుకుంటాయా? లేక రాజకీయ సమతుల్యం కొత్త రూపం దాల్చుతుందా? అన్నది కాలమే తేల్చాలి.

## అగ్రంపాడు జాతరను పరిశీలించిన అధికారులు



**ఆత్మకూర్: డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండలంలోని మినీ మేడారంగా ప్రసిద్ధిగాంచిన అగ్రంపాడు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో మంగళవారం ఆత్మకూర్ తాహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, సిఐ సంతోష్, పరిశీలించారని జాతర కార్యనిర్వాహన అధికారి అద్దంకి నాగేశ్వరరావు తెలిపారు. జాతరలో క్యూ లైన్స్, శుభ్రత, మౌలిక సదుపాయాలు తదితర అంశాల పట్ల క్షేత్రస్థాయిలో పరిశీలించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మహేందర్ బోరుగన్ స్వామి, మాదాసి కొమురయ్య, ఏలియా పూజారులు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ 100 కు వచ్చిన సమాచారం పై వెంటనే స్పందించిన పోలీసులు

-తల్లి, కూతుర్ని కాపాడిన కానిస్టేబుల్ రవి, శ్రీకాంత్
-ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్మణ్ మ నీ
-మెదక్ జిల్లా ఎస్పీడీవి శ్రీనివాసరావు



**వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,23 (తెలంగాణ పత్రిక):**

తూప్రాన్ పట్టణంలో ఆత్మహత్యకు ప్రయత్నించిన తల్లికూతురిని డయల్100 ద్వారా సకాలంలో స్పందించి రక్షించిన తూప్రాన్ పోలీస్ కానిస్టేబుళ్లు రవి, శ్రీకాంత్‌లను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు అభినందించి, క్యాష్ రివార్డ్‌తో పాటు ప్రశంసా పత్రాలతో సత్కరించారు.
డయల్100కు వచ్చిన సమాచారంపై వెంటనే స్పందించి ప్రమాద స్థలానికి చేరుకుని మానవత్వంతో వ్యవహరించి ఇద్దరి ప్రాణాలను కాపాడిన సిబ్బంది సేవలు ప్రశంసనీయమని ఎస్పీ తెలిపారు. ఇలాంటి అప్రమత్తత, అంకితభావం ప్రతి పోలీస్ సిబ్బందిలో ఉండాలని సూచించారు. ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, అత్యవసర పరిస్థితుల్లో డయల్100కు సమాచారం అందిస్తే పోలీసులు వెంటనే స్పందిస్తారని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## శ్రామికుల స్థితిగతులపై స్టడీ

-కాటన్ పరిశ్రమలలో పనిచేస్తున్న వారి..
-జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్టడీ ప్రాజెక్టు.

**హుజురాబాద్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)**



జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం జమ్మికుంట పట్టణంలోని కాటన్ పరిశ్రమలలో పనిచేస్తున్న శ్రామికుల సాంఘిక ఆర్థిక స్థితిగతులపై స్టడీ ప్రాజెక్టు చేశారు. ఈ స్టడీ ప్రాజెక్టులో భాగంగా విద్యార్థులు శ్రామికుల.. విద్యస్థాయి, నివాస వసతి, ఆరోగ్య స్థితిగతులు, వృత్తిపరమైన అనారోగ్య సమస్య లు, ఆరోగ్య బీమా, నెలవారి ఆదాయం, వినియోగ వ్యయం, పొదుపు, కాటన్ పరిశ్రమలలో కల్పిస్తున్న వసతుల గురించి ఈ ప్రాజెక్టులో అధ్యయనం చేశారు.ఈ ప్రాజెక్టులో విద్యార్థులు కావేరి, రాహుల్, శశాంక్, స్ఫూర్తి, వైష్ణవి, ఆఫ్రిద్ మరియు ప్రాజెక్టు సూపర్వైజర్ డాక్టర్ రాజేంద్రశీ పాల్గొన్నారు.

## ప్రపంచంలోనే హైందవ సంస్కృతి గొప్పది

- సనాతన ధర్మాన్ని పాటించాలి
- శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి

**ఆత్మకూర్: డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక):**



ప్రపంచంలోనే హైందవ సాంప్రదాయం చాలా గొప్పదని అహోబిలం శ్రీశ్రీశ్రీ దేవనాథ జీయర్ స్వామి అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో వికాస తరంగిణి ఆధ్వర్యంలో జీయర్ స్వామి మండలంలోని భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు చేశారు. హిందూ మతానికి వేల సంవత్సరాల చరిత్ర కలిగి ఉన్నదని, భగవంతుడు ప్రతి యుగానికి ఒక్క రూపంలో అవతరించాడని కీర్తించారు. ప్రతినిత్యం భక్తులు ప్రతినిత్యం భగవాన్ నామస్మరణ లో ఉండాలని పిలుపునిచ్చారు. ధనుర్మాసం లో గోదాదేవి కీర్తించిన 30 పాశురాలను ఒక్కో రోజు కీర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ అర్చకులు ఆరుట్ల మాధవమూర్తి, వికాస తరంగిణి బాధ్యులు పోలు రాజేష్ కుమార్, టింగిలికారి సత్యనారాయణ, పరికిరాల వాసు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రికార్డుల క్రమబద్ధతే న్యాయానికి పునాది : డీఎస్పీ కార్యాలయ వార్షిక తనిఖీలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి








-రికార్డుల భద్రతే న్యాయవ్యవస్థకు పునాది ఎస్పీ
-అట్రాసిటీ, ఫోక్సో, గ్రేవ్ కేసులపై లోతైన సమీక్ష
-ప్రతి రిజిస్టర్ న్యాయానికి మౌన సాక్ష్యం కచ్చితమైన నిర్వహణకు ఆదేశాలు

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్23:**

వార్షిక తనిఖీల్లో భాగంగా వనపర్తి సబ్ డివిజనల్ పోలీసు కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, బుధవారం తనిఖీ చేశారు. డీఎస్పీ కార్యాలయానికి చేరుకున్న జిల్లా ఎస్పీకి వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరావు పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎస్పీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఫోక్సో, గ్రేవ్ కేసుల పురోగతి, విచారణ స్థితిగతులపై డీఎస్పీని అడిగి జిల్లా ఎస్పీ లోతైన సమీక్ష నిర్వహించారు. ప్రతి కేసు చట్టబద్ధంగా, బాధితులకు న్యాయం జరిగేలా దర్యాప్తు సాగాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించే క్రైమ్ రిజిస్టర్, గ్రేవ్ కేస్ రిజిస్టర్, ఓఈ రిజిస్టర్, మైనర్ పీఆర్ రిజిస్టర్, ఇన్‌స్పెక్షన్, విజిట్స్ రిజిస్టర్, ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ రిజిస్టర్, టప్పల్ డెలివరీ రిజిస్టర్, సూపీరియర్ ఆఫీసర్స్ విజిట్స్ రిజిస్టర్‌తో పాటు షీ టీమ్ పనితీరు రికార్డులను జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులను పట్టుకోవడం ఎంత ముఖ్యమో, కేసు రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించడం కూడా అంతే ముఖ్యమని పేర్కొన్నారు. ప్రతి రిజిస్టర్ న్యాయానికి మౌన సాక్ష్యమని, రికార్డుల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం తావివ్వకూడదని అధికారులను అప్రమత్తం చేశారు. రిజిస్టర్లలో చిన్న పొరపాటు కూడా న్యాయస్థానాల్లో కేసులు బలహీనపడే ప్రమాదముందని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో ఆలస్యం, నిర్లక్ష్యం చేయడాన్ని సహించబోమని, ప్రతి కేసు నిర్దిష్ట గడువుల్లో పక్కా ఆధారాలతో ముందుకు సాగాలన్నారు. బాధితులకు భద్రత, గౌరవం, న్యాయం కల్పించడమే పోలీసుశాఖ ప్రధాన కర్తవ్యమని తెలిపారు. షీ టీమ్ పనితీరు సహా ప్రతి విభాగాన్ని ఫలితాల ఆధారంగా సమీక్షిస్తామని, క్రమశిక్షణ, పారదర్శకత తప్పనిసరి అన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, వనపర్తి సీఐ కృష్ణయ్య, డీసీఆర్‌బీ ఎస్సై తిరుపతి రెడ్డి, పట్టణ ఎస్సై హరిప్రసాద్, రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, గోపాల్పేట ఎస్సై నరేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో సర్కారు వైఫల్యం- రెండేళ్ళలో ప్రభుత్వం చేసింది శూన్యం

-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య

**తెలంగాణ పత్రిక ,సూర్యాపేట డిసెంబర్ 23**






జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్లలో జర్నలిస్టులకు చేసిన మేలు శూన్యమని అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రెండేళ్ల తర్వాత ప్రభుత్వం ఆగమేఘాల మీద జారీ చేసిన అక్రెడిటేషన్ల జీవో తప్పుల తడకగా ఉందని అన్నారు.అక్రెడిటేషన్ రూల్స్-2025'ను ఖరారు చేస్తూ జారీ చేసిన జీవో 252 జర్నలిస్టులకు అన్యాయం చేసేదిగా ఉందని,జర్నలిస్టులకు అన్యాయం చేసే ఇలాంటి జీవోలెందుకని ప్రశ్నించారు. ఈ జీవోను వెంటనే సమీక్షించి సవరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ జీవో ద్వారా కేవలం కొద్ది మంది జర్నలిస్టులకే మేలు జరుగుతుందని, మెజారిటీ జర్నలిస్టులకు, ముఖ్యంగా చిన్న పత్రికల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ జీవో ద్వారా ప్రభుత్వం చిన్న పత్రికలను చిదిమేస్తూ మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్టు చేసిందని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 239కు ఈ జీవోకు పెద్ద తేడా ఏమీ లేదని అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి గత రెండు సంవత్సరాలుగా కమిటీల పేరుతో కాలయాపన చేసి చివరికి చిన్న, మధ్య తరహా పత్రికల నోట్లో మట్టి కొట్టే విధంగా రూల్స్ తయారు చేశారని దుయ్యబట్టారు. ఈ జీవోను వెంటనే రద్దు చేయాలని, లేదంటే పూర్తిగా సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు ఏ ఒక్కటీ పరిష్కరించలేదని, కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని విమర్శించారు. విభిన్న ప్రకటనలతో రెండేళ్లుగా జర్నలిస్టులను అయోమయానికి గురిచేశారని, కమిటీల పేరుతో సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేశారని అన్నారు. జర్నలిస్టులను మభ్యపెట్టేందుకు తప్పుడు ప్రకటనలు చేయడం సరైంది కాదని, ప్రభుత్వానికి పెద్దగా ఆర్థిక భారం లేని సమస్యలను కూడా పరిష్కరించకపోవడం శోచనీయమని అన్నారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో ప్రభుత్వం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చే హామీ నుంచి తప్పించుకుంటున్నదని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేయడం తగదని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాపితంగా ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, పక్క రాష్ట్రాల్లో అమలవుతున్న జర్నలిస్టుల పెన్షన్ స్కీం, మన రాష్ట్రంలో అమలు చేయకపోవడం విచారకరమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చిన్న మధ్య తరహా పత్రికలు మరింత చితికిపోతున్నాయని, అడ్వర్టయిజ్మెంట్లు లేక, రావాల్సిన బిల్లులు రాక పత్రికలు మనుగడ సాగించలేకపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల ఒకటో తేదీన రాష్ట్ర సమాచార పౌరసంబధాల శాఖ కమీషనర్ కార్యాలయం ఎదుట తాము ధర్నా చేయడం వల్ల ఆగమేఘాల మీద అక్రెడిటేషన్ల జీవో జారీ చేసిందని, మిగతా సమస్యలపై ప్రభుత్వంలో చలనం లేదని అన్నారు. ఫెడరేషన్ జిల్లా మాజీ కార్యదర్శి పాల్వాయి జానయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పాటు**

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన(టీడబ్ల్యూజేఎఫ్) సూర్యాపేట జిల్లా అడ్ హక్ కమిటీ ఏర్పడింది. కమిటీ అధ్యక్షుడిగా పాల్వాయి జానయ్య , కో-కన్వీనర్లుగా ముషం హరి, లింగాల సాయి, శ్రీరాముల కృష్ణ, దోరేపల్లి శ్రీనివాస్, తాందారుపల్లి శ్రీనివాస్, నందిపాటి సైదులు, గూడపూరి ప్రభాకర్ (ప్రభు), ఒగ్గు సోమన్న, కొంగల సతీష్, షేక్ నజీర్, వంగాల వెంకన్న తదితరులు నియమితులయ్యారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సభ్యత్వ నమోదు, జిల్లా మహాసభలు జరుగుతాయని ఫెడరేషన వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించారు.

## కైలాసపురిలో పత్రీజీ ధ్యానమహాయాగం

-మాజీ సీబీఐ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ కార్తికేయన్

**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి)**






రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురిలోని పత్రీజీ శక్తి స్థల్ లో విజయవంతంగా జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగంలో మూడో రోజు పండిత్ సంజయ్ సింగ్ బృందం అద్భుతంగా సంగీత నాధ ధ్యానం నిర్వహించారు. ఈ సంగీత నాద ధ్యానంలో పెద్ద ఎత్తున పిరమిడ్ మాస్టర్లు, ధ్యానులు పాల్గొని మూడు గంటల పాటు ఎంతో శ్రద్ధగా ధ్యానం చేసి ఆనందంతో నృత్యం చేసారు. ఈ కార్యక్రమంలో సినీ ఫైటర్స్ రామ్ లక్ష్మణ్ లు కూడా పాల్గొని ధ్యానులతో కలిసి డ్యాన్స్ చేసి సందడి చేసారు.రంగారెడ్డి జిల్లా కైలాసపురిలోని పత్రీజీ శక్తి స్థల్ లో పత్రీజీ ధ్యానమహాయాగం దిగ్విజయంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో మూడో రోజు ప్రదర్శించిన పీఎస్ఎస్ఎం ఏవీలు అందరినీ ఆకట్టుకున్నాయ.ఈ సందర్భంగా చిత్తూరు జిల్లా దామరకుప్పం గ్రామంలో గల శ్రీ గోవింద పిరమిడ్ వ్యాలీ ధ్యాన బృందావనం ఏవీ ని ప్రదర్శించారు. అనంతరం ట్రస్ట్ సభ్యులు పిరమిడ్ స్థాపన, పిరమిడ్ లో చేసిన కార్యక్రమాలు, భవిష్యత్తులో తాము చేయబోయే ధ్యాన ప్రచారం గురించి తెలియజేసారు. అనంతరం పిరమిడ్ ఆఫ్ ఇండియా ఏవీని ప్రదర్శించగా పార్టీ కమిటీసభ్యులు పిరమిడ్ పార్టీ గురించి వివరించారు. పిరమిడ్ పార్టీ విస్తరణకు చేసిన కృషిని, పిరమిడ్ పార్టీ లక్ష్యాల గురించి తెలియజేసారు. అనంతరం అక్షయ పాత్ర అన్నదానం ట్రస్ట్ ఏవీ, అలాగే పిరమిడ్ స్పిరిచ్యువల్ సైన్స్ అకాడమీ ఏవీని ప్రదర్శించగా ట్రస్ట్ సభ్యులు తాము చేస్తున్న కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే శ్రీనవనాథ సిద్దేశ్వర పిరమిడ్ ధ్యాన మహా శక్తి క్షేత్రం ఏవీని ప్రదర్శించగా ట్రస్ట్ సభ్యులు, ఈ పిరమిడ్ ను ఎప్పుడు స్థాపించింది, ధ్యాన ప్రచారానికి తాము చేస్తున్న కార్యక్రమాలు, అలాగే భవిష్యత్తులో చేయబోయే పనుల గురించి తెలియజేసారు.రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం కైలాసపురిలోని మహేశ్వర మహాపిరమిడ్ లో ఘనంగా జరుగుతున్న పత్రీజీ ధ్యాన మహాయాగం-4 లో బ్రహ్మర్షి పితామహా పత్రీజీ జీవిత చరిత్రపై రూపొందించిన పత్రీజీ ఫిలిమ్ ట్రైలర్ ధ్యానులను విశేషంగా అలరిస్తుంది. ఈ ట్రైలర్ లో బ్రహ్మర్షి పత్రీజీ విజువల్స్ చూసి ధ్యానులు మధురానుభూతులకు లోనవుతున్నారు. ట్రైలర్ అద్భుతంగా ఉందని ప్రశంసిస్తున్నారు. ఈ ఫిలిమ్ కు పిరమిడ్ మాస్టర్ వెంకట్ దర్శకత్వం వహించారు. తాను పొందిన జ్ఞానాన్ని ప్రతి ఒక్కరికీ పంచాలని జీవితాంతం కృషి చేసిన గొప్ప వ్యక్తి బ్రహ్మర్షి పత్రీజీ అని కొనియాడారు మాజీ సీబీఐ డైరెక్టర్ పద్మశ్రీ డాక్టర్ కార్తికేయన్. ధ్యానాన్ని అందరికీ అతి సులువైన మార్గంలో అందించారన్నారు. తన చివరి శ్వాస వరకు ధ్యాన జగత్ కోసం కృషి చేసారని ప్రశంసించారు. బ్రహ్మర్షి పత్రీజీ అందరినీ ఎంతగానో ప్రేమించేవారని, స్వయంగా వంట చేసి అందరికీ వడ్డించేవారని అలాంటి గురువును ఎనాడైనా చూసామా అని ప్రశ్నించారు. మహేశ్వర మహాపిరమిడ్ ను అద్భుతంగా తీర్చిదిద్దారని, రాబోవు రోజులో ఈ పిరమిడ్ టూరిజం స్పాట్ గా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రతి పిరమిడ్ మాస్టర్ బాగా కష్టపడి మొత్తం మానవాళికి ధ్యానాన్ని అందించాలని సూచించారు.రంగారెడ్డి జిల్లా కైలాసపురిలోని మహేశ్వర మహా పిరమిడ్ లో ఘనంగా జరుగుతున్న ప్రతీజీ ధ్యాన మహాయాగంలో ప్యానెల్ డిస్కషన్ కార్యక్రమంలో ధ్యానం, జ్ఞానానికి సంబంధించిన పలు అంశాలపై చక్కటి చర్చ జరుగుతోంది. పత్రీజీ ధ్యాన మహాయాగంలో మూడో రోజు నిర్వహించిన ప్యానెల్ డిస్కషన్ లో సీనియర్ పిరమిడ్ మాస్టర్లు కిశోర్, 108 శ్రీనివాసరావు, పిరమిడ్ చారీ, సురేష్, పిరమిడ్ విజయ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాము ఎప్పుడు ధ్యాన మార్గంలోకి వచ్చింది. ఎన్ని పిరమిడ్ లను నిర్మించింది. ఎందుకు పిరమిడ్ లు మూడింతలు శక్తివంతం అనే దానిపై చక్కగా వివరించారు. పిరమిడ్ అనే పదం ఎంతో ఎనర్జీతో కూడకున్నదని తెలిపారు.పిరమిడ్ అనేది ప్రపంచంలో సెంటర్ పాయింట్ లో ఉంటుందని, మూడింతల శక్తివంతమైనవని, ఇది సైన్స్ పరంగా కూడా రుజువైందని తెలియజేసారు.పత్రీజీ ధ్యాన మహాయాగంలో బ్రహ్మర్షి పత్రీజీ కూతురు పరిణిత పత్రీ అందిస్తున్న సందేశాలు ధ్యానులను బాగా ఆకట్టుకుంటున్నాయి. కార్యక్రమంలో మూడో రోజు పరిణిత పత్రీ అహింసా అనే అంశం గురించి చక్కగా వివరించారు. హింసించబడ్డ ఏది కూడా తినకూడదని సూచించారు. సాత్విక ఆహారమే తిసుకోవాలన్నారు. అహింసా అనేది ఆహారంలోనే కాకుండా మన అలోచనలు, మాటల్లో కూడా ఉండాలని తెలిపారు. ఎవరినీ కూడా దూషించకూడదని, విమర్శలు చేయకూడదన్నారు.మనసా, వాచా, కర్మణా అహింసా పాటించాలని స్పష్టం చేసారు. ప్రతి ఒక్కరూ అహింసా మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.

# నట్టల నివారణ మందుల పంపిణీ నిర్లక్ష్యం తగదు ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి డిసెంబర్ 23:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గొర్రెలు, మేకల నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయకూడదని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి పట్టణ శివారులోని ఒశ్యాతండాలో ఏర్పాటు చేసిన గొర్రెలు, మేకల నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 11 లక్షల 35 వేల గొర్రెలు, మేకలు ఉన్నాయని, వీటికి నట్టల నివారణ మందులు అందించేందుకు జిల్లా వ్యాప్తంగా 265 ఆవాస ప్రాంతాల్లో 33 ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి పంపిణీ చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం రూ.20 లక్షల 40 వేల వ్యయం చేసి మూడు రకాల మందులను పశువులకు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్వయంగా గొర్రెలకు నట్టల నివారణ మందును తాగించారు. గత ప్రభుత్వం యాదవుల అభివృద్ధి పేరుతో గొర్రెల పంపిణీ పథకాన్ని అమలు చేసి, అమాయక యాదవ సోదరులను మోసం చేసి తీరని నష్టం చేకూర్చిందని ఆరోపించారు. నేడు ఇందిరమ్మ రాజ్యంలో యాదవుల అభివృద్ధి కోసం పలు సంక్షేమ



కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, బి.కృష్ణ, వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ కౌన్సిలర్లు, సోషల్ మీడియా కన్వీనర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు విద్యతో పాటు సమాజాన్ని అధ్యయనం చేయాలి

**-విద్యా కాషాయకరణకు వ్యతిరేకంగా పోరాడాలి**
**-విద్యారంగానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలి**
**-సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలి**
**- ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య**

**పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక**






విద్యార్థులు విద్యతో పాటు సమాజాన్ని సమగ్రంగా అధ్యయనం చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య అన్నారు. మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక్ భవన్‌లో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ పటాన్ చెరు డివిజన్ మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా సమాజంలో జరుగుతున్న మార్పులు, సమస్యలను అర్థం చేసుకోవాలని సూచించారు. నిరుద్యోగం, పేదరికం, అవినీతి, రైతాంగ సమస్యలు ఎందుకు పెరుగుతున్నాయో అధ్యయనం చేయాలని, సమాజాన్ని అర్థం చేసుకోకుండా చదువుకున్న చదువుకు అర్థం ఉండదని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా కాషాయకరణ దిశగా నడిపిస్తోందని విమర్శించారు. హిందూముస్లిం మతాల ప్రాతిపదికన విద్యార్థుల్లో చీలికలు తీసుకువచ్చే ప్రయత్నం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.మతం వ్యక్తిగతమని, మత రాజ్యాలలో ప్రజల సమస్యలు పరిష్కారం కావని అన్నారు. విద్యారంగంలో శాస్త్రీయ భావాలను బలపరచాల్సిన అవసరం ఉందన్నారు. విద్యారంగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోజురోజుకు నిధులు తగ్గిస్తున్నాయని విమర్శించారు. విద్యార్థుల సంఖ్య పెరిగే కొద్దీ నిధులు కూడా పెరగాల్సిన అవసరం ఉందని, కానీ విద్యను పూర్తిగా నిర్లక్ష్యంచేస్తున్నారని అన్నారు. ఖాళీ పోస్టులు, ఫీజురీయింబర్స్‌మెంట్,స్కాలర్షిప్‌లు,ఫర్నిచర్, సొంత భవనాలు, తాగునీరు, ప్రయోగశాలలు, ఆట సామగ్రి వంటి మౌలిక వసతుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యలు పరిష్కారం కావాలంటే పోరాటం తప్ప మరో మార్గం లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ, తెలంగాణ వ్యాప్తంగా హాస్టల్ విద్యార్థులకు కాస్మెటిక్ చార్జీలు విడుదల కాకపోవడంతో పేద విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పాలిటెక్నిక్,ఐటీఐ విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలు లేక బయట గదులు అద్దెకు తీసుకోవాల్సి వస్తోందని, వాటిని భరించలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. వెంటనే హాస్టల్ సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ మహాసభలో ఎస్ఎఫ్ఐ పటాన్ చెరు ఏరియా నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా నరేష్, కార్యదర్శిగా సామ్సన్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ప్రేమ్ దాస్, సహాయ కార్యదర్శిగా పృథ్వీరాజ్ ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా అబ్దుల్లా, అఖిల్, ప్రవీణ్, కార్తీక్, రోహిత్, సాయిరాం, శ్రీకాంత్, సునైనా, భవ్య, శృతి ఎన్నికయ్యారు.

# ఆగిన నిరుపేద గుండె..

**-ఆదుకోలంటూ అక్క వేడుకలు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 23**



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసలగూడెం కాలనీకి చెందిన వీర్నపల్లి నర్సింలు సోమవారం రోజున మరణించారు అతనిది నిరుపేద కుటుంబం అతనికి చిన్నతనంలోనే తల్లి తండ్రి చనిపోవడంతో అక్క రేణుక అతని బాగోగులు చూసుకుంటూ వస్తుంది గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాస్తు జారుపడి రెండు కాళ్లు విరిగిపోగా వాటి బాగు చేసుకోవడం కోసం ఆసుపత్రులలో పెద్ద ఎత్తున ఖర్చు చేసి చూపించారు కొద్ది వరకు ఆరోగ్యం మెరుగుపడింది అనుకొని సంతోషించే తరుణంలో మూడు రోజుల క్రితం మళ్లీ అనారోగ్యానికి గురికావడంతో అతనిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు రెక్కాడితే కానీ డొక్కాడని వాళ్ళ అక్క రేణుక అతనికీ ఎంత ఖర్చుపెట్టిన ప్రాణం దక్కక పోవడంతో కన్నీరు మున్నీరుగా విలపిస్తుంది ప్రభుత్వంతోపాటు దయామనీయులు వారి కుటుంబాన్ని ఆదుకోవాలంటూ వారి అక్క రేణుకతో పాటు స్థానికులు కోరుతున్నారు

# వార్డు సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తా

**-బండి చిన్న కోటయ్య**

**కోదాడ : డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)**



కోదాడ మండలం గణపవరం గ్రామం బల్లగిరి స్నేహ దుర్గయ్య సర్పంచ్ ప్యానెల్ లో 9వ వార్డు మెంబర్‌గా ఎన్నికైన బండి చిన్న కోటయ్య మాట్లాడుతూ, వార్డులోని మౌలిక సదుపాయాలు, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. త్రాగునీరు, రహదారులు, పారిశుధ్యం వంటి సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని అన్నారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన వార్డు ప్రజలకు మరియు శ్రేయోభిలాషలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# సుంకి రెడ్డి కంటి వైద్య శిబిరానికిన అపూర్వ స్పందన





**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)**

కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడుగుల మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి మాడుగుల మండల ప్రజల నుండి అపూర్వ స్పందన లభిస్తుంది,ఉచిత కంటి వైద్య శిభిరానికి 700 మందికి పైగా రావడంతో 464 మందికి ఉచిత కంటి పరీక్షల చేశారు,280 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ చేశారు,ఐక్యత మాడుగుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి మాట్లాడుతూ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ ద్వారా సుంకిరెడ్డి ఆరోగ్య భరోసా కార్యక్రమంలో బాగంగా,గ్రామాల్లో ఉచిత హెల్త్ క్యాంప్ లు మరియు మండలాల వారిగా ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పేద ప్రజలకు అండగా నిలిచేందుకు కృషి చేస్తున్నారని,ఈ ఉచిత కంటి వైద్య శిబిరానికి ప్రజల నుంచి వస్తున్న స్పందనే గ్రామీణ ప్రాంతాల్లో కంటి శిభిరం యొక్క అవశ్యకత తెలియజేస్తుంది,ఇలాంటి సేవా కార్యక్రమాలు ఐక్యత ఫౌండేషన్ ద్వారా నిరంతరం కొనసాగుతాయని,మూడు రోజులుగా ఈ శిబిరాన్ని 1450 మందికి పైగా సందర్శించగా,980 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించగా, 640 మందికి ఉచిత కంటి అద్దాలను పంపిణీ చేయగా,39 మంది పేషెంట్లను కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ మాడుగుల ఇంచార్జ్ సూదిని జైపాల్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,యాదయ్య,శ్రీపతి, శేఖర్, శ్రీను, నాగిళ్ళ శివ, ఎరుకలి శివ తదితరులు ఉన్నారు.

# వినియోగదారుల హక్కుల అవగాహనా కార్యక్రమం




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక**

జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఖైరతాబాద్ నుండి వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు కెప్టెన్ డా.ఎన్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి కీలక ప్రసంగం చేశారు ఆన్లైన్ క్రయవిక్రయాలు ఊపందుకున్న ఈ కాలంలో వినియోగదారులు మోసపోకుండా అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు వినియోగదారుల హక్కుల చట్టం 1986 సవరణ చట్టం 2019 లను విశదంగా పిపిటిలతో వివరించారు హక్కులపై అవగాహనతో మోసాలను ఎదుర్కొన్న అనేక సంఘటనలను వారు ఉదహరించారు ఈ సందర్భంగా వినియోగదారుల హక్కులపై జరిగిన వ్యాసరచన, ఉపన్యాసం పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా వాణిజ్య శాస్త్ర విభాగం సహ ఆచార్యులు, వినియోగదారుల క్లబ్ సమన్వయ కర్త డా. చిందం సత్యనారాయణ వినియోగదారుల క్లబ్ తరపున సమన్వయం చేశారు ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ కల్తీల పట్ల అప్రమత్తంగా ఉండి, నాణ్యమైన వస్తు సేవలు పొందాలని సూచించారు కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా సిహెచ్ సత్యనారాయణ ఎన్ ఎస్ ఎస్ పిఓ జె.విశ్వనాథ్ కుమార్ పి.విజయ్ కుమార్ డా.ఎస్ యమునారాణి డా.వి.శ్రీనివాసరావు డా.ఆర్ చంద్రసాగర్ స్రవంతి ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు వినియోగదారుల క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు కళాశాల బృందం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించుకుంది

# ఖోఖో పోటీలకు 30 మంది విద్యార్థుల ఎంపిక



**ముధోల్:23డిసెంబర్(తెలంగాణ పత్రిక)**

జిల్లాస్థాయి (ఎస్జిఎఫ్) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 14 ఖోఖో పోటీలకు 30 మంది విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాధికారి గోపిడి రమణారెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని అష్టా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన ఖోఖో పోటీలకు ముధోల్ ఎస్సై బిట్ల పేర్సిస్ ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ పోటిలకు జిల్లాలో వివిధ పాఠశాలల నుండి 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం కలుగుతుందన్నారు. జిల్లాస్థాయి పోటీలకు 30 మంది విద్యార్థులు ఎంపిక కావడం (పీఈటీఏ) జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబాజీ అభినందించారు. విద్యార్థులు క్రీడలతో పాటు చదువుల్లో ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అష్ట సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్, (ఎస్జిఎఫ్) వర్కింగ్ ప్రెసిడెంట్ రమణారావు, పీఈటీఏ భోజన్న, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ తో పాటు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# గొర్రెల నట్టల మందును గొర్ల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలి

**-గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య**

**కోదాడ: డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గొర్రెల నట్టల మందును గొర్ల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని గణపవరం గ్రామ సర్పంచ్ బల్గూరి స్నేహ దుర్గయ్య అన్నారు. మండల పరిధిలోని గణపవరం గ్రామంలో గడ్డం మొగిలి ఇంటి వద్ద ప్రాంతీయ పశువైద్యశాల డాక్టర్ దుగ్యాల శేషగిరి బృందం చె గొర్రెలు మేకలకు ఉచిత నట్టల నివారణ మందులను త్రాగించే కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంబించినారు. ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో మొక్క నాటి పరిపాలన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో నర్సరీలను పరిశీలించారు పాఠశాలలో మధ్యాహ్న భోజన అన్నాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము అందించాలని సూచించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గొర్రెల పెంపకం దారుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం సంవత్సరానికి నాలుగు దఫాలు జీవాల పెంపకం దారులు తమ జీవాలకు నట్టల వేస్తారు కావున గొర్ల పెంపకం దారులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులు డబ్బులకు మందులు కొనుక్కొచ్చి నష్టపోవద్దని ప్రభుత్వం అందించిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అక్రిడేషన్ కార్డుల జారీ విజయం టీడబ్ల్యూజేఎఫ్ దే

-ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

-టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుశనపెల్లి రాజేందర్



వెల్గటూర్ డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం అక్రిడేషన్ కార్డులపై విడుదల చేసిన జీవో హర్షనీయం అనీ, టీబ్ల్యూజేఎఫ్ పోరాటాల ప్రతిఫలమే ప్రభుత్వం జీవో జారీ చేసేలా చర్యలు చేపట్టిందనీ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుశనపెల్లి రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్ ల హక్కుల కోసం, వారి సమస్యలపై పోరాడడములో తమ రాష్ట్ర కమిటీ ఎప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. రెండు సంవత్సరాలుగా అక్రిడేషన్ కార్డులపై రాష్ట్ర ప్రభుత్వశీ జాప్యం చేసిందనీ, టీడబ్ల్యూజేఎఫ్ అలుపెరగని పోరాటాల వల్లనే రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చి అక్రిడేషన్ కార్డుల అంశం తెరపైకి తెచ్చిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పాత చట్టాన్ని అమల్లోకి తీసుకురావడం, జర్నలిస్ట్ యొక్క కనీస విద్యార్హత ఇంటర్మీడియట్ గా నిర్ణయించడశీ అభినందనీయం అన్నారు. కొందరు కనీస విద్యార్హత లేకుండా నిరక్ష్యరాసులు జర్నలిస్ట్ లుగా కొనసాగడంతో జర్నలిస్టుల విలువలు తగ్గిపోయాయన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తో అసలైన విద్యార్హత గల జర్నలిస్టులకు అనేక ప్రయోజనాలు చేకూరనున్నట్లు ఆయన తెలిపారు.

## ఆటోటిప్పర్ ఢీకొని బాలిక మృతి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 23. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):



మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండల కేంద్రం పరిధిలోని రేనియా తండ గ్రామానికి చెందిన, మాలోత్ సంతోష్ కూతుర్తె మోక్షిత తొమ్మిది సంవత్సరాలు గల బాలిక, ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. గత వారం రోజుల క్రితం గాదె వాగు సమీపంలో ఆటో, టిప్పర్ ఎదురెదురుగా ఢీకొనడంతో మోక్షితకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే కుటుంబ సభ్యులు ఉటావుటిన మోక్షిత ను హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స అందించారు. తధానంతరం మెరుగైన వైద్యం కోసం సోమవారం రోజున హైదరాబాదుకు తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మోక్షిత పరిస్థితి విషమించడంతో ఈ రోజు మృతి చెందింది. ఈ ఘటనతో రేనియ తండ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మోక్షిత మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు.ద

## భారత ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నరేష్ కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక


ORDER



భారత ప్రభుత్వ అదనపు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నర్సింగోజు నరేష్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వ లా అండ్ జ్యుడిషియల్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వం తనను స్టాండింగ్ కమిటీ సభ్యులుగా నియమించడం సంతోషకరంగా ఉందని, తన పదవికి పూర్తి న్యాయం చేస్తానని నరేష్ కుమార్ తెలిపారు. కౌన్సిల్ మెంబర్ గా నియమించిన కేంద్ర ప్రభుత్వానికి, సహకరించిన సీనియర్ న్యాయవాదులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్.ఆర్.ప్రైమ్ పాఠశాలలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం

కరీంనగర్ టౌన్,డిసెంబర్23(తెలంగాణ పత్రిక)



జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా స్థానిక జ్యోతి నగర్‌లోని ఎస్.ఆర్. ప్రైమ్ పాఠశాలలో రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరి సత్యనారాయణ, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ ట్రైనింగ్, కరీంనగర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులే దేశానికి వెన్నెముకలని, వారి కష్టానికి సముచిత గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. వ్యవసాయం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని విద్యార్థులు చిన్నతనంలోనే రైతుల విలువలను తెలుసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల జోనల్ ఇంచార్జ్ శశిధర్, ప్రిన్సిపాల్ నాగ ప్రణవి మాట్లాడుతూ రైతుల జీవన విధానం,వ్యవసాయ ప్రాధాన్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అక్షర పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవం

ముధోల్:23డిసెంబర్(తెలంగాణ పత్రిక)



మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ అక్షర పాఠశాలలో మంగళవారం జాతీయ రైతు దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతు ల వేషధారణ వేశారు. తమ తల్లిదండ్రులు రైతులుగా ఎంతో కష్టపడి దేశ ప్రజలకు కడుపు నిండా అన్నం పెట్టే గొప్పవారని తెలియజేశారు. రైతుల ఇంట్లో మేము జన్మించడం చాలా సంతోషమని పేర్కొన్నారు. జై జవాన్... జై కిసాన్ అను నినాదాలతో పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల నాటకాలను, పాటలను, సాంస్కృతిక కార్యక్రమాలతో ఆలరించారు. సమీప ప్రాంతంలోని రైతుల దగ్గరికి వెళ్లి వారు పడే కష్టాలు, నష్టాలను అడిగి తెలుసుకుని రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు పాఠశాల ఆవరణలో చిన్న చిన్న మొక్కలను నాటి రైతుగా మారారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సుభాష్ మాట్లాడుతూ ఇటు ప్రకృతి అటు ప్రభుత్వం పై గంపెడంత ఆశలతో పంటలను పండించి ప్రజల ఆకలి తీరుస్తున్న రైతన్నలకు రైతు పండుగ శుభాకాంక్షలు అని అన్నారు. భారతదేశపు రైతుల విజేతగా గుర్తింపు పొందిన మన దేశ 5వ ప్రధానమంత్రి చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ఈ జాతీయ రైతు దినోత్సవం జరుపుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## నన్ను సర్పంచ్ గా గెలిపించినందుకు మాందాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటా

-అశ్విని సంగమేశ్వర్ పాటిల్ మాందాపూర్ సర్పంచ్

తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ : డిసెంబర్23:-



నూతన ఎలక్షన్లో నన్ను అధిక మెజార్టీతో గెలిపించిన మాదాపూర్ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని ఊరి అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎవరికి ఏ కష్టం వచ్చినా తన కష్టంగా భావించి ముందుంటానని గ్రామంలో అక్షరాస్యతను పెంచుతానని నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన నా గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అశ్విని సంగమేశ్వర్ పాటిల్ సర్పంచ్ గారు తెలంగాణ పత్రిక ద్వారా తన ఊరి ప్రజలకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## నిజం సుగర్ ఫ్యాక్టరీ ముందు నల్ల బ్యాచులతో కార్మికుల నిరసన

తెలంగాణ దినపత్రిక : డిసెంబర్ 23. బోధన్ మండలం :



ఆసియా ఖండంలో కెల్లా అతిపెద్ద నిజాం షుగర్ ఫ్యాక్టరీని 2015 సంవత్సరంలో మూసివేశారు మూసివేసి నేటికీ పది సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా యూనియన్ నాయకులు ఉపేందర్ మాట్లాడుతూ మంగళవారం రోజు 23 డిసెంబర్ 2025 న కార్మికుల లందరు నల్లా బ్యాడ్జ్ లతో ధరించి ప్రధాన గేటు నిరసన తెలియజేస్తూ బ్లాక్ డే గా గుర్తించారు. దీన్ని పురస్కరించుకొని బోధన్ ప్రజలందరూ వ్యాపారులు పత్రిక మిత్రులు రాజకీయ నాయకులు అందరూ సహకరించ వలసిందిగా కార్మిక నాయకులు కోరినారు . ఈ యొక్క బోధన్ ఫ్యాక్టరీ తో పాటు మెదక్ మెట్పల్లి ఫ్యాక్టరీలను అభివృద్ధి బాటలో నడుస్తున్న ఫ్యాక్టరీలను అకారణంగా గోకరాజు మేనేజ్మెంట్ గత ప్రభుత్వం కలిసి మూసివేశారు. గత పది సంవత్సరాల నుండి పనిచేసిన కార్మికులకు వేతనాలు ఉద్యోగ బెనిఫిట్ ఇవ్వలేదుని కార్మికులకు అన్యాయం చేశారని తెలియజేశారు..తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఈ రెండు సంవత్సరాల లో కార్మిక నాయకులు ప్రజావాణికి నాలుగు సార్లు వినతి పత్రాలు తో కాంగ్రెస్ ప్రభుత్వ నాయకుల చుట్టూ తిరిగిన ప్రభుత్వ పాలకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోవడం లేదుని తెలిపారు.ఈ కార్యక్రములో కార్మిక సంఘాల నాయకులు బాలకృష్ణ ఎమ్. శ్రీనివాస్, దాస్, తదితరులు పాల్గొన్నారు

## ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలి

-సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక




ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 27న నిర్వహించనున్న కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బి. నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళవారం పటాన్ చెరు పట్టణంలోని ఆర్‌హెచ్‌సీ (=ఎజ) వద్ద ఆశ వర్కర్లు ధర్నా నిర్వహించి, అనంతరం మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ, ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం కింద నెలకు రూ.18,000 చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్న ఆశ వర్కర్లకు ఇప్పటికీ ఉద్యోగ భద్రత కల్పించకపోవడం దురదృష్టకరమని అన్నారు. అందుకే ఆశ వర్కర్లందరినీ వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. గత అనేక సంవత్సరాలుగా లెప్రసీ సర్వేలు, సంక్షేమ పథకాల అమలులో కీలకంగా పనిచేస్తున్నా, వాటికి సంబంధించిన బిల్లులు, భత్యాలు చెల్లించకపోవడం అన్యాయమన్నారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో విధులు నిర్వహించిన ఆశ వర్కర్లకు ఇప్పటికీ పారితోషికాలు చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆశ వర్కర్లకు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆశ వర్కర్ల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు స్వప్న, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ కి సీనియర్ ఎస్పీగా పదోన్నతి

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,23 (తెలంగాణ పత్రిక):







మెదక్ జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ కి సీనియర్ ఎస్పీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఈ రోజు మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్ ఎస్పీ కి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే డీఎస్పీలు నరేందర్ గౌడ్, సుభాష్ చంద్ర బోస్,ప్రసన్న కుమార్,రంగా నాయక్, సీఐలు, ఎస్సైలు మరియు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వీరన్నపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

-సర్పంచ్ గా కడారి రామకృష్ణ యాదవ్,ఉప సర్పంచ్ గా నూనె రాఘవేందర్ యాదవ్.

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి నియోజకవర్గం)



రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వీరన్నపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కడారి రామకృష్ణ యాదవ్ ప్రత్యర్థి అభ్యర్థి పై 125 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వీరన్నపల్లి ఉపసర్పంచ్ గా నూనె రాఘవేందర్ యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూనె రాఘవేందర్ యాదవ్ వార్డు సభ్యునిగా 10 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సర్పంచ్, ఉప సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు తెచ్చి వీరన్నపల్లి గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,మాజీ ప్రజా ప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్వసభ్య సమావేశం



మల్లాపూర్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో నూతనంగా కొలువుదిరిన గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు మంగళవారం మొట్టమొదటి సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డుల్లో నెలకొన్న ప్రధాన సమస్యల పరిష్కారానికి పాలకవర్గ సభ్యులందరూ సమిష్టిగా కలిసి కృషి చేస్తామని తెలిపారు. ఇక్కడ ఈ ఓ శ్రీనివాస్, ఉప సర్పంచ్ గడ్డం సోమరెడ్డి, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

**-ఘనంగా భీమారం సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ప్రమాణస్వీకారం**

తెలంగాణ పత్రిక భీమారం (డిసెంబర్ 23)

సోమవారం భీమారం మండల కేంద్రంలో భీమారం సర్పంచ్ చెక్కపల్లి స్వాతి-సంజీవ్, ఉప సర్పంచ్ దమేరా పరమేశ్వర్ రావు, వార్డు సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిధిలుగా వచ్చిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్, సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు శాలువా కప్పి నూతన పాలకవర్గం కి శుభాకాంక్షలు తెలియజేస్తూ, భీమారం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తాను అని తెలియజేశారు. కొత్తగా కొలువుదీరిన పంచాయతీ పాలకవర్గం గ్రామంలో నెలకొన్న సమస్యలపై పట్టు సాధించి సమిష్టి కృషితో అభివృద్ధి చేయాలని సూచిస్తూ అవసరమైతే తనకు కూడా తెలియజేయాలని కోరారు. తదనంతరం సర్పంచ్, వార్డు సభ్యులు పంచాయతీ కార్యాలయంలో పూజలు నిర్వహించి వారికి కేటాయించిన సీట్లలో కొలువుదీరారు. తదనంతరం భీమారం గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మి ప్రమాణ స్వీకారానికి సంబంధించిన పత్రాలపై సంతకాలు తీసుకొని, నూతన పాలకవర్గం సాధారణ సమావేశం మరియు హాజర్ రిజిస్టర్లో సంతకాలు నమోదు చేయించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో పలువురు సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను




సత్కరించి వారి అభిమానాన్ని చాటారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామస్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

**-బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని గాయత్రి ఫంక్షన్ హాల్ లో జాతీయ రైతు దినోత్సవ వేడుకలను బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనసభ్యులు కాంగ్రెస్ సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం గ్రామ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్సాగౌడ్ హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి వెన్నుముక రైతు అని,అన్నం పెట్టడం కోసం అ హర్నిశలు కృషి చేసే రైతన్నకు కోటి వందనాలు పేర్కొన్నారు.



సైనికులు దేశానికి కాపాడే బాధ్యత తీసుకుం టే.. రైతు దేశాని కి అన్నం పెట్టే గొప్ప బాధ్యతను తీసుకోవడం గర్వించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్కిరెడ్డి కమలాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య వార్డు మెంబర్లు



ఎగదండి స్వామి చిలక ప్రశాంత్ కరువారి శంకర్ అక్క పెల్లి శిరీష అక్కపెల్లి లత ఎగదండి అర్జున్ ఈరబోయిన నరేష్ బ్రహ్మకుమారిస్ సుకన్య లలిత పద్మ విజయ శారద తులసి సుజాత తో పాటు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా తృటిలో తప్పిన పెను ప్రమాదం





జహీరాబాద్ ప్రతినిధి డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)

జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహిర్ మండలం కోహిర్ ఎక్స్ రోడ్ జాతీయ రహదారి 65 సమీపంలో మంగళవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం సంభవించింది ముంబై నుంచి హైదరాబాద్ వెళ్తున్న డాల్ఫిన్ ట్రావెల్స్ బస్సు మరో వాహనాన్ని ఓవర్టేక్ చేసే క్రమంలో అదుపుతప్పి రోడ్డు పక్కన లోయలో పడిపోయింది సమాచారం అందుకున్న టోల్ సిబ్బంది హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని పోలీసులతో కలిసి సహాయక చర్యలు చేపట్టారు బస్సులోని ప్రయాణికులను అత్యవసర ద్వారం గుండా సురక్షితంగా బయటకు తీశారు ఒకరికి తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు దీంతో ప్రయాణికులు టోల్ ప్లాజా సిబ్బందిని మరియు పోలీసులను అభినందించారు ఈ ప్రమాదంలో ఇలాంటి ప్రాణ నష్టం జరగలేదు కాబట్టి ఇకనైనా రవాణా శాఖ సిబ్బంది ట్రావెల్స్ యజమాన్యంపై తగు చర్యలు తీసుకోవాలి ప్రయాణికులు ప్రయాణించాల్సిన



బస్సులో సరుకుల అధిక లోడ్ రవాణా చేయడం వల్ల తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి ప్రమాదాలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా అధికారులు తనిఖీలు చేపట్టి వదిలేస్తున్నారు దీనిపై పై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలి

## సందయ్య మెమోరియల్ ట్రస్ట్, ఆర్ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ







శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక డిసెంబర్ 23.

శేర్లింగంపల్లి జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఆలే ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా అందజేత, పట్టుదలతో శ్రమించి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారు- కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీద విద్యార్థులకు ఎల్లప్పుడు మా ట్రస్టు సేవ చేయడానికి ముందంజలో ఉంటుంది- బిక్షపతి యాదవ్ ట్రస్ట్ చైర్మన్, మా ట్రస్టు ద్వారా అందించే స్టడీ మెటీరియల్ వినియోగించి చదివితే ఉత్తీర్ణత శాతం పెరిగి, విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తారు.రవికుమార్ యాదవ్ ట్రస్ట్ సెక్రటరీ,పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా ఆర్ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నిపుణుమైన ఉపాధ్యాయుల సలహాలు సూచనలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా ఫౌండేషన్ చైర్మన్ రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో అందజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లింగంపల్లి జడ్. పి. హెచ్. హైస్కూల్, బాలికల పాఠశాలలో దాదాపు 400 మంది విద్యార్థిని ,విద్యార్థులకు పార్లమెంటు సభ్యులకు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేశారు, ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రాజకీయరంగంలో ఎంతోమంది పేదవారికి సహాయ సహకారాలు అందించిన బిక్షపతి యాదవ్ కుటుంబం విద్యారంగంలో కూడా వారికి తోచిన సహాయం ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని, వారు ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి, వారి యొక్క కుటుంబానికి మంచి పేరు తీసుకొస్తారని సదుద్దేశంతో ఈరోజు ఉచితంగా పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం అభినందించే విషయం అని తెలిపారు. అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులచే రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా తయారు చేయించిన గైడ్స్ ని విద్యార్థిని విద్యార్థులు బాగా సద్వినియోగపరచుకుంటారని కోరుకుంటూ, భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు తీసుకొని ట్రస్టు సేవలు అందిస్తామని సభాముఖంగా తెలుపుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఆర్థికంగా వెనుకబడిన వారికి పై చదువుల కోసం మా ట్రస్టు ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని ట్రస్ట్ యాజమాన్యం బిక్షపతి యాదవ్ , రవికుమార్ యాదవ్ విద్యార్థిని ,విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుభాష్ చంద్ర రెడ్డి, బల్వంత్ రెడ్డి, నాయకులు బుచ్చిరెడ్డి ,వసంత్ యాదవ్, ఎల్లేష్, రామరాజు, కేశవ్, మనోహర్, లక్ష్మణ్, కిషోర్ ,రాజు శెట్టి, శ్రీనివాస్ రెడ్డి ,రామ్ రెడ్డి, సునీల్ రెడ్డి, హనుమంతు నాయక్ ,గోపాల్ రావు, సీతారామరాజు, వెంకటేష్ ,నర్సింగ్ రావు ,రాజేష్ గౌడ్, గణేష్, జితేందర్, వినోద్ యాదవ్ ,సోమయ్య, బాబు , వీరు యాదవ్ ,రాము, శ్రీనివాస్, వేణు, అజయ్, పద్మ, విజయలక్ష్మి, జ్యోతి, లక్ష్మీ ,భాగ్యశ్రీ, మీనమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ముత్యంపేటలో పశు వైద్య శిబిరం



మల్లాపూర్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖ అధ్వర్యంలో గొర్రెలు, మేకల్లో ఉచిత నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని ముత్యంపేట గ్రామ సర్పంచ్ తెలు నరేష్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ముత్యంపేట్ పశువైద్యుడు డాక్టర్ అశోక్ మాట్లాడుతూ బాహ్య పరన్నా జీవులు పిడుదులు, గోమార్లు, పేలు, మిన్నల్లులు ఇవి జీవాల చర్మాన్ని కుడుతూ, రక్తాన్ని పీలుస్తూ, జీవాలకు రక్త హీనత కలిగి జీవాలు నీరసించి పోతాయి. వ్యాధి నిరోధక శక్తి తగ్గిపోయి అనేక రోగాలకు కారణమవుతాయి. అంతర పరాన్న జీవుల విషయానికి వస్తే, పొట్ట జలగలు, కార్జపు జలగలు, రక్తపు జలగలు అనేవి ముఖ్యమైనవి.అంతర పరాన్న జీవులు జీవాల శరీరం లోని ముఖ్య భాగాలలో, అవయవాలలో నివసిస్తాయి.అందువలన జీవాలలో ఎదుగుదల కుంటుపడుతుంది. తరచుగా ఎదో ఒక వ్యాధికి గురి అవుతూ ఉంటాయి. రోగాలను తట్టుకునే శక్తి తగ్గిపోతుంది. మేత సరిగా మేయలేవు. జీవాలు బరువు కోల్పోతాయి..కాబట్టి మాంసం దిగుబడి తగ్గిపోయి పెంపకం దారులకు ఆర్థికంగా రావలసినంత ఆదాయం రాదు కాబట్టి ప్రతి 3 నెలల పైబడిన గొర్రెలు మేకలకు నట్టల మందులు వేయించాలని రైతులకు అవగాహన కల్పించడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ అశోక్,సహాయక సిబ్బంది ఇక్బాల్, రవీందర్, సాయన్న, పంచాయితీ కార్యదర్శి అబ్దుల్ మోబిన్, ముత్యంపేట గ్రామ ఉపసర్పంచ్ వంగ పోతయ్య, కరోబార్ శ్రీనివాస్, రోడా శ్రీనివాస్ రైతులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ రోడ్ గుంతలు పూడ్చిన గుండంపల్లి సర్పంచ్



మల్లాపూర్ డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి నూతన సర్పంచ్ డప్పుల పద్మా నరసయ్య మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా ఉందని మొదటి పనిగా ఆ గుంతలు పూడ్చడం జరిగింది ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నారాయణరెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య , శ్రీనివాస్, సోమయ్య, నత్తిరామ్, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి, నాసం తిరుపతి, గంగాధర్, విజయ్ అంజయ్య నరేష్ రాములు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడిజిల్లా ఖోఖోటీంకు ఎంపికైన అనిల్.

జనగాం జిల్లా కొడకండ్ల , డిసెంబర్ 23( తెలంగాణ పత్రిక)



:మండలంలోని ఏడునూతుల జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 9 వ తరగతి చదువుతున్న సీహెచ్ అనిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో టీంకు ఎంపికైనట్లు పీడీ జి.సంధ్య తెలిపారు. వరంగల్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో మంగళవారం జరిగిన ఖోఖో పోటీల్లో జనగాం జిల్లా తరపున పాల్గొన్న సీహెచ్. అనిల్ ప్రతిభ కనబరిచి ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో టీం ఎంపికయ్యాడని వివరించారు. ఈనెల 30 న వికారాబాద్ తాండూరులో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొననున్నాడని ఆమె తెలిపారు. అనిల్ ను ప్రధానోపాధ్యాయుడు యాంకయ్య, భాస్కర్ తదితరులు ఉపాధ్యాయులు అభినందించారు.

# బండారి రాములకు మాతృ వియోగం

**- పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు**

దేవరుపుల డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక):



దేవరుప్పుల మండలం పెద్ద మాదూర్ గ్రామ బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు బండారి రాములు మాతృమూర్తి బండారు భీరమ్మ అనారోగ్యంతో సోమవారం రాత్రి తుదిశ్వాస విడిచింది. ఈ నేపద్యంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ మంగళవారం బీరమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా శ్రీకాంత్ గౌడ్ తో పాటు మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేష్, గ్రామ సర్పంచ్ పానుగంటి గిరి, మండల ఉపా ధ్యక్షుడు ఉమేష్ లు ఈ సందర్భంగా రాములు తో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# భీమ్రావ్ పల్లిలో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



నార్సింగి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండలం భీమ్రావపల్లిలో జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్ఎం సెహగల్ ఫౌండేషన్,హెచ్ డీ ఎఫ్ సి బ్యాంక్ పరివర్తన్ సహకారంతో రైతుల కోసం అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. పంటల నిర్వహణ, సూక్ష్మ పోషకాల వినియోగంపై రైతులకు క్విజ్ పోటీలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన పెంపొందించుకోవాలని నిర్వాహకులు సూచించారు. ఈ సందర్భంగా గ్రామంలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్‌లను వార్డు సభ్యులు ను ఘనంగా సన్మానించారు. గ్రామాభివృద్ధి మరియు రైతు సంక్షేమానికి వారి కృషిని ప్రశంసించారు. ఈ వేడుక రైతుల కృషిని గౌరవిస్తూ వ్యవసాయంపై అవగాహన పెంచే వేదికగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యస్.ము సెహగల్ ఫౌండేషన్ తరపున కృషి సఖీలు,ఇన్స్టిట్యూషనల్ బుల్డింగ్ స్పెషలిస్ట్ విజయ ఎంఐను స్పెషలిస్ట్ ప్రజ్ఞ, ఫీల్డ్ అసిస్టెంట్ విక్రాంత్, మిథిలేష్,అగ్రి స్పెషలిస్ట్ మణిదీప్,లైవ్ స్టాక్ రాఘవేందర్,గ్రామ సర్పంచ్,ఉప సర్పంచ్,వార్డు సభ్యులు గ్రామ రైతులు,రైతు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీవర్ డైవర్షన్ పనులు పూర్తి చేయాలి

**-ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక



నాచారం ఎర్రగుంట లోని పటేల్ కుంట చెరువు పక్క నుండి సుమారు మూడు సంవత్సరాల క్రితం ఒక కోటి 80 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సివర్ డైవర్షన్ పైప్ పనులు దాదాపు 80% పూర్తిచేసి మధ్యంతరంగా నిలిపివేయడం జరిగిందిఇదే విషయమై ఇరిగేషన్ ఎస్ ఈ పార్వతీశ్వరరావు తో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి సమావేశమై పైప్ లైన్ విషయమై చర్చించడం జరిగింది తొందరలోనే మిగిలిన పనులు పూర్తిచేసి పైప్ లైన్ ఉపయోగం లోకి తేవాలని సూచించడం జరిగింది ఈ పైప్ లైన్ పనులు పూర్తి అయితే చెరువులోకి మురుగునీరు వ్యర్థ రసాయన కాలుష్య జలాలు మురుగునీరు రాకుండా ఉంటాయి దీనివల్ల చెరువు లోపల గుర్రపు డెక్క పెరగకుండా ఉంటుంది దీనివల్ల నాచారంలో దోమల సమస్య తీరుతుందని తెలియజేయడం జరిగింది సానుకూలంగా స్పందించిన ఎస్ ఈ తొందర్లోనే పనులు పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు

# సఖి కేంద్రం సేవలపై జూనియర్ సివిల్ జడ్జి జానకి పర్యవేక్షణ



జగిత్యాల జిల్లా,(తెలంగాణ పత్రిక) ధర్మపురి, డిసెంబర్ 23

ధర్మపురిలోని సఖి కేంద్రాన్ని జూనియర్ సివిల్ జడ్జి జానకి పర్యవేక్షించారు. తేజస్ ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి కేంద్రం సేవలు, సిబ్బంది నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జడ్జి జానకి మాట్లాడుతూ, సమస్యలు ఎదురైనప్పుడు సామరస్యపూర్వకంగాపరిష్కరించుకునేదిశగా ఋందుకెళ్లాలని,అవసరమైతే న్యాయసదుపాయాలనువినియోగించుకోవాలని సూచించారు. సమాజంలో స్త్రీ పాత్ర అత్యున్నతమైనదని, మహిళలు తమ సమస్యలపై స్వయంగా శ్రద్ధ వహిస్తూ పరిష్కార మార్గాలు అన్వేషించాలని పేర్కొన్నారు. జిల్లా సంక్షేమ అధికారి డా. బి. నరేష్ మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి జానకి,జిల్లా సంక్షేమ అధికారి డా. బి. నరేష్,జగిత్యాల డీసీపీఓ హరీష్,సఖి సెంటర్ అడ్మిన్ కే. లావణ్యతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు అర్ధ రహితం కేసిఆర్ అంటేనే కాంగ్రెస్ కు వణుకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోంది?

**: కంచర్ల రవి గౌడ్**

సిరిసిల్ల ప్రతినిధి, డిసెంబర్ 23, తెలంగాణ పత్రిక



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిపై రాష్ట్ర మంత్రులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కంచర్ల రవి గౌడ్ స్పష్టం చేశారు. మంగళవారం సిరిసిల్ల తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ని చూసి ఈ ప్రభుత్వం ఎందుకు భయపడుతోందో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మాట్లాడిన మాటల్లో ఒక్కటి కూడా అసత్యమైతే ప్రభుత్వం ధైర్యంగా ఖండించాలని సవాల్ విసిరారు. తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై నోరు మూసుకోవడం అత్యంత దురదృష్టకరమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. చావు నోట్లో తల పెట్టి, గన్నుల మధ్య తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహానాయకుడిపై మాట్లాడే అర్హత ఈ ప్రభుత్వానికి లేదని కంచర్ల రవి గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీలు ఎక్కించిన చరిత్ర ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్క హామీ కూడా అమలు కాకపోతే ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ప్రభుత్వం వెంటాడుతుందని హెచ్చరించారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించిందని, అదే విజయమే కాంగ్రెస్ ప్రభుత్వానికి వణుకు పుట్టిస్తోందని వ్యాఖ్యానించారు. అందుకే కేసీఆర్ పై అనవసర ఆరోపణలు, నిందలు చేస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఆరెల్లి వినయ్ కుమార్, మీనవేని రాకేష్ నాయక్, యశ్వంత్సాదుల శేఖర్, బూర విక్రమ్, గౌతమ్, జస్వంత్, వర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలను ఉల్లంఘించి పట్టపగలే ఇసుకను డంపింగ్ చేస్తున్న ఇసుక క్వారీలను రద్దు చేయాలి

**-ఆదివాసి సంఘాలు మండల తాసిల్దారకు వినతి.**

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 23



ములుగు జిల్లా వెంకటాపురం మండల తహసిల్దార్ కి ఆదివాసి సంఘాల నాయకులు తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘ రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్ర రావు గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధబోయిన సర్వేశ్వరరావు గోండ్ వాన సంక్షేమ పరిషత్ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి కూచింటి చిరంజీవి తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చింత సోమరాజు వినతి పత్రం సమర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో గిరిజన సహకార సంఘాల సొసైటీలకు ఒంటిచింతల అబ్బాయి గూడెం మొర్రవానిగూడెం వీరభద్రవరం గ్రామాలకు ఇసుక క్వారీలు మంజూరు ఆయన పీసా చట్ట నిబంధన ప్రకారం స్థానిక ఆదివాసులకు ఉపాధి కల్పించాలని బైలా నిబంధనలు తెలుపుతున్న అందుకు విరుద్ధంగా రేజింగ్ కాంట్రాక్టర్లు అధికారుల అండదండలతో పట్టపగలే భారీ యంత్రాలతో ఇసుకను నిబంధనకు విరుద్ధంగా డంపు చేస్తున్నారు అట్టి విషయంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించట్లేదు స్థానికంగా రెవెన్యూ అధికారులు నిద్ర వ్యవస్థలో ఉండడం వల్లనే అక్రమ గ్రావెల్ గాని అక్రమ ఇసుక డంపింగ్ గాని నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు గిరిజన సహకార సొసైటీలకు మంజూరైన ఇసుక క్వారీలను బైల ప్రకారం నిర్వహించే విధంగా జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని అలాగే చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా ఇసుకను డంపింగ్ చేస్తున్న ఇసుక కోరీలపై విచారించి తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు అధికారులు స్పందించని పక్షాన ఆదివాసి సంఘాల నుండి అక్రమ ఇసుక క్వారీలను అడ్డుకుంటామని వారన్నారు ఈ కార్యక్రమంలో తాటి లక్ష్మణరావు పూనెం మునేశ్వరరావు ఉండం రామచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మెన నూతన సర్పంచ్ కు భారత రాజ్యాంగ బుక్కు అందజేత

కథలాపూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 23



జగిత్యాల జిల్లా కథలాపురం మండలం బొమ్మెన గ్రామ అభివృద్ధి కోసం ఎన్నికైనటువంటి నూతన సర్పంచ్ చిందం సుధాకర్ కు భారత రాజ్యాంగ పట్టాను నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు ఉమేష్ మహారాజ్ మంగళవారం రోజు అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే విగ్రహాన్ని నిర్మించాలని విన్నవించారు గ్రామ అభివృద్ధి కోసం ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎటువంటి సమస్యలు ఉన్న బొమ్మెనను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని మీరందరూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తూ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసినటువంటి భారత రాజ్యాంగం పట్టాను అందించడం జరుగుతుందని అందులో విలువలు హక్కులు స్వేచ్ఛ సమానత్వం తెలియజేస్తూ ఇక మీదుగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు అందజేసే విషయంలో మీరందరూ కూడా విజయవంతులుగా ఉండాలని అలాంటి శ్రేయస్సులను కోరుకునే ఒక వ్యక్తిగా సైనికుడిగా సహాయ సహకారాలు అందిస్తానని కోరుకుంటూ భారత రాజ్యాంగ పట్టాను అందజేయడం జరిగిందని ఉమేష్ మహారాజ్ తెలిపారు.

# కానిస్టేబుల్ శీలం కమలాకర్ కుటుంబానికి ఆర్థిక సాయం

కోదాడ : డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)



ఇటీవల రోడ్డు ప్రమాదంలో చనిపోయిన గుడిబండ గ్రామానికి చెందిన కానిస్టేబుల్ శీలం కమలాకర్ కుటుంబ సభ్యులైనా తల్లి మరియు సోదరి లకు మానవత్వ దృక్పథం తో గుడిబండ గ్రామంలోనీ పోలీసు శాఖ చెందిన వివిధ హోదాల లో ఉన్నటు వంటి అధికారులు 65000/ – ల నగదును గ్రామ మొట్ట మొదటి యస్ఐ ( రిటైర్డ్) పులి వెంకటేశ్వర్లు, ప్రసన్నకుమారి, ఎస్.కె మదర్ సాబ్,కాలేతిర్ప తిరుపయ్య, ఊదర వెంకటరత్నం ల ద్వారా ఈరోజు అందజేసినారు, ఈ సందర్భం గా పులి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామములోనీ పోలీసుడిపార్ట్మెంట్ వారి కుటుంబ సభ్యులకు ఎటువంటి ఆపద, అవసరం ఉన్న ఎల్లావెళ్ళా గ్రామ పోలీసు అధికారులు అందరూ కలిసి కట్టుగా ఉండి సేవ చేయాలని పిలుపు నిచ్చారు కమలాకర్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిడిపార్ట్మెంట్ పరంగా రావలసిన బెనిఫిట్స్ ను త్వరగా వచ్చేటట్లు ఎస్పీ నీ కలిసి తన వంతు గా కుటుంబ పరిస్థితి తెలియజేస్తామన్నారు, ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

# పదవి ముఖ్యం కాదు గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తా

**-గ్రామ అభివృద్ధి కి పార్టీలకు అతీతంగా ఐక్యమత్యంగా పని చేద్దాం**

**-కాపుగల్లు సర్పంచ్ దొంతగాని అప్పారావు**

కోదాడ: డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక)





కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డ్ నెంబర్లు సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయము నందు ప్రత్యేక అధికారి సమక్షంలో ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ తో పాటు వార్డ్ మెంబర్స్ లు ప్రమాణ స్వీకారం నిర్వహించినారు . ఈ సందర్భంగా సర్పంచ్ అప్పారావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా గ్రామ అభివృద్ధికై ఐక్యమత్యంగా గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యంగా పనిచేస్తామని గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు తమపై నమ్మకంతో గెలిపించినందుకు గ్రామ ప్రజలకు సర్పంచ్ , ఉప సర్పంచ్,మరియు వార్డ్ మెంబర్లు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాద వితరణ

ఆమనగల్లు డిసెంబరు 23 తెలంగాణ పత్రిక





అయ్యప్ప కొండ హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వాములకు ఆచార్య గురుస్వామి రక్షణ దళం శ్రీశైలం, రాము, శ్రీనివాస్, మహేష్ లు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ లో అయ్యప్ప కొండ క్షేత్రం లో గురుస్వామి ఆచారీ ఆధ్వర్యంలో అయ్యప్ప పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి ఆచారి మాట్లాడుతూ మాల ధారణ చేసిన అయ్యప్ప భక్తులు కఠిన నియమాలతో దీక్ష చేస్తారన్నారు. ఉభయాష్టమ సంధ్యలలో స్వామికి పూజలు చేస్తూ ఏక భుక్తమ్ తింటూ మండల కాలం దీక్ష కొనసాగిస్తారన్నారు. మండల కాలం దీక్ష చేసి ఇరుముడితో శబరి కొండకు బయలుదేరీ ఆ అలంకార ప్రియుడైన హరి హర సుతుడు మణికంఠునికి అప్పజెప్తారన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప కొండ అయ్యప్ప స్వాములు, శివ స్వాములు భక్తుల తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001.

# మండలంలోని రైతులు యూరియా కోసం ఇబ్బంది పడవలసిన అవసరం లేదు

**-ఇకనుండి గ్రామానికే యూరియా.......**
**-మండల వ్యవసాయ అధికారి శ్యామ్......**

నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక

యూరియా కోసం రైతులు ఆందోళన చెందొద్దని మండల వ్యవసాయ అధికారి శ్యామ్ తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి శ్యామ్ మాట్లాడుతూ దుగ్గొండి మండలం రైతులకు తెలియజేయునది మండల పరిధిలో ఉన్న సహాయ సహకార సంఘాల లో యూరియా అందుబాటులో ఉంది రైతులు ఆందోళన చెందవద్దు, ఇకనుండి ప్రతి రైతుకు రభి సీజన్ కు యూరియా సరిపడా అందుతుందని తెలిపారు. వరి నాటు వెయ్యడానికి నెల రోజులు సమయం ఉంది . మీకు అవసరం లేకుండా పక్క రైతుల కోసం మీ తోటి రైతులను ఇబ్బంది పెట్టద్దని . ఎవరికైతే రైతుల కు అవసరం ఉందో వారు మాత్రమే యూరియా తీసుకెళ్లాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. అలాగే ఇకనుండి సహాయ సహకార సంఘం పరిధిలో ఉన్న గ్రామాల రైతులు ఎక్కడికి వెళ్ళవలసిన అవసరం లేదని మీ గ్రామంలోనే ఎంతమంది రైతులు ఉన్నారో విస్తీర్ణాన్ని బట్టి ఎంత యూరియా అవసరం పడుతుందో మీ అవసర పరిమితిని బట్టి దిగుమతి చేస్తామని అన్నారు. పక్క సహకార సంఘానికి వెళ్లి తోటి రైతులను ఇబ్బంది పెట్టొద్దు మీరు ఇబ్బంది పడొద్దని అత్యవసర పరిస్థితిలో మాత్రమే మీ దగ్గరలో ఉన్న డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు మాత్రమే వెళ్లి తీసుకోవాలని రైతులకు తెలియజేస్తున్నాను....



# అటవీ సంపదపై కన్నేస్తే కఠిన చర్యలు: జన్నారం అటవీ శాఖ హెచ్చరిక

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్

అడవిని కాపాడటంలో రాజీ పడేది లేదని జన్నారం అటవీ అధికారులు మరోసారి నిరూపించారు. మంగళవారం మధ్యాహ్నం ఇందన్ పల్లి అటవీ సెక్షన్ పరిధిలో సాగుతున్న అక్రమ ఇసుక రవాణాకు అధికారులు అడ్డుకట్ట వేశారు.

**మెరుపు దాడి.. పట్టుబడ్డ ఇసుక ట్రాక్టర్**

జన్నారం అటవీ డివిజన్ అధికారికి అందిన రహస్య సమాచారంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ఇందన్ పల్లి అటవీ క్షేత్ర అధికారి పర్యవేక్షణలో సిబ్బంది హుటాహుటిన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో అటవీ ప్రాంతం నుండి నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్న ఒక ట్రాక్టరును అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అటవీ బీటు అధికారులు శ్రీనివాస్, తన్వీర్ పాషా మరియు బేస్ క్యాంప్ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొని వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు.

**పర్యావరణ సున్నిత ప్రాంతంలో అక్రమాలు చెల్లవు**

ఈ సందర్భంగా అటవీ క్షేత్ర అధికారి మాట్లాడుతూ.. పర్యావరణ పరంగా అత్యంత ప్రాధాన్యత ఉన్న “ఎకో సెన్సిటివ్ జోన్“ (సున్నిత ప్రాంతం) రక్షణ తమ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. అటువంటి ప్రాంతాల నుండి ఇసుకను తరలించడం వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని, ఇలాంటి పనులకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**వేటగాళ్లకు, కలప దొంగలకు గట్టి వార్నింగ్**

అటవీ శాఖ కేవలం ఇసుక అక్రమ రవాణాపైనే కాకుండా, వన్యప్రాణుల రక్షణ మరియు కలప దొంగతనాలపై కూడా ప్రత్యేక నిఘా పెంచింది. కలప స్మగ్లింగ్: అటవీ సంపదను కొల్లగొట్టి కలపను అక్రమంగా తరలించే వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. వన్యప్రాణుల వేట: మూగజీవాలను వేటాడితే జైలు శిక్ష తప్పదని, వేటగాళ్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు.

**సమాచారం ఇవ్వండి.. అడవిని కాపాడండి**



అడవి మనందరి ఆస్తి అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అధికారులు పిలుపునిచ్చారు. ఎక్కడైనా కలప రవాణా, ఇసుక అక్రమ తవ్వకాలు లేదా వన్యప్రాణుల వేట జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని భరోసా ఇచ్చారు.

# ఇసుక ఇతర ఖనిజాల అక్రమ రవాణా నివారించాలి

**-కామారెడ్డి జిల్లా కలెక్టర్**

కామారెడ్డి , డిసెంబర్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధ్యక్షతన మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఇసుక, ఇతర చిన్న ఖనిజాల పై జిల్లా సర్వే రిపోర్ట్ తయారీ, దాని ఆమోదము యొక్క స్థితి ఇసుక , ఇతర ఖనిజాల అక్రమ రావణను నియత్రించడానికి జిల్లాలో ముఖ్యమైన కూడలిలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి, గత డి ఎల్ ఎస్ సి లో ఉన్న అంశముల గురుంచి , మాగి, అచ్చంపేట్ (గ్రామాలు, నిజాంసాగర్ మండలము లో ఉన్న ఇసుక లభ్యత గురుంచి క్లుప్తంగా చర్చించారు. ఈ సమావేశములో అదనపు కలెక్టర్ విక్టర్ , సబ్ కలెక్టర్ కిరణ్మయి అడిషనల్ ఎస్పి నరసింహ రెడ్డి, నాగేశ్, సహాయ సంచాలకులు గనులు ,భూగర్భ శాఖా, భూగర్భ జల శాఖ , ఇతర సంబధిత కార్యాలయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# రైతు దినోత్సవం వేడుకలు- గ్రామీణ రైతు కు సన్మానం

కోదాడ : డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక)

పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో రైతు దినోత్సవం సందర్భంగా వెంకట్రామపురం గ్రామ రైతు ధనమూర్తి నీ ఎన్ జి సి ( నేషనల్ గ్రీన్ క్రాప్స్) టీం ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. భారతదేశంలో వ్యవసాయ సంస్కరణల న్యాయవాది, రైతు బాంధవుడు, భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీ చౌదరి చరణ్ సింగ్ జయంతి డిసెంబర్ 23 , కిసాన్ దివస్, జాతీయ రైతు దినోత్సవం కార్యక్రమంలోపాఠశాలఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ గారు పాల్గొని మాట్లాడినారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక రైతు, ప్రపంచంలో సాయం, కల్చర్ స్ఫూర్తి ప్రదాత, ఆరుగాలం కష్టపడి దేశ ప్రజలకు అన్నం పెడుతున్న అన్నదాతలు, రైతులను గౌరవించుకోవడం సన్మానించడం రైతుకు ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపినారు. సన్మాన గ్రహీత రైతు ధన మూర్తి మాట్లాడుతూ, రైతులు మట్టిని దైవంగా భావిస్తారు, పంటలను ప్రాణంగా ప్రేమిస్తారు, చెమటతో ఎండ వాన చలి తట్టుకొని పంటలు పండించి ప్రజలకు అన్నం పెడతారు, అలాంటి రైతులను పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు గుర్తించి గౌరవించి సన్మానించడం రైతుగా గర్వపడుతున్నానని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు వ్యవసాయ పనుల పట్ల అనుభవం గడించాలన్నారు. కార్యక్రమంలో ఎన్జిసి నిర్వాహకులు వీ . శ్రీనివాసరావు, ఎకో క్లబ్ విద్యార్థులు ఉపాధ్యాయులు లింగయ్య, పాండురంగ చారి, ఖాజామీయా, వేణు కుమార్ పాల్గొన్నారు.




# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**-హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-క్రైస్తవులకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఇంచార్జి కలెక్టర్**
**-క్రిస్మస్ సెలబ్రేషన్స్, విందు**

రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక డిసెంబర్ 23

ముందస్తు క్రిస్మస్ వేడుకలు సిరిసిల్లలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల పట్టణం బీవై నగర్ లోని బేతెస్థా బాప్టిస్ట్ చర్చి ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ సెలబ్రేషన్స్, విందు వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. క్రిస్మస్ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి రూ. రెండు లక్షలు మంజూరు చేసిందని వెల్లడించారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన చర్చీల్లో రంగులు, విద్యుత్ దీపాల అలంకరణకు రూ. 30 వేలు మంజూరు చేస్తుందని తెలిపారు. పండుగ నేపథ్యంలో ప్రేమ, సంతోషం పంచాలని పేర్కొన్నారు. అందరికీ ముందస్తుగా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, పలు చర్చిల ఫాదర్లు, క్రైస్తవులు పాల్గొన్నారు.





## దేవరుప్పుల నూతన తహసీల్దారుగా మహమ్మద్ అష్ఫాక్ అహ్మద్ బాధ్యతల స్వీకరణ

దేవరుప్పుల, డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక):



దేవ రుప్పుల మండల నూతన అష్ఫాక్ అహ్మద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మండల తహసీల్దార్ కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేసిన ఆడేపు అండాలు రెవెన్యూ డివిజనల్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు.

## మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలి

**-ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-సిరిసిల్ల మహాత్మాజ్యోతి బాపులే విద్యాలయంలో ఆకస్మిక తనిఖీ**



రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ పత్రిక డిసెంబర్ 23

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం ఇవ్వాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబాపులే విద్యాలయంలో ఇంచార్జి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టోర్ రూమ్ లో ఆహార సామగ్రి, కోడి గుడ్లు, కూరగాయలు పరిశీలించారు. మెనూ ప్రకారం చికెన్, మటన్, కోడి గుడ్లు ఇస్తున్నారా అని ఆరా తీశారు. పోషకాహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని వివరించారు. ఈ సందర్భంగా విద్యాలయంలో 6వ తరగతి విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులందరూ చదువు పై శ్రద్ధ పెట్టాలని, ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. తాము అనుకున్న ఉద్యోగాలు, ఉన్నత స్థానాలకు ఎదగాలని పిలుపు ఇచ్చారు. ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. విద్యాలయం ఆవరణ శుభ్రంగా ఉండాలని సూచించారు.

## పాఠశాల భూములను ఆక్రమణ దారుల నుంచి కాపాడాలి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి వినతి పత్రం



శేర్లింగంపల్లి నియోజకవర్గంలో తెలంగాణ పత్రిక డిసెంబర్ 23.

చేవెళ్ల పార్లమెంట్ శేర్లింగంపల్లి అసెంబ్లీ, కుకట్పల్లి మండల రెవెన్యూ పరిధిలోని, ఆల్విన్ కాలనీ డివిజన్లో సర్వేనెంబర్ 336 లో ఎల్లమ్మ బండ జడ్పీహెచ్ఎస్ పాఠశాల నిర్మాణం కోసం గతంలో నాలుగు ఎకరాల 20 గుంటల కేటాయించిన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణదారునుండి కాపాడాలని గత నెల 22న స్థానిక మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రం ఇచ్చి నెల గడిచిన ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోని విషయాన్ని ఈరోజు చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకురావడం జరిగింది. శ్రీ విశ్వేశ్వర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో షేరిలింగంపల్లి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ రవి కుమార్ యాదవ్ , బిజెపి సీనియర్ నాయకులు శ్రీ రామరాజు , శ్రీ రామిరెడ్డి , దానబోయిన నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఉత్తమ క్యాబినెట్ ట్రెజరర్ గా వెంపటి శబరి నాథ్

తెలంగాణ పత్రిక డిసెంబర్ 23.




వాసవి క్లబ్ ఉత్తమ క్యాబినెట్ ట్రెజరర్ గా సూర్యాపేట కు చెందిన వెంపటి శబరినాథ్ కు వరించింది. శుక్రవారం హైదరాబాద్ లో జరిగిన వాసవి క్లబ్ ఇంటర్ నేషనల్ ప్రోగ్రామ్ లో ఇంటర్ నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల రామకృష్ణ చేతుల మీదుగా శంషాబాద్ లో అందుకున్నారు. వెంపటి శబరి నాథ్ వాసవి క్లబ్ 104 ఏ లో గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి కి అన్ని తానై జిల్లాను సేవాకార్యక్రమములో ముందంజ లో ఉండి సేవలు చేసినందుకు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు శ్రేయోభిలాషులు శుభాకాంక్షలు తెలిపారు.

# కోర మండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి రైతు అవగాహన సదస్సు

**-టేరిటరీ మేనేజర్ కె. మహేందర్ రెడ్డి.**

**లక్షెట్టిపేట,డిసెంబర్ 23,తెలంగాణ పత్రిక:**



రైతులందరూ క్రిమిసంహారక మందులు పిచికారి సమయంలో భద్రత కిట్లను తప్పనిసరిగా ఉపయోగించాలి అని టేరిటరీ మేనేజర్ కె. మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని కోత్తూర్ గ్రామంలో రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని కొరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో క్రిమిసంహారక మందులపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా టేరిటరీ మేనేజర్ కె.మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.... రైతులందరికీ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. క్రిమిసంహారక పురుగుమందులు వాటి రకాల హానికరమైన వాటి గురించి వివరించారు. ఎరుపు పసుపు నీలం ఆకుపచ్చ రంగు చిహ్నాలు తప్పకుండా గుర్తించాలని వివరించారు. రైతులందరూ సురక్షితమైన, భద్రతా జాగ్రత్తల తో పిచికారీ చేయాలని తెలిపారు. హాజరైన రైతులందరికీ భద్రతా కిట్లైన గ్లోవ్స్.మాస్క్.స్పెడ్స్.కోట్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, కోరండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ ఎండిఎ గోల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు భూమి పూజ చేసిన సర్పంచ్



**కామారెడ్డి, డిసెంబర్ 23,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండల కేంద్రంలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం సర్పంచ్ సాత్విక భూమి పూజ చేశారునూతనంగా నిర్మించబడుతున్న ఇందిరమ్మ ఇండ్లను త్వరగా పూర్తిచేసుకుని ప్రభుత్వ నుండి వచ్చే సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఇందిరమ్మ ఇల్లు నిరుపేదల పాలిట వరంగా ఉన్నాయని ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు సుఖసంతోషమైన జీవితాన్ని గడపాలని సర్పంచ్ ఎదుల సాత్విక, ఉప సర్పంచ్ చందుపట్ల ప్రశాంత్,మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు ఇంద్రమ్మ కమిటీ ఇందిరమ్మ పోరా త్వరగా జరిగే విధంగా చూస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు బాలయేసు విద్యార్థుల "క్రిస్మస్ కిట్స్ పంపిణీ



**దేవరుప్పుల, డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక):**

క్రిస్మస్ పండుగల పురస్కరించుకొని మండల కేంద్రంలోని బాలయేసు ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు చుట్టుప్రక్కల గ్రామాలలోని నిరుపేద ప్రజలకు మంగళవారం (నిత్యవసర వస్తువులు)క్రిస్మస్ కిట్స్ పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా 53 గ్రామాల లోని నిరుపేద ప్రజలకు బాల యేసు పాఠశాల విద్యార్థుల సహకారం తో అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజు మాట్లాడుతూ క్రిస్మస్ సందర్భంగా మా పాఠశాల విద్యార్థుల సహకారంతో పేద ప్రజలకు నిత్యావసర వస్తువుల కానుక పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# టైక్వాండోలో ప్రతిభ చాటిన సన్ షైన్ విద్యార్థి

**చండూర్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 23**




టైక్వాండోలో బ్లాక్ బెల్ట్ టెస్ట్ నేషనల్ సెమినార్ లో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి సెమినార్ బెస్ట్ పార్టిసిపెంట్ అవార్డు పొందిన వెంకట సాయిని సన్ షైన్ పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న, అభినందిస్తూ మెమొంటోని బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఇండియన్ ఒలంపిక్ టైక్వాండో కమిటీ అడ్వైజర్ అయిన లి యాంగ్ యుంగ్ సమక్షంలో ప్రతిభ కనబరచడం గొప్ప విషయమని టైక్వాండో ద్వారా దేహదారుడ్యం మరియు మానసిక సంసిద్ధతను పెంపొందించుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ, రవికాంత్, వినయ్, లతీఫ్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మ్యూటేషన్ కోసం కలెక్టరేట్ మెట్లెక్కిన రైతు

**-అధికారుల తీరు సిగ్గుచేటని రైతు ఆవేదన**

**యాచారం డిసెంబర్ 23( తెలంగాణ పత్రిక ):-**

యాచారం మండలం,కొత్తపల్లి గ్రామస్తులు బండ వెంకటేష్ గ్రామంలో సర్వేనెంబర్ 354లో 1 ఎకరా 30 కుంటలు కొనుగోలు చేశారు.భూమి మ్యూటేషన్ చేయాలని దరఖాస్తు చేయగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ భౌతిక స్థానాన్ని పరిశీలించి రోజులు గడుస్తున్న మ్యూటేషన్ చేయకపోవడంతో తహసిల్దార్ని ప్రశ్నించారు.తాసిల్దార్ వద్ద తనకు న్యాయం చేయాలని మొరపెట్టుకోగా కలెక్టర్ వద్ద ఫిర్యాదు చేసిన ఫలితం ఉండదని అనడంతో దిక్కుతోచక సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ద్వారా ఫిర్యాదు చేశారు.స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్న రైతుల హక్కుల కోసం ఇంకా కలెక్టరేట్ చుట్టూ తిరగడం అధికారులు తీరుకు అద్దం పడుతుందని అన్నారు.ఇలాంటి అధికారులను కఠినంగా శిక్షించాలని ఆవేదన చెందారు.దేశానికి రైతు వెన్నుముకగా చెప్పడం వల్ల ఎలాంటి లాభం ఉండదని రైతులకు కలిగే హక్కులను బాధ్యతలను కాపాడే విధంగా అధికారులకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని అన్నారు.అధికారులు మాత్రం రైతులను ఇంకా వేధిస్తూనే ఉన్నారని ప్రభుత్వం ఇప్పటికైనా చొరవ తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు.ప్రజా ప్రభుత్వంగా



చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు మోసం చేస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశాడు.

# ఆటో రిక్షాల ద్వారా సురక్షితంగా గమ్యాలకు చేర్చాలి

**- ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**
**-విద్యార్థులు పాఠశాలలకు ఎలా వస్తున్నారో ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలి**
**-కామారెడ్డిజిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన**

**కామారెడ్డి ,డిసెంబర్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా ముందస్తు ప్రణాళికలతో యువత, విద్యార్థులు, ప్రజలలో అవగాహన కల్పించాలని మంగళవారం కామారెడ్డి జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ ట్రాన్స్ పోర్ట్ అధికారిని ఆదేశించారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాలో ఆటో రిక్షాల ద్వారా ప్రయాణించే ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని జిల్లా రవాణా అధికారికి కీలక సూచనలు చేశారు. ఆటో రిక్షాలలో పెద్దవారు ముగ్గురికి మించి ప్రయాణించరాదని, అలాగే పిల్లలు ఆరుగురికి మించి ఎక్కించకూడదని స్పష్టం చేశారు. వాహనాల ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే విధంగా ఉండాలని, డ్రైవర్లు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని ఆదేశించారు. ఆటో నడుపుతున్న సమయంలో డ్రైవర్ పక్కన ఎవరూ కూర్చుని ప్రయాణించరాదని హెచ్చరించారు. నిర్దేశించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించినా, అవసరమైన ధ్రువపత్రాలు లేకపోయినా సంబంధిత వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. అలాగే, విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలకు పంపే సమయంలో వారు సురక్షితంగా ప్రయాణిస్తున్నారా అనే విషయాన్ని గమనించాలని, పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు



పాఠశాలకు ఎలా వస్తున్నారు తెలుసుకోవాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రహదారి భద్రత నియమాల అమలుకు రవాణా శాఖకు సహకరించాలని కోరారు.

# పాలమూరు ప్రాజెక్టులపై కాంగ్రెస్ ద్వంద వైఖరి






**-సర్పంచ్ ఎన్నికలలో కాంగ్రెస్కు చుక్కలు చూపించాం**
**-ఎన్నిక ఏదైనా గెలుపు టీఆర్ఎస్ దే**
**-కేసుల చుట్టూ ముఖ్యమంత్రి పాలన**
**-దమ్ముంటే నాపై కేసులు పెట్టు సీఎంకు కేటీఆర్ సవాల్**
**-ఉమ్మడి నల్లగొండలో ఎంపిటిసి జడ్పిటి ఎన్నికల్లో సత్తా చాటుదాం: జగదీశ్ రెడ్డి**

**చండూర్ నల్గొండ డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక**

కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డ్ మెంబర్ల అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజాప్రతినిధులను అభినందించి సన్మానించారు.

**ముఖ్యమంత్రిపై కేటీఆర్ ఘాటైన విమర్శలు**

ముఖ్యమంత్రిని లక్ష్యంగా చేసుకుంటూ, ఆయన కేవలం కాలక్షేపం రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యమంత్రికి దమ్ముంటే, వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు వచ్చి ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోం మంత్రి కూడా ఆయనే కాబట్టి, ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు. ప్రజా ప్రయోజనాల కంటే కేవలం కేసుల చుట్టూనే ప్రభుత్వాన్ని తిప్పుతున్నారని, కేసీఆర్ గారు సాగునీటి ప్రాజెక్టులపై అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రజల దృష్టి మళ్లించడానికి నోటీసుల డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, రైతు బంధు వంటి హామీల అమలుపై ప్రజలు నిలదీస్తారనే భయంతోనే ముఖ్యమంత్రి ఇదంతా చేస్తున్నారని పేర్కొన్నారు. కృష్ణా నదీ జలాల విషయంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై మరియు రాష్ట్ర మంత్రుల అజ్ఞానంపై బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నల్లగొండ జిల్లా వేదికగా సాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిని వివరిస్తూ ఆయన ప్రభుత్వ తీరును ఎండగట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి నదీ జలాల అంశం పైన ఎలాంటి అవగాహన లేదని కేటీఆర్ అన్నారు.నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రులపై కేటీఆర్ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా సాగునీటి శాఖా మంత్రికి నీళ్లపై కనీస అవగాహన లేదని, ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు "నేను ప్రిపేర్ అయి రాలేదు, రేపు వచ్చి సమాధానం చెప్తాను" అని తప్పించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మరో మంత్రిని ఉద్దేశించి "వాటర్ లో నీళ్లు" అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు, సాగునీటి అవసరాలు తెలియని వారు అడ్డదారిలో అధికారంలోకి వచ్చి హుంకరిస్తున్నారని, అబద్ధాలు చెప్పి గందరగోళం సృష్టించడం తప్ప వీరికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. కృష్ణా జలాల్లో తెలంగాణ హక్కుల కోసం కేసీఆర్ గారు గర్జిస్తుంటే, దానికి సమాధానం చెప్పే దమ్ము ఈ ప్రభుత్వానికి లేదని కేటీఆర్ స్పష్టం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేస్తే, మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తి చేయలేక ఈ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. డీపీఆర్ (డీపీర్) పంపడంలో విఫలమవడమే కాకుండా, ప్రాజెక్టుల పరిధిని కుదిస్తూ తెలంగాణ ప్రయోజనాలకు గండికొడుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలు చేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని కేటీఆర్ విమర్శించారు. నామినేటెడ్ పద్ధతిపై ధ్వజం ఎత్తారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి ఎన్నికలకు వెళ్లకుండా, నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేస్తూ ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ఎన్నికలు పెడితే రైతులు తగిన బుద్ధి చెబుతారనే భయం ముఖ్యమంత్రిలో ఉందని ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయదారులు, కూలీలు ప్రభుత్వంపై తీవ్ర కోపంతో ఉన్నారని, ఆ ప్రభావం ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల ఫలితాల్లో స్పష్టంగా కనిపిస్తోందని కేటీఆర్ పేర్కొన్నారు.రైతు బంధు, కౌలు రైతులకు ఆర్థిక సాయం, రైతు కూలీలకు నెలకు వెయ్యి రూపాయల భరోసా వంటి హామీలను ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. ఈ వైఫల్యాల నుండి ప్రజల దృష్టిని మళ్లించడానికే కేసీఆర్ గారిపై నిరాధారమైన కేసుల లీకులు ఇస్తున్నారని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే.. రైతులకు మంచి చేశామన్న నమ్మకం ఉంటే.. దమ్ముంటే సహకార ఎన్నికలు పెట్టాలి అని నల్లగొండ వేదికగా కేటీఆర్ సవాల్ విసిరారు. ఎన్నికల నుంచి కాంగ్రెస్ ఎన్ని రోజులు తప్పించుకున్నా, ప్రజాక్షేత్రంలో ఆ పార్టీని నిలదీయడం ఖాయమని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సమ్మేళనంలో మాజీ మంత్రి మరియు సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, నాయకులు చెరుకు సుధాకర్, ఒంటెద్దు నరసింహా రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొని పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు.

# నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్**

మిర్యాలగూడ (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 23

మిర్యాలగూడలో విచ్చలవిడిగా నకిలీ డాక్టర్లు .. డాక్టర్లు గా చలామణి అవుతూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మిర్యాలగూడలో బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ మిర్యాలగూడ కి నిత్యం చుట్టుపక్క గ్రామాల నుండి అనారోగ్య సమస్యలతో పెద్ద సంఖ్యలో రోగులు మిర్యాలగూడ డాక్టర్లను సంప్రదిస్తూ ఉంటారు ఇది అదునుగా చేసుకొని కొంతమంది నకిలీ డాక్టర్లు ఆర్,ఎంపీ,ల ను అడ్డాగా చేసుకొని పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు ఇలాంటి నకిలీ డాక్టర్లపై వైద్యశాఖ కఠిన చర్యలు తీసుకోవడమే కాక ఐ,ఎం,ఏ కూడా నకిలీ డాక్టర్ల పై నిఘ ఉంచాలని ఆయన అన్నారు కొంతమంది నకిలీ డాక్టర్ల వల్ల నిజమైన వైద్యులకి కూడా చెడ్డ పేరు వస్తుందని ఆయన అన్నారు ప్రజల అనారోగ్యాన్ని అదునుగా చేసుకొని టెస్టుల పేరిట పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేయడమే కాక కొంతమంది హాస్పిటల్స్ నిర్మించుకొని విసిటింగ్ డాక్టర్లతో వైద్యం చేయిస్తూ రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు కాబట్టి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న కొంతమంది నకిలీ డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకుంటేనే ఈ నకిలీ డాక్టర్ల కు అడ్డుకట్ట వేసిన వాళ్ళు అవుతారు కాబట్టి వైద్యశాఖ ఈ నకిలీ వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి ..లేకపోతే మాత్రం మిర్యాలగూడలో పెద్ద ఎత్తున ఆందోళన లు చేస్తామని ఆయన హెచ్చరించారు .. ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజ్, మురళి యాదవ్ లు పాల్గొన్నారు



# పత్రికల కథనాలకు మహిళల ఖాళీ బిందెలకు కదిలిన మున్సిపాలిటీ యంత్రంగం

**-మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం**

నర్సంపేట డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు 1వ వార్డు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం వార్డు ప్రజలు.శనివారం రోజున గత 20 రోజులగా 1వ వార్డులో మంచినీటి కొరతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని.. 1వ వార్డు మహిళా అక్క చెల్లెలు అన్నదమ్ములను కలుపుకొని ఖాళీ బిందెలతో మున్సిపల్ కార్యాలయం నందు మాజీ కౌన్సిలర్ దేవోజు తిరుమల సదానందం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.. ఇట్టి నిరసన కార్యక్రమం ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియాలో రావడం చర్చనీయంశంగా మారడంతో.. కదిలిన మున్సిపల్ యంత్రాంగం ట్యాంకర్లతో మంచినీటినీ సరఫరా చేస్తు..మునిసిపల్ అధికారులు మిషన్ భగీరథ అధికారులు వార్డులో లీకేజీలు పరిశీలించి పలు లీకేజీలను సరి చేయడం జరిగింది.. మున్సిపల్ కమిషనర్ ని వివరణ కోరగా అందుకు స్పందించి వారు మాట్లాడుతూ మిషన్ భగీరథ అధికారులతో వార్డులో లీకేజీలను పరిశీలించినాము..తొందరలోనే పూర్తిస్థాయిలో లీకేజీ మరమ్మతులు పూర్తి చేస్తామని. అప్పటివరకు వరమ్మ తోట బావి నుండి పాత నల్లాల ద్వారా మంచి నీటిని అందించే ప్రయత్నం చేస్తున్నాం అని..మిషన్ భగీరథ నల్ల కనెక్షన్ ఇవ్వని వారి పేర్లు తీసుకొని వెంటనే వారికి నల్ల కనెక్షన్ ఇస్తామని..15 & 20 రోజుల్లో మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీరును ఇచ్చే విధంగా చేస్తామని తెలియజేయడం జరిగింది..కావున మాకు సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులందరికీ మరోసారి పేరుపేరునా ధన్యవాదాలు.. మునిసిపల్ అధికారులకు విన్నవిచ్చుకుంటు మాటలతో కాకుండా చేతలతో చేసి చూపించాలని కోరుకుంటున్నాను.. మంగళవారం రోజు పలుచోట్ల దగ్గరుండి లీకేజీ మరమ్మతులు చేయించడం జరిగింది.





# ఎమ్మెల్యే జిఎంఆర్ పట్టుదలతో కాలనీకి తాగునీటి భరోసా

**-బిఈమెక్ సొసైటీకి స్వచ్ఛ జలాల కల సాకారం**

**-ఎమ్మెల్యే సమక్షంలో జలమండలికి రూ.3 కోట్ల డీడీ అందజేత**

పటాన్చెరు నియోజకవర్గం డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక

పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి (జిఎంఆర్) నిరంతర కృషి ఫలితంగా బిఈమెక్ సొసైటీ కాలనీ వాసుల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక ముందడుగు పడింది. కాలనీకి స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం కల్పించే ప్రక్రియ ప్రారంభమైంది.తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్లో బిహెచ్ఎల్ పరిశ్రమలో పనిచేసి పదవీ విరమణ పొందిన కార్మికులు బిఈమెక్ సొసైటీగా ఏర్పడి నివసిస్తున్నారు. కాలనీకి మంచినీటి కనెక్షన్ల కోసం జలమండలిని ఆశ్రయించగా, మొత్తం రూ.3.80 కోట్ల వ్యయం ఉంటుందని, అందులో రూ.86 లక్షలు ఇంప్రూవ్‌మెంట్ చార్జీలుగా చెల్లించాలంటూ నోటీసులు జారీ అయ్యాయి.భారీ ఇంప్రూవ్‌మెంట్ చార్జీల కారణంగా కాలనీ వాసులు ఆందోళనకు గురవ్వగా, ఈ సమస్యను ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన జలమండలి ఎండీ అశోక్ రెడ్డిని కలిసి కాలనీ పరిస్థితిని వివరించారు. కాలనీలో అధిక శాతం పదవీ విరమణ పొందిన కార్మికులే నివసిస్తున్నారని, అంతటి భారీ మొత్తాన్ని చెల్లించే స్థోమత వారికి లేదని స్పష్టం చేశారు. ఇంప్రూవ్‌మెంట్ చార్జీలను తగ్గిస్తే మిగిలిన మొత్తాన్ని చెల్లించేందుకు వారు సిద్ధంగా ఉన్నారని జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే జిఎంఆర్ పట్టుదలతో చేసిన ప్రయత్నాలకు ఫలితంగా జలమండలి అధికారులు ఇంప్రూవ్‌మెంట్ చార్జీలను తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో మంగళవారం జలమండలి కార్యాలయంలో ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో బిఈమెక్ సొసైటీ ప్రతినిధులు మంచినీటి కనెక్షన్ల కోసం రూ.3 కోట్ల డీడీని జలమండలి ఎండీ అశోక్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ, పటాన్చెరు నియోజకవర్గంలో నివసిస్తున్న ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే తన రాజకీయ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చిట్టి ఉమేష్, బిఈమెక్ సొసైటీ అధ్యక్షులు శివనారాయణ, ప్రధాన కార్యదర్శి సంజీవ్ ప్రసాద్‌తో పాటు పలువురు సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.





# జిల్లా బాలల పరిరక్షణ విభాగం అవగాహన కార్యక్రమం

సూర్యాపేట జిల్లా బ్యూరో, (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 23

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ పరిధిలో మఠంపల్లి మండలం కస్తూరి బా గాంధీ విద్యాలయం వెంకట్రామ్ పురం గ్రామం, నందు బాల రక్ష భవన్ జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో పిల్లల చట్టాలు మరియు వారి సమస్యలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ప్రొటెక్షన్ ఆఫీసర్ ాఖ నాగుల మీర గారు మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రతి విద్యార్థి ఆలోచనా విధానంలో మార్పు రావాలని, భవిష్యత్తుపై స్పష్టమైన లక్ష్యంతో చదువుకోవాలని, ప్రతి విద్యార్థి సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా తమ భవిష్యత్తు కార్యచరణను సిద్ధం చేసుకోవాలని సూచించారు.

తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు మన మీద పెట్టుకున్న ఆశలు, నమ్మకాన్ని మన చదువు మరియు విజయాలతో నిలబెట్టాలి అని పేర్కొన్నారు. పిల్లలు బాగా చదివి మంచి పేరు తేవడం ద్వారా మాత్రమే తల్లిదండ్రులపై ఉన్న బాధ్యతను తీరుస్తామని వివరించారు. తదుపరి, బాలల పరిరక్షణ విభాగ శ్రీమతి వి.వి. శ్రీలక్ష్మి గారు పిల్లల హక్కులు, వారి బాధ్యతలు గురించి వివరించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రేమ పేరుతో పిల్లలు ఎలా మోసపోతున్నారో కొన్ని ఉదాహరణలు చెబుతూ, పాఠశాల దశలోనే విద్యార్థులు తమ ప్రవర్తన, ఆలోచన విధానాన్ని మార్చుకుని జాగ్రత్తగా నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. భవిష్యత్తు, సమాజం, తల్లిదండ్రుల పరిస్థితులు, ప్రస్తుత కాల ప్రభావాలకు లోనూ కాకుండా అర్థం చేసుకుని ముందుకు సాగాలని చెప్పారు. నిరుపేద కుటుంబాల నుండి వచ్చిన పిల్లలు తల్లిదండ్రుల ప్రేమను గౌరవించి, అన్ని విషయాల్లో పరిజ్ఞానం పెంపొందించుకుని పాఠశాలకు మంచి పేరు తెచ్చించాలని , చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 గురించి పిల్లలకు అవగాహన కల్పించారు. . పాఠశాల & కళాశాల ప్రధానోపాధ్యాయులు వి.విజయకుమారి మాట్లాడుతూ పాఠశాల దశలో తీసుకునే నిర్ణయాలు జీవితానికి పునాది వంటివని, మంచి స్నేహాలను మాత్రమే ఎంచుకోవాలని, చెడు స్నేహితులను దూరంగా ఉంచాలని, పెద్దల పట్ల గౌరవం, విధేయతతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల వి. విజయకుమారి ప్రధాన ఉపాధ్యాయులు అధ్యాపక బృందం , బాల రక్ష భవన్ సిబ్బంది ఎం మీరా, శ్రీలక్ష్మి, సాయి త్రిలోక్, వంశీ మరియు పాఠశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.



## అయ్యప్ప పడిపూజకు ముస్తాబైతున్న అయ్యప్ప కొండ

ఆమనగల్లు 23 తెలంగాణ పత్రిక

ఆ అభిషేక ప్రియుడైన హరుడు అలంకార ప్రియుడైన హరిసతుడు మణికంఠునికి శుక్రవారం మహా పడిపూజ కార్యక్రమం నిర్వహిస్తారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణ పరిధిలోని హరిహర క్షేత్రం అయ్యప్ప కొండ మహా పడిపూజ కొరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.




# గ్రూప్ 3 లో ఉద్యోగం పొందిన విశాల్ కు ఘన సన్మానం

**-కోటగిరి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో**



కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 23.

కోటగిరి మండల కేంద్రంలోని పోచారం కాలనీకి చెందిన మాజీ సర్పంచ్ హంగార్గ స్వరూప సీనియర్ జర్నలిస్ట్ గంగాధర్ దంపతులకు చెందిన వారి కుమారుడు గ్రూప్ 3 లో బీసీ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ హేడ్ అఫీస్ నందు విశాల్ కు ప్రభుత్వ ఉద్యోగం రావడం జరిగింది. కుమార్తె వినీల కు 2024డీఎస్సీలో ఏజిటి ఉపాధ్యాయురాలుగా కొత్తపల్లి ప్రాథమికున్నత పాఠశాల నందు ప్రభుత్వ ఉద్యోగం రావడంతో పోచారం కాలనీలోని వారి స్వగృహం నందు జర్నలిస్టుల బృందం ఘనంగా సన్మానించారు. విశాల్ విద్యాభ్యాసం ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు నవోదయ రెసిడెన్షియల్ పాఠశాల అచ్చంపేట నందు డిగ్రీ నిజాం కాలేజ్ హైదరాబాద్ నందు, పీజీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ నందు విద్యాభ్యాసం కొనసాగించారని విశాల్ తల్లి మాజీ సర్పంచ్ స్వరూప గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ.... విశాల్ ఉద్యోగం పొందడంతో వారి తండ్రి కన్న కలలు నిజం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. విశాల్ తండ్రి పలువురుతో మాట్లాడుతూ నా కుమారుడు గ్రూప్ వన్ లో ఉద్యోగం సాధిస్తాడని నా కుమారునిపై పూర్తి నమ్మకం విశ్వాసం ఉందని పలువురుతో చెప్పుకునేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఒకే ఇంటిలో అక్కా చెల్లెలు ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించడంతో హర్షం వ్యక్తం చేస్తూ వారికి ప్రెస్ క్లబ్ తరఫున శు భాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సాయిబాబాగౌడ్ ఉపాధ్యక్షులు పులికంటి కృష్ణ ప్రధాన కార్యదర్శి కాసుల శ్రీకాంత్ క్యాషియర్ అనిల్ గాయక్వాడ్ రాము పుప్పల సైదయ్య బ్యాగరి రాములు పెంటయ్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ జగిత్యాల కళాశాలలో మెగా క్యాంపస్ డ్రైవ్

**-20 మందికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు**

కొడిమ్యాల, డిసెంబర్ 23. తెలంగాణ పత్రిక.



జగిత్యాల జిల్లా కొండగట్టు సమీపంలోని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో నిర్వహించిన క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ విజయవంతమైంది. ఎక్సెల్ ఆర్ ఏడుటెక్ పి వి టి. ఎల్ టీడీ. ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎంపిక ప్రక్రియలో మొత్తం 20 మంది విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. నరసింహ ఒక ప్రకటనలో తెలిపారు.మూడు దశల్లో ఎంపిక ప్రక్రియ ఈ సందర్భంగా ఎక్సెల్-ఆర్ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ అవినాష్ విద్యార్థులకు కంపెనీ విధివిధానాలను వివరించారు.అనంతరం మూడు దశల్లో ఎంపిక ప్రక్రియ నిర్వహించారు:ఆన్‌లైన్ పరీక్ష 170 మంది విద్యార్థులు పాల్గొనగా, 67 మంది తదుపరి రౌండ్‌కు అర్హత సాధించారు.గ్రూప్ డిస్కషన్: రెండో దశలో 31 మంది ప్రతిభ చాటారు.పర్సనల్ ఇంటర్వ్యూ: చివరి దశలో 20 మంది విద్యార్థులు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పోస్టులకు ఎంపికయ్యారు.రూ. 8 లక్షల వరకు వార్షిక వేతనం ఎంపికైన విద్యార్థులకు వారి ప్రతిభను బట్టి ఏడాదికి రూ. 4 లక్షల నుండి రూ. 8 లక్షల వరకు (4-8.ఎల్ పి ఏ ) వేతనం లభిస్తుందని కళాశాల ట్రైనింగ్. ప్లేస్‌మెంట్ అధికారి డా. బి. సతీష్ కుమార్ వెల్లడించారు. వీరంతా ఫిబ్రవరి 2026లో విధుల్లో చేరనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ప్రిన్సిపాల్ అభినందనలు ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డా. జి. నరసింహ ప్రత్యేకంగా అభినందించారు. రానున్న రోజుల్లో మరిన్ని ప్రసిద్ధ కంపెనీలతో క్యాంపస్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని, విద్యార్థులు ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల కోఆర్డినేటర్లు, ప్లేస్‌మెంట్ విభాగం సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు ప్రజల మనిషి నరసయ్య సంతాప సభ

చిలుకూరు డిసెంబర్ 23: ( తెలంగాణ పత్రిక )



ప్రజల మనిషిగా పేరొందిన కస్తూరి నరసయ్య సంతాప సభ నేడు బుధవారం ఉదయం చిలుకూరులో జరుగుతుందని వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు. విద్యార్థి దశలో తొలి తెలంగాణ ఉద్యమంలో, తదుపరి మలిదశ ఉద్యమంలో చురుకుగా పాల్గొని తెలంగాణ ప్రజల ఆశయ సాధనకు కృషి చేశారు. కమ్యూనిస్టు పార్టీ కుటుంబంలో జన్మించి విద్యార్థి, యువజన ఉద్యమాలలో చురుకుగా నాయకత్వం వహించారు. కమ్యూనిస్టు పార్టీ చేపట్టిన అనేక ప్రజా ఉద్యమాల్లో పాల్గొని ప్రజా సమస్యల పరిష్కారములో తనదైన శైలిలో పని చేశారు. చిలుకూరు మండల పరిషత్ వైస్ ఎంపీపీ గా బాధ్యతలు చేపట్టి ప్రజలకు, ఉద్యోగులకు సంధానకర్తగా వ్యవహరించి సమస్యల పరిష్కారానికి నరసయ్య తోడ్పడ్డారు. అహర్నిశలు పేద ప్రజల పక్షపాతిగా, వామపక్ష ఉద్యమాల్లో పని చేశారు. తదుపరి ఆయన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో కెసిఆర్ సమక్షంలో చేరారు.ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్న నరసయ్య డిసెంబర్ 24 న గుండెపోటుతో అకాల మృతి చెందారు. ఆయన మరణ వార్త విని అఖిలపక్ష రాజకీయ నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు , విద్యార్థిని విద్యార్థులు ఆయన ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు. నరసయ్య సంతాప సభకు అఖిలపక్ష నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఆయన ఆత్మ శాంతికి సంతాపం ప్రకటించి, కుటుంబ సభ్యులకు సానుభూతి తెలుపనున్నారు,

## తల్లాడ మండలంలో ఉప ముఖ్యమంత్రి పర్యటన పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన



(తెలంగాణ పత్రిక డిసెంబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

నూతన 33/11కే. వి విద్యుత్ కేంద్రముల శంకుస్థాపనల కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణరాష్ట్రఉపముఖ్యమంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క తో సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించారని ని సత్తుపల్లి నియోజకవర్గం లో ప్రజలకు రైతంగానికి ఉపయోగపడే సబ్ స్టేషన్లు మంజూరు చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు బట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల వారు ఉన్నత అధికారులు పాల్గొనడం జరిగింది

## గొర్రెల మేకలకు నట్టల నివారణ శిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్

దేవరుప్పుల, డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక):



మండలంలోని నీర్మాల గ్రామంలో పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటుచేసిన శిబిరాన్ని గ్రామ సర్పంచ్ పల్లెర్ల సంధ్యారాణి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందు వేశారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి డాక్టర్ సింధు ప్రియ, సిబ్బంది పాషా తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత

-జాంబవ దళిత హెల్పర్ సొసైటీ సంఘ వ్యవస్థాపకుడు కత్తి స్వామి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- డిసెంబర్ 23. తెలంగాణ పత్రిక ప్రతినిధి

మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలో బోడ యాకయ్య అకాల మృతి పట్ల చింతిస్తూ.. వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. తదానంతరం 50 కేజీల బియ్యాన్ని కత్తి స్వామి మాదిగ అందజేశారు. ఈ కార్యక్రమం లో కందికట్ల బిక్షపతి మాదిగ, తూల్ల కృష్ణ మాదిగ, హెచ్ శివ మాదిగ, బోడ సాంబయ్య మాదిగ, హెచ్ సునీల్ మాదిగ, వంగూరి సంతోష్ మాదిగ, గూడూరు మండల ఎమ్మార్పీఎస్ కన్వీనర్ మందుల ప్రవీణ్ మాదిగ, కొమ్ముల విష్ణు మాదిగ, సందిర విష్ణు మాదిగ, బోడ యశ్వంత్ మాదిగ, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ లో హిందువులపై జరుగుతున్న అరాచకాలకు వ్యతిరేకంగా నిరసన

- విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఉప్పల్ బిజెపి డివిజన్ కమిటీ కార్యకర్తలు
-బంగ్లాదేశ్ దిష్టిబొమ్మకు నిప్పంటించిన డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణిందర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక



విశ్వహిందూ పరిషత్ ఉప్పల్ జిల్లా హిందూ సంస్థలు ఆధ్వర్యములో మంగళవారం ఉప్పల్ రింగ్ రోడ్డులో బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుచున్న ఆరాచకాలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమము చేపట్టడం జరిగింది ఇందులో ఉప్పల్ జిల్లా అధ్యక్షుడు ముక్తా నాగ రమేశనాయుడు మాట్లాడుతూ ఖురాన్ నమ్మే మీరే అహింసకు దూరంగా ఉండాలని చెప్పే మీరు బంగ్లాదేశ్ లో జరిగిన ఉచకోత లో భారతీయులను టార్గెట్ చేయడం అనేది చాలా అనాగరికతమైన నాగరికతగా కనబడుతుంది ఇదే విధానామైన చట్టాలు భారతదేశంలో కూడా ఉంటే మైనారిటీ అనేవాళ్ళు ఏ ఒక్కరు కూడా ఉండేవాళ్ళు కాదు అది గుర్తుపెట్టుకోవాల్సిందిగా బంగ్లాదేశ్ ని హెచ్చరిస్తున్నాం ఏది ఏమైనా ఇలాంటి హిందువులపై హత్యాకాండనకు పాల్పడితే మాత్రం సహించేది లేదని బంగ్లాదేశ్ కి హెచ్చరికలు జారీ చేస్తున్నాం విశ్వహిందూ పరిషత్ అనేది కేవలం భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా హిందువుల రక్షణ ఇచ్చేదని గుర్తుపెట్టుకోవాలని బంగ్లాదేశ్ లో ఉన్న ప్రతి ఒక్క ముస్లిం వ్యక్తులకు, కుటుంబాలకు, వాళ్ళ మతశక్తులకు ముస్లిం మతపరమైన వ్యవస్థలకు తెలియజేస్తున్నాం హిందూ మిత్రులందరికీ కూడా ధైర్యం కోల్పోవద్దని దేశ రక్షణలో హిందువులందరూ పనిచేయా వలసిన పని ప్రతి ఒక్క హిందువుకు ఉందని తెలియజేస్తున్నాం అంతేకాకుండా ఇక్కడున్న ప్రభుత్వాలు కనీసం బంగ్లాదేశ్ లో ఉన్నటువంటి హిందువులకు ధైర్యాన్ని కూడా ఇవ్వ క పోవడం చాలా దురదృష్టకరంగా ఉంది అంతే కాకుండా కొన్ని హిందూ వ్యతిరేక శక్తులు అక్కడున్న హిందువులపై చలోక్తులు పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారు ఈ విషయంపై కూడా విశ్వహిందూ పరిషత్ మీ అందరికి కూడా ఒళ్ళు దగ్గర పెట్టుకొని ఉండ చేయవలసిందిగా తెలియజేస్తున్నాం దేశ రక్షణ మాత్రమే కాకుండా యావత్ ప్రపంచంలో ఎక్కడ ఉన్నా హిందువులకు హిందువులు మాత్రమే బాధ్యతగా ఉండవలసిందిగా అని మరొకసారి తెలియజేస్తున్నాం ప్రభుత్వాలు మైనారిటీ పై ఇతర మతస్తులపైన మీరు చూపిస్తున్న ప్రేమ తగ్గించి దేశ రక్షణ పై బాధ్యతాయుతంగా పని చేయవలసిందిగా రాజకీయ నాయకులకు ఇక్కడ భారత దేశంలో మైనారిటీలుగా జీవిస్తున్న వారు కూడా ఈ దేశం పెట్టిన నియమ నిబంధనలకు కట్టుబడి ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాం అలాగే వీటి పైన పనికిమాలిన మాటలు మాట్లాడే వారందరికీ హెచ్చరికలు జారీ చేస్తున్నాం ప్రతి ఒక్కరు కూడా ఈ దేశంలో ఈ దేశానికి సంబంధించిన సంస్కృతి సాంప్రదాయాలను కట్టుబాట్లను ప్రతి ఒక్కరు కూడా బాధ్యతతో ఉండాల్సిందిగా తెలియజేస్తున్నాం జై భారత్ ఈ కార్యక్రమంలో ఉప్పల్ జిల్లా కార్యదర్శి తాదురు రమేష్ రెడ్డి ఉపాధ్యక్షుడు సాయి కృష్ణ బజరంగదళ్ సహకార దర్శి ఇంద్రాల రమేష్ బినవేణి స్వామి యాదవ్ సంయోజక్ సునీల్ నాయక్ మాతృశక్తి సహ సంయోజక్ అరుణశ్రీ దుర్గావాహిని సంయోజక్ కృష్ణవేణి హిందూ బంధువులు వందలాదిగా నిరసనలో పాల్గొనడం జరిగినది.

## బి యస్ రామయ్య నగర్ ఇసుక క్వారీ లో మాధు అనే కాంట్రాక్టర్ ఆగడాలు అరికట్టాలి

-చర్ల ఆదివాసీ సంఘాల జేఏసీ

చర్ల డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక



మంగళవారం నాడు చర్ల ఆదివాసీ సంఘాల జేఏసీ నాయకులు బిఎస్ రామయ్య నగర్ గ్రామస్తులతో మాట్లాడి వారికి జరుగుతున్న అన్యాయాన్ని గమనించి మధు అనే కాంట్రాక్టర్ ప్రైవేట్ వ్యక్తుల తో గుండగిరి చేస్తూ సొసైటీ సభ్యుల అనుమతి లేకుండా కొంతమంది సభ్యులతో కుమ్మక్కై ఇసుకను డంపింగ్ చేస్తూ ఆగడాలు సృష్టిస్తున్నాడని,అదేవిధంగా మహా గ్రామసభ తీర్మానం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటూ కొందరు సభ్యులు కాంట్రాక్టర్ మధు కి కొమ్ము కాస్తూ సొసైటీలో ఉన్న 49 మంది సభ్యులకు ఎటువంటి సమాచారం లేకుండా ఇసుక దంపు చేసి ఆదివాసీ మహిళల ఉపాధిని దెబ్బతీస్తున్న కాంట్రాక్టర్ పై కఠినంగా చర్యలు తీసుకోవాలని, మహా గ్రామసభ తీర్మానం తర్వాత పాలకవర్గశీ ఏర్పడిన తర్వాత ఇసుక క్వారీ ప్రారంభించాలని, ప్రస్తుతం కాంట్రాక్టర్ గా ఉన్న మధు అగ్రిమెంట్ ను రద్దు చేయాలని.అలాగే డి సి ఓ ఆఫీస్ లో పెట్టిన దరఖాస్తును పరిశీలించిన తర్వాతే బిఎస్ రామయ్య నగర్ ఇసుక క్వారీ ప్రారంభించాలని, చర్ల ఆదివాసి జేఏసీ చర్ల తాసిల్దార్ గారికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ విషయం పై ఉన్నత అధికారులు దృష్టి పెట్టాలని,ఆదివాసీ సేన రాష్ట్ర కో కన్వీనర్ యలకం. రామకృష్ణ విద్యార్థి జేఏసీ రాష్ట్ర కో కన్వీనర్ ఇర్ప. ప్రకాష్ చర్ల మండల మాజీ ఎంపీపీ గోంది. ముయన్న మాజీ సర్పంచ్ కారం. కన్నారావు ఆదివాసీ సేన వర్కింగ్ ప్రెసిడెంట్ సోడి. సురేష్ పాల్గొన్నారు.

## ఎస్సై సురేష్ రెడ్డి ని సస్పెండ్ చేసేంతవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం ఆగదు

-ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో రెండవ రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్షలు

చిలుకూరు డిసెంబర్ 23: ( తెలంగాణ పత్రిక )



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపుమేరకు చిలుకూరు మండల కేంద్రం లోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో రెండవ రోజు రిలే నిరాహార దీక్షలు ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, ఎమ్మార్పియస్ మండల అధ్యక్షులు మల్లేపంగు సూరిబాబు మాదిగల ఆధ్వర్యంలో జరిగాయి.ఎంఎస్పీ జాతీయ నాయకులు వంగూరి ఆనంద్ రావ్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరై దీక్షలు ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ,
కోదాడ పట్టణం గాంధీనగర్ నివాసి మాదిగ బిడ్డ కర్ల రాజేష్ మృతికి ప్రధాన కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసి అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతోపాటు, హత్య కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారిగ గారి చేస్తున్న పోరాట ఫలితంగా రాజేష్ మృతికి కారకులైన కోదాడ రూరల్ సీఐను సస్పెండ్ చేసినప్పటికీ ఈ మృతికి పూర్తి కారకుడైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా సూర్యాపేట ఎస్పీ ఆఫీసుకు అటాచ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ స్థానిక కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డి గారు మరియు చిలుకూరు ఎస్సై రెడ్డి కావడం వలన అతన్ని కాపాడుకుంటున్నారని సమాజం భావిస్తుందన్నారు, అదేవిధంగా ఈ యొక్క సమస్యపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ గారు స్పందించాలని తెలియజేశారు. దీక్షల్లో ఎమ్మార్పియస్, ఎంఎస్పీ, ఎం ఎస్ ఎఫ్ నాయకులు ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర అధికారప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, ఎంఎస్పీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, హుజూర్ నగర్ నియోజకవర్గం ఇంచార్జీ బచ్చలకూరి ప్రసాద్ మాదిగ, సిద్దెల శ్రీను మాదిగ, మెరిగ రామారావు మాదిగ, కందుకూరు కృష్ణ మూర్తి మాదిగ తదితరులు దీక్షల్లో కూర్చున్నారు.

## రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన విద్యార్థులు

-రైతు దేశానికి వెన్నుముక
-రైతుల త్యాగాలు మరువలేనివి
-మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు రెడ్డి

వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,23 (తెలంగాణ పత్రిక):




రైతు దేశానికి వెన్నుముక లాంటి వాడని రైతుల త్యాగాలను మరువలేనివని తూప్రాన్ మండల వ్యవసాయ అధికారి గంగుమల్లు రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని తూప్రాన్ లోని శ్రీ చైతన్య పాఠశాలలో రైతు దినోత్సవం వేడుకలను చిన్నారులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూప్రాన్ మండల వ్యవసాయ అధికారి గంగ మల్లు రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతు కృషి వల్లనే మనకు ఆహార భద్రత సాధ్యమవుతుందని ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబిస్తూ యువత వ్యవసాయ రంగంపై ఆసక్తి చూపాలని సూచించారు. విద్యార్థులలో రైతుల పట్ల గౌరవ భావన పెంపొందించడమే రైతు దినోత్సవం నిర్వహించడం ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల త్యాగాలు వారి సేవలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు రైతుల గొప్పతనాన్ని చాటిచెప్పే కవితలు. ప్రసంగాలు. నాటికలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు సమీప వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి. రైతులతో మాట్లాడి వ్యవసాయం చేసే పద్ధతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులు పాఠశాల యాజమాన్యం రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ. అకాడమిక్ డిన్ అశోక్ రెడ్డి ఐకాన్ ఇంచార్జ్ రాజేష్ రెడ్డి సి బ్యాచ్ ఇంచార్జ్ రమేష్ ప్రైమరీ ఇన్చార్జ్ కళావతి ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు

# సైకిల్ ర్యాలీని ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్

**కామారెడ్డి, డిసెంబర్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ హైదరాబాద్ గారి ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ కామారెడ్డి అనుమతితో ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా "సండే సైకిల్ ర్యాలీ" మునిసిపల్ కార్యాలయం నుండి ప్రభుత్వ జూనియర్ కాలేజీ వరకు నిర్వహించడం జరిగినది. జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ పచ్చ జెండా ఊపి సైకిల్ ర్యాలీ ని ప్రారంబించారు యువతలో స్పోర్తిని నింపుతూ వారితో సమానంగా సైకిల్ పైన ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు రావడం జరిగినది. జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫిట్ ఇండియా ఉద్యమం, అందరు పౌరుల రోజువారీ జీవితంలో ఫిట్‌నెస్‌ను అంతర్భాగంగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ దార్శనికత ఆధారంగా, ఖేలో ఇండియా పథకం కింద ఫిట్ ఇండియా సైక్లింగ్ డ్రైవ్ బాగంగా యువత క్రమం తప్పకుండా శారీరక శ్రమ ద్వారాఆరోగ్యంమరియుశ్రేయస్సునుప్రోత్సహించడం లో దీని ప్రాముఖ్యతను పునరుద్ఘాటించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న యువకులు ఈ సందర్భంగా జాతీయ జెండాలు చేత గుని ఫిట్ ఇండియా నినాదాలు చేస్తూ జరిగిన ర్యాలీ ఎంతో ఉత్సాహాన్ని కలిగించింది. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి శ్రీ రంగ వెంకటేశ్వర్ గౌడ్ కామారెడ్డి, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, కామారెడ్డి హీరా లాల్, పేట టి యస్ ప్రధాన కార్యదర్శి, శ్రీ. మధుసూదన్ రెడ్డి కామారెడ్డి టౌన్ ఎస్ హెచ్ ఓ రాజారామ్ , జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్




ప్రెసిడెంట్ శ్రీ. జైపాల్ రెడ్డి , వివిధ క్రీడా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు మరియు ఫిజికల్ డైరెక్టర్ ఇతర జిల్లా అధికారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, లయోలా స్కూల్, మాస్టర్ మైండ్ స్కూల్, జెడ్పిహెచ్ఎస్ దేవునిపల్లి, ఆర్కిడ్స్ ఇంటర్నేషనల్ స్కూల్, ఆర్కె డిగ్రీ కాలేజీ కామారెడ్డి విద్యార్థులు/యువకులు సుమారు 100 మంది కళాశాల/పాటశాలల యాజమాన్యాలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్

**కామారెడ్డి , డిసెంబర్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**

కామారెడ్డి జిల్లాలోఇందిరమ్మ ఇళ్ల మార్కవుట్ ప్రక్రియతో పాటు పంచాయితీ సెక్రటరీల హాజరు అంశాల పై కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మంగళవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎల్పీఓ , ఎంపీడీఓ , ఎంపీఓ లు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన మార్కవుట్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి ఎలాంటి లోపాలకు తావులేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పంచాయితీ సెక్రటరీల హాజరు వ్యవస్థను కచ్చితంగా అమలు చేయాలని, రోజువారీ హాజరు పర్యవేక్షణను బలోపేతం చేయాలని సూచించారు. ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమాల అమలులో నిర్లక్ష్యం వహించరాదని, బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని అధికారులకు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండలాల వారిగా పురోగతిని అడిగి తెలుసుకొని, మార్కవుట్ పనులను వేగవంతం చేయాలని అన్నారు. పంచాయితీ సెక్రటరీలు సమయపాలన పాటించేలా, ఉదయం ఫీల్డ్ కు వెళుతున్నారా లేదా ఆరా తీయాలని, ప్రతీ రోజు సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఈ సమావేశంలో సంబంధిత జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# జీవన ఎరువులపై రైతులకు అవగాహన

**నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక**

క్షేత్ర సందర్శనలో భాగంగా పి సారంగం, జాతీయ ఆహరా భద్రత మిషన్ కన్సల్ టెంట్, ఉమ్మడి వరంగల్ జిల్లా. జి. శ్యామ్, మండల వ్యవసాయ అధికారి దుగ్గొండి, . యం. రవి కుమార్, టెక్నీకల్ అసిస్టెంట్, జాతీయ ఆహార భద్రత మిషన్ ఉమ్మడి వరంగల్ జిల్లా పాల్గొని, పి సారంగం భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులు పస్పేట్ ,ఓల్ బిలీజింగ్ పై అవగాహన కలిపించడం జరిగింది.జీవన ఎరువులు బయో ఫెర్టిలైజర్స్ అంటే ప్రకృతిలో సహజంగా ఉండే సూక్ష్మజీవులను ఉపయోగించి, నేల సారాన్ని పెంచేవి, పంటలకు అవసరమైన భాస్వరము వంటి పోషకాలను అందించి, మొక్కల పెరుగుదలను ఆరోగ్యకరంగా ప్రోత్సహించే సేంద్రీయ ఎరువులు. ఇవి నేల కాలుష్యాన్ని తగ్గించి, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గిస్తాయి. భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులు ఫా స్వేట్ స్వల్ బ్లీజింగ్: నేలలో కరగని భాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందిస్తాయి పసిఫిట్ స్వాల్ బ్లీజింగ్ బ్యాక్టీరియా ప్రయోజనాలు పోషకాల లభ్యత: మొక్కలకు అవసరమైన పోషకాలను నేల నుండి అందిస్తాయి. నేల ఆరోగ్యం: నేల సహజ స్వభావాన్ని కాపాడుతాయి, భూసారాన్ని పెంచుతాయి. పర్యావరణ హితం: రసాయన ఎరువుల వాడకం తగ్గి వాతావరణ కాలుష్యాన్ని అరికడతాయి. వేగవంతమైన పెరుగుదల: హార్మోన్లు, విటమిన్లు విడుదల చేసి మొక్కల పెరుగుదలను ప్రోత్సహిస్తాయి.





**వాడే విధానం**

**విత్తన శుద్ధి:** విత్తనాలకు జీవన ఎరువులను పూతలా పూయడం (ఉదా: 10 కిలోల విత్తనానికి 250 గ్రాములు భాస్వరాన్ని కరిగించే జీవన ఎరువులు(పిఎస్ బి).నారు/మొక్కల శుద్ధి: నారుమడి నుండి నారును తీసి జీవన ఎరువుల ద్రావణంలో ముంచి నాటడం.

**నేలలో కలపడం:** 100 కిలోల మాగిన పశువుల ఎరువులు లేదా వర్మీ కంపోస్ట్ కి 2 కిలోల పిఎస్బి కలిపి పదను ఉన్నప్పుడు పొలంలో చల్లడం. జీవ ఎరువులు (బయోఫర్టిలైజర్స్) నేల సారాన్ని పెంచే లేదా మొక్కలకు ప్రత్యక్షంగా/పరోక్షంగా పోషకాలను అందించే సూక్ష్మజీవులను జీవ ఎరువులు (సూక్ష్మజీవ ఎరువులు).ఉపయోగాలు జీవ ఎరువులు రసాయనిక ఎరువుల మాదిరి ఎలాంటి కాలుష్యాన్ని కలిగించవు.. రసాయనిక ఎరువులు నీటిలో కరిగి కొట్టుకుపోతాయి. జీవ ఎరువులు నేలను అంటిపెట్టుకుని మొక్కలకు పోషకాలను అందిస్తాయి.రసాయనిక ఎరువులు ఎక్కువగా వాడటం వల్ల నేల నిస్సారమవుతుంది. జీవ ఎరువులు నేలను సారవంతం చేసి నీటిని అందించే శక్తిని పెంచుతాయి.జీవ ఎరువులు వాడటానికి ఎలాంటి పరిజ్ఞానం అవసరం లేదు. ఖర్చు కూడా చాలా తక్కువ.రసాయనిక ఎరువులు ఒక పంటకు లేదా కొంత కాలం వరకు మాత్రమే మొక్కకు పోషణను అందిస్తే జీవ ఎరువులు ఎక్కువ కాలం అందిస్తాయి.ఈ ఎరువులు తర్వాతి పంటకు కూడా ఉపయోగపడతాయి. సేంద్రీయ వ్యవసాయంలో జీవ ఎరువులను వాడుతున్నారు.జీవ ఎరువులు వాడటం వల్ల సుస్థిర వ్యవసాయం సాధ్యమవుతుంది. అధిక దిగుబడి వస్తుంది.

## నిబంధనలను ఉల్లంఘించి పట్టపగలే ఇసుకను డంపింగ్ చేస్తున్న ఇసుక క్వారీలను రద్దు చేయాలి

**-ఆదివాసి సంఘాలు మండల తాసిల్దారకు వినతి.**

**వెంకటాపురం (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 23**

ములుగు జిల్లా వెంకటాపురం మండల తహసిల్దార్ కి ఆదివాసి సంఘాల నాయకులు తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘ రాష్ట్ర అధ్యక్షులు పూనెం రామచంద్ర రావు గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దబోయిన సర్వేశ్వరరావు గోండ్ వాన సంక్షేమ పరిషత్ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి కూచింటి చిరంజీవి తుడుం దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చింత సోమరాజు వినతి పత్రం సమర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతమైన వెంకటాపురం మండలంలో గిరిజన సహకార సంఘాల సొసైటీలకు ఒంటిచింతల అబ్బాయి గూడెం మొర్రవానిగూడెం వీరభద్రవరం గ్రామాలకు ఇసుక క్వారీలు మంజూరు ఆయన పీసా చట్ట నిబంధన ప్రకారం స్థానిక ఆదివాసులకు ఉపాధి కల్పించాలని బైలా నిబంధనలు తెలుపుతున్న అందుకు విరుద్ధంగా రేజింగ్ కాంట్రాక్టర్లు అధికారుల అండదండలతో పట్టపగలే భారీ యంత్రాలతో ఇసుకను నిబంధనకు విరుద్ధంగా డంపు చేస్తున్నారు అట్టి విషయంపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించట్లేదు స్థానికంగా రెవెన్యూ అధికారులు నిద్ర వ్యవస్థలో ఉండడం వల్లనే అక్రమ గ్రావెల్ గాని అక్రమ ఇసుక డంపింగ్ గాని నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు గిరిజన సహకార సొసైటీలకు మంజూరైన ఇసుక క్వారీలను బైల ప్రకారం నిర్వహించే విధంగా జిల్లా కలెక్టర్ గారు చర్యలు తీసుకోవాలని అలాగే చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా ఇసుకను డంపింగ్ చేస్తున్న ఇసుక కోరీలపై విచారించి తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు అధికారులు స్పందించని పక్షాన ఆదివాసి సంఘాల నుండి అక్రమ ఇసుక క్వారీలను అడ్డుకుంటామని వారన్నారు ఈ కార్యక్రమంలో తాటి లక్ష్మణరావు పూనెం మునేశ్వరరావు ఉండం రామచంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## గొర్రెలు మేకల కు నట్టల నివారణ మందు పంపిణీ

**చిలుకూరు డిసెంబర్ 23: ( తెలంగాణ పత్రిక )**



రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న గొర్రెలలో మేకలలో సామూహిక నట్టల నివారణ కార్యక్రమం లో భాగంగా మంగళవారం మండల కేంద్రం నందు గ్రామ సర్పంచ్ శ్రీమతి కొల్లు పుల్లమ్మ నాగయ్య ప్రారంభించారు. ఈ అవకాశాన్ని జీవాల పెంపకం దారులు వినియోగించుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమం వారం పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి జీవాలకు ఈ మందు పంపిణీ ఉంటుందని పశువైద్యాధికారి తెలిపినారు.అనంతరం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో స్థానిక గొర్రెలు మేకల పెంపకం దారులు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ని సన్మానించినారు.ఈ కార్యక్రమంలో, గ్రామ పెద్దలు కొల్లు నాగయ్య, కస్తూరి సైదులు, పిల్లుట్ల రమేష్, రైతులు మరియు సిబ్బంది పాల్గొన్నారు,

## వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇన్చార్జ్ గా యాకూబ్ అలీ



**వెల్దుర్తిమండల ప్రతినిధి,డిసెంబర్,23 (తెలంగాణ పత్రిక):**

వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పర్సన్ ఇన్చార్జ్ గా మెదక్ సహకార సీనియర్ ఇన్స్పెక్టర్ ఎండీ యాకూబ్ అలీ మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం సొసైటీలను రద్దు చేస్తూ పర్సన్ ఇన్చార్జ్లను నియమించడంతో బాధ్యతలు తీసుకున్నాయన రైతులకు అందుబాటులో ఉండి సేవలందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పదవి బాధ్యతలు తీసుకున్న అధికారిని కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఈవో అశోక్, శేఖర్, సిద్ధిరాం రెడ్డి, భూపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## చండూరు ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఆశా వర్కర్ల ధర్నా




**చండూరు డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక**

ఆశా వర్కర్లకు కనీస వేతనం నెలకు రూ.18,000గా నిర్ణయించి అమలు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జెర్రిపోతుల ధనంజయ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.మంగళవారం చండూరు మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఎదుట ఆసంఘం చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ, ఆశా వర్కర్లతో పారితోషికం లేని అనేక పనులు చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు సంవత్సరాలుగా లెప్రసీసర్వేలునిర్వహించినప్పటికీ వాటికి సంబంధించిన బిల్లులు ఇప్పటివరకు చెల్లించలేదని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న లెప్రసీ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతే ఈ సంవత్సరం చేపట్టే సర్వేలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా స్థానిక ఎన్నికలు, పల్స్ పోలియో కార్యక్రమాల్లో పనిచేసిన ఆశా వర్కర్లకు సంబంధించిన బిల్లులు కూడా ఇంకా చెల్లించలేదని, వాటిని తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు కట్ట పద్మ, లలిత,నీల జ్యోతి, వరలక్ష్మి, నాగమణి, పరమేశ్వరి, కా రింగు జ్యోతి, జయమ్మ, వేదవతి, లక్ష్మి, సుమలత, భాగ్యలక్ష్మి, రేణుక, రోజా, జయమ్మ, దుర్గ తదితరులుపాల్గొన్నారు.ద

## 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్.

**పోతంగల్ తెలంగాణ పత్రిక డిసెంబర్ 23**

పోతంగల్ మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ వాహనాన్ని ఆకస్మికంగా ప్రోగ్రామ్ మేనేజర్ జనార్ధన్ ఈఎంఈ స్వరాజ్ తనిఖీ చేశారు. అంబులెన్స్ వాహనంలోని పరికరాలను మందులను పరిశీలించారు. వాహనంలోని వాడే కాలపరిమితిని దాటిన మందులను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ మాట్లాడుతూ అందుబాటులో ఉన్న అంబులెన్స్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు సకాలంలో అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ ను వైద్యం కొరకు వాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి వెంకట్ ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ ఈఎంఈ స్వరాజ్ 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏన్నికైన సభ్యులకు ఘనంగా సన్మానం



భిక్కనూరు డిసెంబర్ 23 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

భిక్కనూరు మండలం లోని పెద్దమల్లారెడ్డి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఏన్నికైన ఉప సర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి, వడ్ల శ్రీనివాస్ చారి, గజ్వేల్ మాధవరెడ్డి, బుడ్డ సుగుణ సత్తయ్య, నట్ట లింగం,కంటి వసంత నర్సింలు లను పట్టణ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు, ఈ క్రమంలో పట్టణ అధ్యక్షులు భిక్కనూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి, మాజీ సొసైటీ చైర్మన్ బాలగోని రాజ గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు ఇటిక్యాల బాగా రెడ్డి, సురేందర్ రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,ఎల్లం రెడ్డి,పుట్ట బాలు,పిల్లి సంతోష్ ,వెంకట స్వామి గౌడ్ ,పోచమ్మల అనిల్, సతీష్ రెడ్డి,కాశగోని స్వామి గౌడ్, బుడ్డ శ్రీనివాస్ ,మన్నె శ్రీనివాస్, ధనరాజ్, తిప్పని ఇస్త్రారీ, అశోక్, దుర్గయ్య, విట్టల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు పెద్దమల్లారెడ్డి గ్రామపంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందిన ఉప సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లకు పెద్దమల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ తరఫున ఘనంగా సన్మానం చేశారు నూతనంగా ఎన్నుకోబడిన ఉప సర్పంచ్ పట్లూరి చైతన్య కొండల్ రెడ్డి వార్డు సభ్యులు వడ్ల శ్రీనివాస్ గిజివెల్లి మాధవరెడ్డి బుడ్డ సుగుణ సత్తయ్య నట లింగం కంతి వసంత నర్సింలు లకు ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బిక్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ టెంట్ హౌస్ స్వామి సొసైటీ మాజీ చైర్మన్ బాలగోని రాజా గౌడ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇటిక్యాల బాగా రెడ్డి సురేందర్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి ఎల్లం రెడ్డి పుట్ట బాలు పిల్లి సంతోష్ వెంకటస్వామి గౌడ్ సతీష్ రెడ్డి చల్మెడ బాబు బుడ్డ శ్రీనివాస్ మన్నె శ్రీనివాస్ స్వామి గౌడ్ పోచమ్మల అనిల్ ఏర్వ ధన రాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ క్రీడాకారులకు దుస్తుల పంపిణీ




చిలుకూరు డిసెంబర్ 23: ( తెలంగాణ పత్రిక )

మండలంలోని రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో పాల్గొన్ననున్న సూర్యాపేట జిల్లా కాబట్టి క్రీడాకారులకు జెర్రిపోతుల గూడెం ఉప సర్పంచ్ ఉద్దండ దుర్గ నారాయణ అందజేసిన దుస్తులను కబడ్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి నామ నరసింహారావు మంగళవారం క్రీడాకారులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు చేయూత అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కరుణాకర్ రెడ్డి. మల్లెపంగు శోభన్. రేమిడాల రాజు. వెంకటయ్య. తదితరులు పాల్గొన్నారు,

# అక్కపల్లి శ్రీకాంత్ గౌడ్ సన్మానించిన మాజీ జెడ్పిటిసి

- అమెరికాలో భారతదేశ త్రివర్ణ పథకం ఎగుర వేసి
- దేశానికి వన్నెతెచ్చిన తెలంగాణ బిడ్డ శ్రీకాంత్ గౌడ్

కామారెడ్డి ,డిసెంబర్ 23, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ బిడ్డకు మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో మంగళవారం



సన్మానించారు.తెలంగాణ బిడ్డ అమెరికాలో భారతదేశ త్రివర్ణ పథకాన్ని ఎగురవేశారు. 1970లో స్థాపించిన అమెరికా ఈస్ట్ కోస్ట్ లోని ఎనిమిది రాష్ట్రాల్లో విస్తరించి ఎన్నారైలకు ప్రతినిదిగా భావించే అతిపెద్ద గ్రాస్ రూట్ నాన్ - ట్రాఫిక్ సంస్థ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ యూ ఎస్ ఏ( ఎఫ్ ఐ ఏ) తన 2026 నాయకత్వం ఉందా అని ప్రకటించింది. స్వతంత్రంగా నియమితులైన ఎన్నికల సంఘం సభ్యులు అశోక్ కుమార్, జయేష్ పటేల్, కెన్ని దేశాయ్, ఎంపిక తర్వాత సూచించిన పేర్లకు ఎఫ్ ఐ ఏ బోర్డు ఆమోదం తెలిపింది. ప్రస్తుత అధ్యక్షుడు సౌరిన్ పరిక్, స్థానంలో 2026 అధ్యక్షుడుగా అక్కపల్లి శ్రీకాంత్ ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. శ్రీయ హాస్పిటల్ అధినేత డాక్టర్ శ్రీనాథ్, యువజన కాంగ్రెస్ నాయకులు పందిరి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా అధికారం ఇచ్చింది ఇసుకను దోచుకోవడానికేనా?







-అక్రమ ఇసుక రవాణా పై బిఆర్ఎస్ పోరాటం
-45 రోజులుగా ఇసుక తరలిస్తిన్న పట్టించుకోని
-రెవిన్యూ,పోలీస్ ,ఇరిగేషన్ , ఫారెస్ట్ అధికారులు.
-ఎలాంటి అనుమతులు లేకుండా ఎమ్మెల్యే తన అనుచరులతో అక్రమ రవాణా
-అడ్డుకున్న వారి పైన ఎమ్మెల్యే అనుచరుల బెదిరింపులు

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) డిసెంబర్ 23

మెదక్ మండలం సంగాయిగూడ తండా హల్దీ వాగులో అధికార పార్టీ నాయకులు రోడ్ వేసి మరి 45 రోజులుగా అక్రమంగా ఇసుకను జహీరాబాద్, బీదర్, హైదరాబాద్ తరలిస్తున్నరు.వాగులో క్వారీ ఏర్పాటు చేసుకొని ఇసుక తరలిస్తున్నారు అని మాజీ డిప్యూటీ స్పీకర్ మాజీ ఎమ్మెల్యే జిల్లా బారాస అధ్యక్షురాలు పద్మ ఆరోపించారు. సోమవారం హల్ది వాగు వద్దకు వెళ్లి ఇసుక తరలింపు ప్రాంతాన్ని పరిశీలించిన మాజీ డిప్యూటీ స్పీకర్,బిఅర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, నాయకులు కంఠరెడ్డి. తిరుపతి రెడ్డి,మెదక్ మండల పార్టీ అధ్యక్షలు యం. అంజ గౌడ్,మండల నాయకులు తదితరులు హల్ది వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని ఖండిస్తూ హల్ది వాగు వద్ద నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నెల 15 రోజులుగా ఇసుక దొంగ రవాణా జరుగుతోంది. ఇక్కడున్న అధికారులు, పోలీసులు, శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతున్నారు. ఇక్కడి ఇసుకను హైదరాబాద్, బీదర్‌కి తరలించేస్తున్నారు. రాత్రికి రాత్రి పెద్ద పెద్ద హిటాచిలు పెట్టి, వేల టిప్పర్ల ద్వారా తరలించేస్తున్నారు. ఇక్కడ రోడ్లు ఖరాబైనా పట్టించుకోవట్లేదు. ఇక్కడ పంటలకు నీళ్లు నిలవకపోతే పంటలకు, రైతులకు నష్టం జరుగుతుంది అనే సోయి లేకుండా అనేక వేల టిప్పర్లలో హైదరాబాద్ నగరానికి ఇసుక తరలిస్తున్నారు. కానీ, ఇక్కడ ఇందిరమ్మ ఇళ్లకు, గుడికి, బడికి ఇసుక ఇస్తలేరు. ఎటువంటి ప్రభుత్వ పనులూ జరగట్లేదు. వాటికి ఇసుక లేదు. కానీ, బీదర్‌కి, హైదరాబాద్‌కి మాత్రం ఇసుక తరలిస్తున్నారు అని అన్నారు. నవంబర్ 21 తేదీన కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలసి రిప్రజెంటేషన్ ఇచ్చి ఇసుక రవాణాను, దందాను ఆపాలని కోరినప్పటికీ ఎటువంటి స్పందన లేదు గ్రామపంచాయితీ ఎన్నికలు జరిగిపోయిన తర్వాత యాక్షన్ తీసుకుంటారని అనుకున్నాం కానీ, ఇప్పుడు ఇంకా ఎక్కువ చేస్తున్నార న్నరు. నిజనిర్ధారణ కమిటీ మేం వస్తున్నామని తెలిసి, మమ్మల్ని రాకుండా అడ్డుకట్టలు వేసి, ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారు. కానీ, ఈ అడ్డుకట్టలేమీ మమ్మల్ని ఆపలేవు అని అన్నారు. మెదక్, నర్సాపూర్ నియోజకవర్గాల ప్రజలకు ఉపయోగపడే ఇసుక ఇది దీన్ని తరలిస్తే రైతులకు నష్టం జరుగుతుంది కాంగ్రెస్ ఎమ్మెల్యేగా అధికారం ఇచ్చింది ఈ ఇసుకను దోచుకోవడానికేనా? అని మేం ప్రశ్నిస్తున్నాం అని ఎం ఎల్ ఎ ను ఉద్దేషిస్తు రేవంత్ రెడ్డి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఏం దొరికితే అది దోచుకుని తెలంగాణకు నష్టం చేస్తున్నరు అని ఇంత జరుగుతున్నా అధికారులు . పోలీసు డిపార్ట్ మెంట్ కూడా పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు. వేల టిప్పర్లు ఇక్కడ నడుస్తుంటే ప్రజలు ఆపే ప్రయత్నం చేస్తే వాళ్లను చంపేస్తామని బెదిరించడం, వాళ్లమీద పోలీసు కేసులు పెడతామని బెదిరించడం ఎంతవరకు సమంజం? కలెక్టర్‌కి, పోలీసులకు ఇవి కనబడ్తలేవా? మళ్లా ఇంత ఇసుక రవాణా జరుగుతోందని ప్రజలు, రైతులు మొత్తుకుంటా ఉంటే వాళ్లే మేం ఇసుక రవాణాను ఆపేస్తాం అని ప్రెస్ స్టేట్‌మెంట్లు ఇస్తున్నారు. కలెక్టర్, ఎస్పీకి చెప్పినట్లు యాక్షన్ చేస్తున్నారు. వాళ్ల సపోర్ట్ తోనే ఇసుక పోతోంది. ఇసుక కొడుతోందే వాళ్లు మళ్లీ వాళ్లే దొంగే దొంగ అన్నట్లుగా ఇసుక రవాణాను అరికడతాం అంటూ నాటకాలు, బూటకాలు ఆడుతున్నారు. ఇసుక పోతే రైతులకు నీళ్లు ఆగవు. నీళ్లు నిలిచే పరిస్థితి ఉండదని అన్నారు. మెదక్ ఎమ్మార్వో లక్ష్మణ్ ఎస్ఐ లింగం సంఘటన స్థలానికి వచ్చారు. ఇన్ని రోజులుగా అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న మీరు ఏం చేస్తున్నారని వారిని పద్మ దేవేందర్ రెడ్డి ప్రశ్నించారు. వెంటనే హిటాచిలను టిప్పర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేయాలని సూచించారు. ముందస్తు సమాచారం తెలుసుకొని అక్రమ ఇసుక రవాణా ఆపివేసి హల్దీ వాగులోకి వెళ్లకుండా పెద్ద గుంతలు తీసి హిటాచీలను కొంగోడు శివారులో పెట్టారు. అక్కడికి బిఆర్ఎస్ బృందం చేరుకొని స్థానిక కొల్చారం ఎమ్మార్వో శ్రీనివాస్ ఎస్ఐకి సమాచారం అందివ్వగా సంఘటన స్థలానికి చేరుకున్న ఎమ్మార్వో ఎస్సై ఒక కంటైనర్ ను ఎలాంటి నెంబర్ ప్లేట్ అధరాలు లోని 3 హిటాచిలను సీజ్ చేసి కొల్చారం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం బిఆర్ఎస్ బృందం మెదక్ కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ రాజును కలిసి 45 రోజులుగా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. హల్దీ వాగుల నుండి ఇసుకను తరలిస్తున్న ప్రాంతాన్ని వేసిన రోడ్ ఫోటోలను వీడియోలను కలెక్టర్కు చూపించారు. వెంటనే అక్రమ ఇసుక రవాణాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను విజ్ఞప్తి చేశారు. లేనియెడల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యం. లావణ్య రెడ్డి, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజ గౌడ్, మాజీ ఎంపీపీ కొత్తపల్లి . కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు,మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు,మండల,పట్టణ నాయకులు తదితరులు ఉన్నారు.

# ప్రయారిటీ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.... డిఆర్ఓ పద్మజారాణి

-రుణాల లక్ష్యాల సాధనపై సమీక్ష

సంగారెడ్డిడిసెంబర్ 23(తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి






.సంక్షేమ, ప్రయారిటి రంగాలకు నిర్దేశించిన రుణ లక్ష్యాలను బ్యాంకులు తప్పనిసరిగా సాధించాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి బ్యాంకర్లకు సూచించారు. డిస్ట్రిక్ట్ కన్సల్టేటివ్ కమిటీ (ఱజజ) మరియు డిస్ట్రిక్ట్ లెవెల్ రివ్యూ కమిటీ (ఱూ=జ) సమావేశం మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఆర్ఓ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఆర్‌బీఐ ఏజీఎం లక్ష్మీ శ్రావ్య, నాబార్డ్ ఏజీఎం ఎం.వి. కృష్ణ తేజ, డీసీసీబీ బ్యాంక్ సీఈఓ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నర్సింగ్ రావు, సంక్షేమ శాఖల అధికారులు, డీఆర్‌డీఏ, డీఐసీ, తదితర శాఖల అధికారులు, అన్ని బ్యాంకుల నియంత్రణాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్డీఎం నర్సింగ్ రావు సాధించిన రుణ లక్ష్యాన్ని వివరించారు. సెప్టెంబర్ 2025 నాటికి పంట రుణాలు రూ. 1509.73 కోట్లు (86.29%), మొత్తం వ్యవసాయ రుణాలు రూ. 2681.34 కోట్లు (78.67%), ప్రయారిటీ రంగ రుణాలు రూ. 4715.43 కోట్లు (89.15%), మొత్తం అడ్వాన్సులు రూ. 10676.28 కోట్లు (91.09%) అందించినట్టు ఎల్ డీ ఎం.వెల్లడించారు. విద్యా రుణాలు, గృహ రుణాలు, ఎంఎస్ఎంఈ (మీవీజు) రుణాలు, స్వయం సహాయక సంఘాల (ూఎ+) రుణాలు తదితర అన్ని రంగాల వారీగా లక్ష్యాలు, సాధించినపురోగతినిబ్యాంకు నియంత్రణాధికారులతో క్లుప్తంగా చర్చించారు. పద్మజా రాణి మాట్లాడుతూ, ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు సమన్వయంతో పనిచేస్తేనే జిల్లాలో ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ పథకాల లక్ష్యాల సాధన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్‌బీఐ ఏజీఎం లక్ష్మి శ్రావ్య మాట్లాడుతూ, వ్యవసాయం, ఎంఎస్ఎంఈ (ముద్ర)తో సహా అన్ని ప్రయారిటీ రంగాల్లో రుణాల మంజూరును మరింత పెంచాలని బ్యాంకర్లకు సూచించారు. బ్యాంకులకు కేటాయించిన గ్రామాలలో జనసురక్ష పథకాలైన పిఎంజెడివై (ూవిజీణ), పిఎంజేజెబివై (ూవీజీజీదీ), పిఎంఎస్‌బివై (ూమీదీ), అటల్ పింఛన్ యోజన (ూూ) లలో నమోదు ప్రక్రియను నిరంతరం కొనసాగించి, ఎక్కువ మంది లబ్ధిదారులను చేర్చాలని తెలిపారు.అదేవిధంగా రీ-కెవైసీ (=వ-ఖీజ), ఆపరేటివ్ ఖాతాలు అంశాలపై కస్టమర్లకు అవగాహన కల్పించాలని, అలాగే కస్టమర్లు, ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పెండింగ్ లో ఉన్న క్లెయిమ్ చేయని ఖాతాలను తక్షణమే క్లియర్ చేయాలని అన్ని బ్యాంకులకు సూచించారు. నాబార్డ్ ఏజీఎం కృష్ణ తేజ మాట్లాడుతూ, వ్యవసాయ మౌలిక వసతుల రుణాలు, కిసాన్ క్రెడిట్ కార్డు (ఖజజ), పశుపోషణ, మత్స్యకార రుణాలు వంటి రంగాల్లో అర్హులైన లబ్ధిదారులకు రుణాల మంజూరును పెంచాలని బ్యాంకర్లకు సూచించారు.

# మంజూరు అయిన ప్రతీ ఇల్లు నిర్మాణం

-వంద శాతం గ్రౌండింగ్ లక్ష్యం
-హౌసింగ్ పీడీ మాణిక్యం

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక)23 డిసెంబర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక పథకమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లాలో వివిధ దశల్లో ఉన్న 509 మంది లబ్ధిదారులకు ఈ వారం రోజులుల్లో 6.46 కోట్ల రూపాయలు లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లో జమ అయినట్లు హౌసింగ్ పీడీ మాణిక్యం మంగళవారం ప్రకటనలో తెలిపారు. 4,529 మంది లబ్ధి దారులకు ఇప్పటికే సుమారుగా 90 కోట్ల రూపాయలు చెల్లింపులు జరిగాయన్నారు. మెదక్ జిల్లా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై హౌసింగ్ పీడీ మాణిక్యం మాట్లాడుతూ గూడు లేని నిరుపేదలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నాణ్యతతో కూడిన ఇందిరమ్మ ఇంటిని లబ్ధిదారులు నాణ్యత తో నిర్మించుకోవాలన్నారు. వివిధ దశలలో నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. నిరుపేదలకు కనీస నివాస గృహం ఉండాలన్న సంకల్పం తో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణలు జిల్లా లో వంద శాతం త్వరగా పూర్తయ్య దిశగా



ముందుకు పోతున్నామన్నారు.

# సర్పంచ్ వార్డ్ మెంబర్ కు ఎస్సీ కాలనీవాసుల ఘన సన్మానం

**-అభివృద్ధికి బాటలు వేస్తాం.. సర్పంచ్ కృష్ణవేణి, వార్డు మెంబర్ వీరయ్య**

కూసుమంచి (తెలంగాణ పత్రిక డిసెంబర్ 23 ఉమ్మడి ఖమ్మం జిల్లా

మండల కేంద్రంలోని నూతన సర్పంచ్ కొండా కృష్ణవేణి- మహిపాల్, 6వ వార్డు మెంబర్ చెరుకుపల్లి వీరయ్య - రేవతి దంపతులను మంగళవారం ఎస్సీ కాలనీలో నలగాటి రామనాధం ఆధ్వర్యంలో కాలనీ పెద్దలు, యువత శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ కృష్ణవేణి, వార్డు మెంబర్ వీరయ్యలు మాట్లాడుతూ..మనమందరం కలిసి మెలిసి ఒక కుటుంబంలో ఉండి మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుకుందామని, వార్డులో మరియు గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనలో కృషి చేసి అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. తమపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించినందుకు గాను కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ 6వ వార్డు లో ఎక్కడ ఏ సమస్య ఉన్నా పరిష్కార దిశగా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెరుకుపల్లి వీరయ్య ఈ సందర్భంగా పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో గోవింద ఎల్లయ్య, నలగాటి ఉపేందర్,గద్దల కాంతారావు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమార్కులకు చెక్ పెట్టిన దేవరుప్పుల సర్పంచ్ కృష్ణమూర్తి



దేవరుప్పుల, డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక):

దేవరుప్పుల వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న అక్రమార్కులకు మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి చెక్ పెట్టారు. పెద్ది కృష్ణమూర్తి గౌడ్ సోమవారం తన పదవి ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజున దాదాసాహెబ్ కాలనీ వద్దకు ఆయన స్వయంగా వెళ్లి ఎక్సికవేటర్ సహాయంతో కందకాలు తీయించారు. దేవరుప్పుల గ్రామ పరిధిలో ఉన్న వాగు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. దేవరుప్పుల పంచాయతీ పరిధిలోని దాదాసాహెబ్ కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు అధికారుల అండదండలతో గత కొన్ని ఏళ్లుగా వాగు నుండి పగలు, రాత్రి వేళల్లో అక్రమంగా ఇతర మండలాలకు ఇసుకను తరలిస్తున్నారు. ఇసుకను తరలించడం వల్ల రైతులు వాగులో వేసుకున్న బోర్లు పట్టిపోవడంతో, పొలాలు ఎండిపోయి తీవ్రంగా నష్టపోయేది. ఈ నేపథ్యంలో ప్రమాణ స్వీకారోత్సవ ప్రసంగంలోనే ఇసుక అక్రమ రవాణా దారులపై ఒక పాదం మోపుతామని ఆయన హెచ్చరిక జారీ చేశారు. మొన్నటి సర్పంచ్ ఎన్నికల్లో ఆయన రైతులకు హామీ ఇచ్చిన మేరకు మరుసటి రోజే దాదాసాహెబ్ కాలనీ వద్దకు వెళ్లి వాగులోకి ట్రాక్టర్లు దిగకుండా జెసిబి తో కందకాలు తీయించారు. దీంతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నాగపూర్ సర్పంచ్ అశోక్ గౌడ్ ప్రమాణ స్వీకారం




సంగారెడ్డి డిసెంబర్ 23 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..

.సంగారెడ్డి మండలంలోని నాగపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గా ముగ్గురాళ్ల అశోక్ గౌడ్ ప్రమాణం స్వీకరించారు ఉపసర్పంచ్ ప్రకాశం, వాడు సభ్యులు గ్రామ కార్యదర్శి సమక్షంలో ఈ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ గౌడ్ మాట్లాడుతూ గ్రామానికి ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు నాపై నమ్మకంతో ఉన్న ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లో మెయిల్ చేసే విధంగా నేను న్యాయం చేస్తానని ఆయన తెలిపారు. అందరి సర్పంచుల్లాగా కాకుండా కొత్తగా గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశలో నేను ఉంటానని నాయన ప్రజలకు హామీ ఇచ్చారు.

# మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఉచితంగా చేప పిల్లల పంపిణీ



భిక్కనూరు,డిసెంబర్ 23 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి )

బిక్కనూరు మండల కేంద్రంలో మత్స్యశాఖ కామారెడ్డి జిల్లా వారి ఆధ్వర్యంలో పట్టణ కేంద్రానికి చెందిన గంగపుత్ర సంఘానికి 100% రాయితీ పై మూడు రకాల చేప,కట్ల, బంగారు తీగ,బొచ్చ రకాలైనటువంటి 88 వేల చేప పిల్లలను పంపిణీ చేశారు, ఈ క్రమంలో మత్స్యశాఖ జిల్లా డిఎఫ్ఓ , కే,డోల్ సింగ్, మాట్లాడుతూ గంగాపుత్రుల కులవృత్తిని కొనసాగించుటకు ప్రభుత్వం పూర్తి సబ్సిడీ పైన చేప పిల్లను పంపిణీ చేస్తుందని తెలిపారు, అంతేకాకుండా వారు పెంపకం చేసినటువంటి చేపలను మార్కెట్ కు తీసుకు వెళ్లడానికి వాహనాలను కూడా ప్రభుత్వం సబ్సిడీపై మంజూరు చేస్తుందని తెలిపారు, జిల్లా అధికారులు ఎఫ్ ఏ ఇన్చార్జి జయరాం,అక్తర్,ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు నారాయణ, సంఘ సభ్యులు, గ్రామ సర్పంచ్ బల్యాల రేఖ సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంగల భూమయ్య, అందే దయాకర్ రెడ్డి, తాటిపాముల లింబాద్రి, జనార్ధన్, వార్డు సభ్యులు గజ్జె వేణు,బసగల్ల చంద్రకళ, ఆకుల రవి, జోర్రిగల మాధురి, కల్లూరి సిద్ధ రాములు ఉప్పరి సాయిలు కర్నాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రాజగోపాలపేట పాలిటెక్నిక్ కు రాష్ట్ర స్థాయి ర్యాంక్

**-నాలుగో ర్యాంకు పొందిన ప్రభుత్వ పాలిటెక్నిక్**



నంగునూరు డిసెంబర్ 23(తెలంగాణ పత్రిక):

సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకును పొందింది. ఈ నెల19 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా ఆధ్వర్యంలో సాంకేతిక విద్యాశాఖ సమీక్షను నిర్వహించారు. ఈ సమీక్ష సందర్భంగా సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ లకు ర్యాంకులను కేటాయించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాదు తర్వాత జిల్లాల్లోని పాలిటెక్నిక్ లలో రాజగోపాలపేటలోని సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ మొదటి స్థానాన్ని పొందడం విశేషం. రాష్ట్రంలోని 59 ప్రభుత్వ పాలిటెక్నిక్ లలో గత మూడు సంవత్సరాల పలితాలు, అడ్మిషన్లు, ప్రయోగ శాలలు, వసతులు, వసతి గృహాలు, వాటిలో పని చేస్తున్న అధ్యాపకులు వారి విద్యార్హతలు, నూతన ఆలోచన, ఆవిష్కరణలు, డిప్లొమా తర్వాత విద్యార్థులకు లభిస్తున్న నియామకాలు, ఉన్నతవిద్యావకాశాలు వంటి అంశాల వారీగా మార్కులు కేటాయించి కేటాయించారు. రాజగోపాలపేట పాలిటెక్నిక్ మొత్తం వంద మార్కులకు 82.74 మార్కులతో రాష్ట్ర స్థాయిలో నాలుగో ర్యాంకు పొందింది. మొదటి మూడు స్థానాల్లో రాష్ట్ర రాజధానిలోని పాలిటెక్నిక్ లు నిలువగా, రాజధాని బయటి జిల్లాల్లోని పాలిటెక్నిక్ లు అన్నింటిలో రాజగోపాలపేట పాలిటెక్నిక్ మొదటి స్థానంలో నిలువడం విశేషం. హైదరాబాదులోని మాసబ్ ట్యాంక్ పాలిటెక్నిక్ మొదటి ర్యాంకు, అబ్దుల్లాపూర్ పాలిటెక్నిక్ రెండవ ర్యాంకు, రామంతపూర్ పాలిటెక్నిక్ మూడో ర్యాంకును పొందగా రాజగోపాలపేట పాలిటెక్నిక్ నాలుగో ర్యాంకును పొందింది. ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులకు స్వీట్లు పంచి వేడుక నిర్వహించారు. పాలిటెక్నిక్ కు నాలుగో ర్యాంకు రావడం పట్ల ప్రధానాచార్యుడు అలుగోజు గోవర్ధన్ గ సంతోషం వ్యక్తం చేశారు. ఈ ర్యాంకుతో మరింత బాధ్యత పెరిగిందని, ఈ ర్యాంకును నిలబెట్టుకుని మరింత మెరుగైన ర్యాంకును సాధించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి బి.అభినవ్, ఈ సీ ఈ విభాగ అధిపతి వై.రాజు, సాధారణ విభాగం అధిపతి షాహబాజ్, పరిపాలనాధికారి రాజేశ్, సీనియర్ అధ్యాపకులు రామకృష్ణ, పాతూరి శ్రీనివాస్ రెడ్డి,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్దాపూర్ సర్పంచ్ గా గెలిచిన గంగాధర్. ఎండిఓ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం



తెలంగాణ పత్రిక. బోధన్ మండలం. డిసెంబర్ 23.

నిజాంబాద్ జిల్లా. బోధన్ మండలంలోని తొలి విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా గెలిచిన వారికి ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించడం జరిగింది ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి ప్రభుత్వ అధికారులైన ఎండిఓ గారి ఆధ్వర్యంలో సర్పంచ్లను ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది బోధన్ మండలం అందాపూర్ గ్రామానికి చెందిన పోరెట్టి గంగాధర్ అనే నేను ఈరోజు నుండి గ్రామ సర్పంచ్ గా తన విధి నిర్వహణ నిర్వహిస్తానని తన గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో తన వంతు కృషి ఉంటుందని ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థితో పాటు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు కూడా ఈ ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్క వార్డు మెంబర్ కి పూల దండలు వేసి శాలువాతో సన్మానించి ప్రమాణస్వీకారం చేయించడం జరిగింది సర్పంచ్ మరియు వార్డ్ మెంబర్లు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# 4 గ్రామాల రైతుల కోసం పవర్ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని రాజుపేట, కొత్తపల్లి, శ్రీగద, కొల్లమమద్ది గ్రామాల పరిధిలోని సబ్స్టేషన్ లో మంగళవారం రోజున 5 ఎంవిఏ సిటిఆర్ ను తొలగించి నూతనంగా 8 ఎంవిఏ సీటీఆర్ ను ఏర్పాటు చేశారు దీని విలువ సుమారు కోటి రూపాయలు వరకు ఉంటుంది దీనిని రైతుల అధిక లోడు సమస్యను నిరోధించడానికి ఉపయోగపడుతుంది ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు ఆయా గ్రామాల సర్పంచులు వార్డ్ మెంబర్లు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారుద

# కోటగిరి లో అంబులెన్స్ వాహనాన్ని తనిఖీ చేసిన ప్రోగ్రాం మేనేజర్.




కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 23.

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని పోతంగల్ రుద్రూర్ కోటగిరి 108 అంబులెన్స్ వాహనాలను ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ ఈఎంఈ స్వరాజ్ స్పెషల్ అధికారి వెంకట్ అకస్మితంగా తనిఖీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని పరికరాలను మందులను పలు రిజిస్టర్లను పరిశీలించారు. అంబులెన్స్ వాహనాలు ద్వారా అందిస్తున్న వైద్య సేవలను పలువురికి అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సమయంలో 108 అంబులెన్స్ వాహనాన్ని వారి సేవలను ప్రజలు సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఎమర్జెన్సీ టెక్నీషియన్ శ్రీకాంత్,కృష్ణాశ్రీ పైలెట్ రాజు ఖయ్యూం 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుడు కాశీ బసవరాజ్ పటేల్ చెర్ల రాయిపల్లి గ్రామ సర్పంచ్

((కాశీ బసవరాజ్ పాటిల్ రాయిపల్లి గ్రామ సర్పంచ్))




తెలంగాణ దినపత్రిక రైకోడ్ మండల్ : డిసెంబర్23:- నాపై నమ్మకం ఉంచి గెలిపించిన నా చెర్ల రాయిపల్లి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని తన మన అనే బేధం లేకుండా అందరి కోసం పని చేస్తానని నన్ను కన్న నా గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని అందరికీ అన్నివేళలా అందుబాటులో ఉంటానని నా గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు అని కాశీ బసవరాజ్ పాటిల్ గారు తెలంగాణ పత్రిక ద్వారా తన గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

## పూసల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**-అధ్యక్షులుగా కావేటి అనిల్ కుమార్**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక డిసెంబర్ 23

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో పూసల సంఘం నూతన కార్యవర్గాన్ని జిల్లా అధ్యక్షులు ముద్రకోల ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు అధ్యక్షులు కావేటి అనిల్ కుమార్ ఉపాధ్యక్షులుగా ముదురుకోళ్ల రాజేశం సత్యం కోశాధికారి కావిటి సత్యం ప్రధాన కార్యదర్శి ముద్ర కుల ప్రశాంత్ ప్రచార కార్యదర్శి గుడ్ల శంకర్ లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ పూసల సంఘం ఏర్పడి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా షష్టిపూర్తి వార్షికోత్సవ సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు తమ నియమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని తమకు సంఘ సభ్యులు అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో వెంకటేశం సత్యనారాయణ రవీందర్ దశరథం వెంకట్ రాములు హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు

## సంగమేశ్వర్ గ్రామాన్ని జిల్లాలో ఉత్తమ పంచాయతీగా అభివృద్ధి చేస్తా

**-నూతన సర్పంచ్ లో పల్లి శ్రీనివాస్ రావు**



కామారెడ్డి ,డిసెంబర్ 23, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామాన్ని జిల్లాలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా అభివృద్ధి చేస్తానని నూతన సర్పంచ్ లోపలి శ్రీనివాసరావు అన్నారు. సర్పంచిగా 10 బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆయన మాట్లాడుతూ గ్రామంలో మౌలిక వసతులను కల్పిస్తానని ఊరంతా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించి ప్రజలు రోగాల బారిన పడకుండా కాపాడుతానని అన్నారు విద్యార్థులకు పాఠశాలల్లో అవసరమైన వసతులు కల్పించి వారికి ఉన్నత చదువుల కోసం ప్రోత్సహిస్తామన్నారు ఆరోగ్యపరంగా పెద్ద వ్యాధులకు గురైన వారికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ వంటి నగరాలకు పంపించి ఉచితంగా వైద్య సేవలు అందించే విధంగా శాయశక్తుల కృషి చేస్తామన్నారు విద్యార్థులకు మంచి విద్యను అందించుటకు పాఠశాలలో అవసరమైన అన్ని వసతులను ఏర్పాటుకు పాటుపడతామన్నారు మంచినీటి సరఫరా కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా దశలవారీగా అన్ని వాడలకు మంచినీటిని అందిస్తామన్నారు గ్రామ అభివృద్ధి పనులు చేయడంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు తనకు సహకరించాలని ఆయన కోరారు. గ్రామాన్ని మంచి గ్రామంగా తీర్చిదిద్దడానికి ఈ ఐదు సంవత్సరాలలో ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని తాను ముందుకు వెళ్తానని అవసరమైతే రాజధాని లో ఉండి నిధుల మంజూరుకు ప్రయత్నించి అనుకున్నది సాధిస్తామని ఏది చేసినా గ్రామంలో ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## క్రిస్మస్ వేడుకలకు పటిష్ట బందోబస్తు

**-కమాండ్ కంట్రోల్ ఏర్పాటు, సీసీ కెమెరాల ద్వారా నిఘా**
**-ఆకతాయిలపై షీ టీం, మఫ్టీ పార్టీలతో ప్రత్యేక నిఘా**
**-జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు**

మెదక్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) 23 డిసెంబర్



క్రిస్మస్ వేడుకల సందర్భంగా మెదక్‌లోని ప్రసిద్ధ మెదక్ చర్చ్‌ను భారీ సంఖ్యలో భక్తులు సందర్శించనున్న నేపథ్యంలో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీస్ శాఖ విస్తృత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు తెలిపారు. పోలీస్ సిబ్బందిని 4 సెక్టార్‌లుగా, మూడు షిఫ్ట్‌లుగా విభజించి, నిరంతర పర్యవేక్షణలో మొత్తం 496 మంది అధికారులు, సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు విధులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ఇందులో డీఎస్పీలు 4,సీఐలు 12,ఎస్సైలు 47,ఏఎస్సైలు 31,హెడ్ కానిస్టేబుళ్లు 46,పోలీస్ కానిస్టేబుళ్లు 185,హోంగార్డులు 87, 3క్యూఆర్టీ బృందాలు 51 మంది, 3 రోప్ పార్టీలు 33 మంది ఉన్నట్లు తెలిపారు.ఈ బందోబస్తును కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సీసీ కెమెరాల సహాయంతో నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. జాతరకు వచ్చే భక్తులు తమ వాహనాలను ఎక్కడపడితే అక్కడ నిలపకుండా, పార్కింగ్‌కు కేటాయించిన స్థలాల్లోనే నిలపాలని సూచించారు. అలాగే తమతో తీసుకువచ్చే వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, అపరిచితులను నమ్మి విలువైన వస్తువులు ఇవ్వకూడదని సూచించారు.జాతరలో ఆకతాయిల నియంత్రణ కోసం షీ టీమ్‌లు, మఫ్టీ పార్టీలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా చిన్నారులు తప్పిపోయినట్లయితే చర్చ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పోలీస్ కంట్రోల్ రూమ్‌లో సమాచారం ఇవ్వాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. భద్రతలో భాగంగా బీడీ టీమ్‌లు, డాగ్ స్క్వాడ్‌లు మోహరించామని, భద్రత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టామని తెలిపారు. చివరగా జిల్లా ప్రజలకు ఎస్పీ గారు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐ లు, ఎసై లు సిబ్బంది పాల్గొన్నారు.

## కోటగిరిలో వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు

**-సర్పంచ్ బర్ల మధుకర్.**

కోటగిరి తెలంగాణ పత్రిక డిసెంబర్ 23.

కోటగిరి మండల కేంద్రంలోని వినాయక నగర్ కాలనీలో వినాయకుని ఆలయంలో బర్ల మధుకర్ యువసేన ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బర్ల మధుకర్ ప్రత్యేక పూజలు చేశారు. ఇటీవల స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా విజయం సాధించి భారీ మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా ఆయనకు కాలనీ యువకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు



తెలిపారు. అనంతరం ఆలయంలోని బర్ల మధుకర్ యువసేన ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో బర్ల



మధుకర్ యువసేన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కమిటీ సభ్యులు యువకులు కాలనీవాసులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన డిసిపి అంకిత్ కుమార్

నర్సంపేట/దుగ్గొండి డిసెంబర్ 23 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండల కేంద్రంలో ని పోలీస్ స్టేషన్ను ఆకస్మిక తనిఖీ చేసిన, ఈస్ట్ జోన్ డిసిపి అంకిత్ కుమార్ , మంగళవారం రోజు దుగ్గొండి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో గార్డు గౌరవ వందనన్నీ స్వీకరించిన డిసిపి అనంతరం పరేడ్ ను పరిశీలించారు.... పోలీస్ స్టేషన్లో పనితీరును సమీక్షించి, రికార్డులను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడటం, శాంతిభద్రతలు, నేరాల దర్యాప్తు, ప్రజా సేవ వంటి అంశాలపై సూచనలు చేశారు...... తనిఖీలో ముఖ్య అంశాలు:దరికార్డుల సమీక్ష: గత ఏళ్ల తరబడి కేసుల దర్యాప్తు, ఫిర్యాదుల ఏమన్నా



ఉన్నాయని పరిశీలించారు.... సిబ్బంది పనితీరు: అధికారులతో మాట్లాడి, వారి పనితీరును అంచనా వేసారు.మహిళా భద్రత, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ నియమాలు వంటి అంశాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి ,దుగ్గొండి సీఐ సాయి రమణ, ఎస్సై రావుల రణధీర్ రెడ్డి , ఏ ఎస్ ఐ ప్రభాకర్ తో పాటు, కానిస్టేబుల్స్ ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## హైకోర్టు ఆదేశాల మేరకే హాస్పిటల్ పేరు మార్పు

**-ఆరుష్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బత్తుల కృష్ణ**

రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 23 ( తెలంగాణ పత్రిక):-ద

హైకోర్టు ఆదేశాల మేరకే తమ హాస్పిటల్ పేరును మార్చుకున్నామని ఆరుష్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ బత్తుల కృష్ణ స్పష్టం చేశారు.ఈ మేరకు ఆయన మీడియాతో మాట్లాడుతూ పలు అంశాలను వెల్లడించారు.గత సంవత్సరం నవంబర్‌లో డాక్టర్ దేవేందర్‌పై వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని తెలిపారు.అయినప్పటికీ,కలెక్టరేట్ కార్యాలయంలో డాక్టర్ దేవేందర్ కావాలనే తమపై కక్షపూరితంగా ఫిర్యాదులు చేస్తున్నారని ఆరోపించారు.అయితే హాస్పిటల్‌కు సంబంధించిన రెంటల్ అగ్రిమెంట్,సేల్ డీడ్‌లలో డాక్టర్ దేవేందర్ సంతకాలు కూడా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు.అరుణ హాస్పిటల్‌ను కోటి 50 లక్షల రూపాయలకు కొనుగోలు చేశామని,మొత్తం మొత్తాన్ని చెల్లించేంత వరకు హాస్పిటల్ పేరు మార్చకూడదనే నిబంధనను డాక్టర్ దేవేందర్ విధించడంతో పేరు మార్పులో జాప్యం జరిగిందని బత్తుల కృష్ణ వివరించారు.తమ హాస్పిటల్ ప్రతిష్టను దెబ్బతీయాలనే ఉద్దేశంతోనే డాక్టర్ దేవేందర్ కొద్దిమందితో కలిసి దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.హైకోర్టు తీర్పు వచ్చిన తరువాతనే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి (డీఎంహెచ్ఓ) హాస్పిటల్ పేరు మార్పుకు అనుమతి ఇచ్చారని తెలిపారు.అంతేకాక,ఈ వ్యవహారంలో



డాక్టర్ దేవేందర్‌పై తగిన చర్యలు తీసుకోవాలని కూడా హైకోర్టు ఆదేశించినట్లు బత్తుల కృష్ణ పేర్కొన్నారు.

## విధి నిర్వహణలో స్వతంత్రుడిగా లేని ఎస్పీ

**-జిల్లా ఎస్పి నరసింహ ను వెంటనే బదిలీ చేయాలి..**
**-ఎమ్మెల్యే ఒత్తిడితో రెడ్డి అధికారిని కాపాడి బీసీ అధికారిని బలి చేశారు..**
**-కోదాడ కోర్టులో ఒకలా రిమాండ్ డైరీ.. హై కోర్టులో ఒకలా రిమాండ్ డైరీ...**
**-గోటితో పోయెదానికి గొడ్డలిదాకా తెచ్చిన ఎస్పి..**

(తెలంగాణ పత్రిక) 23 డిసెంబర్ సూర్యాపేట టౌన్



కర్ల రాజేష్ మృతిపై నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా ఎస్పి నరసింహ ను వెంటనే బదిలీ చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు.మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.కర్ల రాజేష్ మృతికి కారకులైన ప్రతి ఒక్క అధికారిని సస్పెండ్ చేయాలన్నారు.కర్ల రాజేశ్ మృతికి కారకులైన పోలీసులపై ఆ శాఖ ఉన్నతాధికారులు తీసుకున్న చర్యలపై మందకృష్ణ అసహనం వ్యక్తం చేశారు.ఎస్పిపై చర్యలు తీసుకోకుండా స్థానిక ఎమ్మెల్యేనే కాపాడుతున్నారంటూ మందకృష్ణ మాదిగ సంచలన ఆరోపణలు చేశారు. ప్రధాన ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్సై సురేశ్ రెడ్డిని సస్పెండ్ చేయకుండా ఎస్పీ ఆఫీస్‌కి అటాచ్ చేయడంపై ధ్వజమెత్తారు. ఎస్సైను కాపాడే ప్రయత్నంలో భాగంగానే ఎస్పీ కార్యాలయానికి అటాచ్ చేశారని మండిపడ్డారు.ఈ కేసులో బీసీ వర్గానికి చెందిన కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగంపై సస్పెన్షన్ వేయడం అన్యాయమని అన్నారు.ఎస్సై బలమైన సామాజిక వర్గానికి చెందినవాడు కాబట్టే వదిలేశారని మందకృష్ణ ఫైర్ అయ్యారు.జిల్లా ఎస్పి కోదాడ ఎమ్మెల్యే ఒత్తిడికి కేసును తప్పు దోవ పట్టిస్తున్నారని తెలిపారు.బీసీ సామాజిక బలహీన వర్గానికి చెందిన కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం ను మాత్రమే సస్పెండ్ చేయడం చూస్తే విధి నిర్వహణలో స్వతంత్రుడిగా లేడన్నారు.రెడ్డి సామాజికవర్గానికి చెందిన వారని కోదాడ డియస్పి శ్రీధర్ రెడ్డి, చిలుకూరు ఎస్ఐ సురేష్ రెడ్డి ని సస్పెండ్ చేయలేదన్నారు.ఎస్పీకి తెలియకుండానే చిలుకూరు ఎస్సై సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ కు తీసుకెళ్లి లక్ష్మి కాంత్ రెడ్డి తోనే ఎందుకు పోస్ట్ మార్టన్ చేయించారు.కోదాడ నుండి హైదరాబాద్ వరకు పోలీసుల వాహనంలో రామకృష్ణారెడ్డినే వీడియో గ్రాఫర్ గా తీసుకెళ్లి ఎందుకు వీడియోలు తీయించారు. బీసీని బలి చేయడానికి రెడ్డిలను కాపాడడం కొరకు ఎమ్మెల్యే చెప్పిన మాటలకు ఎస్పి కేసు తప్పుదోవ పట్టించడానికి ప్లాన్ వేశారని తెలిపారు.నవంబర్ 10న కోదాడ కోర్టులో సమర్పించిన రిమాండ్ డైరీ.. డిసెంబర్ 01న హైకోర్టులో సమర్పించిన రిమాండ్ డైరీ ఎలా మార్తుందన్నారు. కోర్టు ముందు ఐకాన్ ఇంజక్షన్ ఇచ్చి రిమాండ్ ఎలా చేస్తారని తెలిపారు. ఈ అవకతవకలకు చిలుకూరి ఎస్సై మూలకారకుడని ఆరోపించారు. దర్యాప్తు అధికారిని కాదని హైకోర్టుకు సీఐ ని ఎందుకు పంపారన్నారు.రాజేష్ మరణించి 45 రోజులు అవుతున్న ఎస్పీ ఏలాంటి వివరణ జవాబు, ఖండించడం లేదని కేసుని కప్పుపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాజేష్ ను అక్రమ నిర్బంధన చేసిన వారు సస్పెండ్ చేసే వరకు మా ఉద్యమం ఆగదన్నారు.ఈ కేసులో కారకులైన రెడ్డి పోలీస్ అధికారులను తప్పించి బలహీన వర్గాల అధికారి బలి చేసే ప్రయత్నం ఎస్పీ చేశారని అందువల్ల తక్షణమే జిల్లా నుండి ట్రాన్స్ఫర్ చేయాలని డిజిపి, ఉన్నత అధికారులకు విజ్ఞప్తి,డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.పోలీస్ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే మేము పోరాటాలు చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో నిరవధిక దీక్షలు,నిరంతరం ధర్నాలు, రాస్తారోకోలు,నిరసనలు చేపడతామని పిలుపునిచ్చారు. ఈనెల 30న కోదాడ నియోజకవర్గంలో కర్ల రాజేష్ సంతాప సభ పేరుతో వేలాదిమంది ఈ సంఘటన వ్యతిరేకించి లాక్ అప్ డెత్ ను ఖండించే ప్రజలు, ప్రజాసంఘువాదులు,దళిత సంఘాల అందరితో భారీ సభను జరిపి ఈ భవిష్యత్తు ఉద్యమాన్ని జిల్లా వరకు కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని జరిపే విధంగా ప్రణాళికను చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ సీనియర్ అడ్వకేట్ దప్పు మల్లయ్య, బచ్చలకూరి వెంకటేశ్వర్లు, చింతలపాటి చిన్న శ్రీరాములు, యాతాకుల రాజన్న, చింత వినయ్ బాబు, ఎర్ర వీరస్వామి, ములకలపల్లి రవి,తల్లమళ్ళ హుస్సేన్, కోట గోపి,బొల్లెద్దు వినయ్,కనుకుంట్ల వెంకన్న,గ్యార కనకయ్య, చింత సతీష్, బొడ్డు విజయ్, మీసాల శ్రీను అడ్వకేట్, సిరిపంగి లింగస్వామి, వల్దాస్ జానీ,చెరుకుపల్లి సతీష్,కిరణ్, మేడి కృష్ణ, కొండేటి గోపి,ఆదిమల్ల మోహన్, దైద శ్రీను, గంట బిక్షపతి, రాజేష్, మిర్యాల చిన్ని, మొండి కత్తి మనోజ్, గోపీచంద్, షేక్ నయీమ్ తదితరులు పాల్గొన్నారు.